ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 316, పేజీలు : 12 వెల : 6.50



ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు
న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వపాత్ర పరిమితమే 9లో




## 'అగ్ని-5' సక్సెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఐదువేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనుసైతం ధ్వంసంచేయగల అధునాతన క్షిపణి పరీక్షలను ఒడిశా తీరంలో డిఆర్‌డిఓ శాస్త్రవేత్తల బృందం నిర్వహించింది. అగ్నివి అణుసామర్థ్య బాలిస్టిక్ క్షిపణిని ఒడిశా తీరంలో పరీక్షలు నిర్వహించింది. రాత్రివేళల్లో పని తీరును పరీక్షించేందుకుగాను ఈ అత్యాధునిక క్షిపణిని రాత్రి సమయంలోనే రక్షణరంగ శాస్త్రవేత్తలు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలతో అధు ≫2



## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి: -చంద్రబాబు

**మంగళగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మాందుస్ తుఫాను ధాటికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, తక్షణమే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు లేఖ రాశారు. తేమశాతం నిబంధన పేరుతో మద్దతు ≫2

# మహిళా,శిశుసంక్షేమానికి అధిక ప్రాధాన్యం



### అంగన్‌వాడీల్లో కనీస మౌలిక సదుపాయాలు
### ఆహార నాణ్యత కచ్చితంగా పాటించాలి
### ఖాళీలుగా ఉన్న 61 సిడిపిఒ పోస్టుల భర్తీ
### సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమాన్ని అత్యంత పకడ్బందీ కార్యచరణతో అమలు చేస్తున్నాట్లు సీఎం జగన్ తెలిపారు.స్త్రీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు స్పష్టం చేసారు.శిశు మరణాల నియంత్రణకు క్రియాశీలకంగా చర్యలు అమలవుతున్నాయన్నారు. స్త్రీ,శిశుసంక్షేమ శాఖ పరిధిలో ఖాళీలుగా ఉన్న 61 సీడీపీవో పోస్టుల భర్తీని చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీపీఎస్సీ ద్వారా వేగవంతంగా ఈ పోస్టు భర్తీ ప్రక్రియ జరగాలన్నారు. అంగన్‌వాడీలో కచ్చితంగా సార్టెక్స్ రైస్‌ను అందించాలన్నారు.పిల్లలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ నాణ్యత కచ్చితంగా అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంమాట్లాడుతూ అంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని సిఎం అధికారులను ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్ వైజరులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్‌పార్టీ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు. తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు.అంగన్‌వాడీల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్యపరిస్థితులపై విలేజ్‌క్లినిక్కుల ద్వారా, ఆశావర్కర్ల ద్వారా ≫2



అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ పటేల్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## అమరజీవి పొట్టి శ్రీరాములు, పటేల్‌కు ఘనంగా నివాళులు

### వారి త్యాగాలు వృధాకానివ్వం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఏర్పాటు కోసం అమరవీరులు చేసిన త్యాగాల స్ఫూర్తిగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములుచేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆ త్యాగాన్ని వృధా కానివ్వమన్నారు. పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో జాతీయ స్థాయిలో సంక్షేమ రాష్ట్రాన్ని ఆవిష్కరించాలనే లక్ష్యంతో ముందడుగులు వేస్తున్నామన్నారు.అన్ని అవాంతరాలను తట్టుకుని సంక్షేమంలోను, అభివృద్ధిలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు.భారత దేశమంతటిని సంఘటితంగా ఉంచే క్రమంలో ధీరోదాత్తంగా వ్యవహరించిన దివంగత ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లబాయ్ పటేల్ అనితర సాధ్యనేతని అభివర్ణించారు. తాడేపల్లి తన కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యక్తిగత కార్యాలయ ప్రాంగణంలో అమర ≫2

## చెత్త సేకరణలో పేలుడు హైదరాబాద్‌లో విషాదం



### తీవ్రంగా గాయపడిన తండ్రి,కొడుకులు
### కుమారుడి పరిస్థితి విషమం
### బాధితులు నంచర్ల గ్రామస్తులు

**చిప్పగిరి, డిసెంబరు 15,ప్రభాతవార్త:** ఒకప్పుడు పొలాల్లో బాగా పనిచేసుకుంటూ 10మందికి ధీటుగా ఆ రైతు నంచర్ల గ్రామంలో నివసించేవాడు. అయితే గత ఏడాది పంటలు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయి తనకున్న పొలాలను సైతం ఇతర రైతులకు గుత్తులకు,కౌలుకు ఇచ్చి బతుకుబాట నడిచేందుకు హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి చెత్తపనుల కోసం వెళ్లాడు. హైదరాబాద్‌లో రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం చెత్త సేకరిస్తుండగా ఒక్కసారిగా పేలుళ్ల సంభవించి తీవ్రంగా గాయాలపాలైన సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. నంచర్ల గ్రామానికి చెందిన ఉసేని, చంద్రలు ఈ యేడాది తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ పట్టణానికి చెత్త పనులు చేసేందుకు వెళ్లారు. తద్వారా వచ్చే ఆదాయంతో తమ బ్రతుకు బాట ఈడ్చేవారు. రోజుమాదిరిగానే గురువారంసాయంత్రం ఉసేని,చంద్ర తన కుమారుడు సురేష్‌తో కలిసి చెత్త సేకరిస్తుండగా అక్కడ ఏ పేలుడుపదార్థం పేలిందో తెలియదు కానీ పెద్దఎత్తున శబ్దంతో కూడిన పేలుళ్ల సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పేలుళ్ల శబ్దానికి ఒక్కసారిగా చంద్ర ఒకవైపు, కుమారుడు సురేష్ మరో వైపు ఎగిసిపోయి పడి రక్తపు మడుగులో తీవ్రగాయాలతో పడిపోయినట్లు చెప్పారు. ≫2

## పర్యాటక క్షేత్రాలుగా అడవులు



### తిరుపతి, విశాఖ జూపార్కుల అభివృద్ధి
### కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో రైలు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,డిసెంబరు15 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జూ పార్క్‌లను మరింత అభివృద్ధి చేసేందుకవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అటవీ శాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సందర్శకులను మరింతగా ఆకర్షించేలా తిరుపతి, విశాఖ జూపార్క్‌లను తీర్చిదిద్దాలని కోరారు. దేశంలోని పలు జంతు సందర్శనశాలల్లో అదనంగా ఉన్న జంతువులను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మన వద్ద ఎక్కువ సంఖ్యలో ఉన్న జంతువులను ఇతర జూలకు ఇచ్చి,వారి వద్ద ఉన్న జంతువులను మనం తెచ్చుకొనే విధానం ఉందని, దీనిపై అధికారులు కసరత్తు చేయాలని కోరారు. అలాగే జామ్‌నగర్ లోని ప్రైవేటు జూలో ఉన్న జంతువులను కూడ ఎక్స్ఛేంజ్,లేదా కొనుగోలు ద్వారా కూడ సమీకరించుకోవచ్చని సూచించారు. దీనిపై వన్యప్రాణి విభాగం అధికారులు డిపిఆర్‌లు సిద్ధం చేయాలని నిర్థిష్ట సమయం లోగా వాటిని అమలు లోకి తీసుకురావాలని ఆదేశించారు. తిరుపతిలో కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో ట్రైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జూ పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెరిగేలా చేయచ్చన్నారు. వివిధ పరిశ్రమ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలన్నారు.తిరుపతి జూ పార్క్‌లో వైట్ టైగర్ సఫారీపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ శాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. తిరుపతి, రాజమండ్రిలోని రీసెర్చ్ సెంటర్ల ద్వారా అధిక ఫలసాయం,కలపను అందించే మేలు జాతి మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా ఎర్రచందనంపై పరిశోధనలు చేసి, మేలు జాతి మొక్కలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల నుండి ఎర్రచదనంపై డిమాండ్ ఎక్కువగా ఉందని, ప్రైవేటు నర్సరీలు ఎక్కువరేట్లకు మొక్కలను విక్రయిస్తున్నాయన్నారు. అటవీశాఖ నర్సరీల ద్వారా ≫2




SHOWROOM: ANDHRA PRADESH: VIJAYAWADA: RENAULT Vijayawada Mob: +91 8860638606.



శ్రీవాణి దర్శనం టికెట్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న జేఈవో వీరబ్రహ్మం

## రేణిగుంట ఎయిర్‌పోర్టులో శ్రీవాణి దర్శనం టికెట్ల కౌంటర్ ప్రారంభం

**రేణిగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం శ్రీవాణి ట్రస్టు ఆఫ్ లైన్ టికెట్లు గురువారం నుంచి తిరుపతి ఎయిర్‌పోర్టులోనే మంజూరు చేస్తున్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులోఏర్పాటు చేసిన కౌంటర్‌నఉ జేఈవో వీరబ్రహ్మం శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం ఇచ్చి టికెట్ కోసం రూ.500 చెల్లించే భక్తులకు తిరుమలలో ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేసేవారని చెప్పారు. దేశ విదేశాల నుంచి శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రేణిగుంట ఎయిర్‌పోర్టులో శ్రీవాణి టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్‌లో శ్రీ వాణి ట్రస్టు టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టు, తిరుపతిలోని మాధవం గెస్ట్ హౌస్‌లో శ్రీవాణి టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేయడం వల్ల దాతలు ముందు రోజు తిరుమలకు వెళ్లి అవసరమైన పత్రాలు సమర్పించి టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ ప్రక్రియలో దాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించి టీటీడీ యాజమాన్యం శ్రీవాణి ఆఫ్‌లైన్ టికెట్లు తిరుపతిలోనే జారీ చేసి మాధవంలో వారికి వసతి కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. దీని వల్ల భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన కౌంటర్లను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కౌంటర్ల నిర్వాహణకు ముందుకొచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు యాజమాన్యానికి జేఈవో ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎయిర్‌పోర్టు డీజీఎం టెర్మినల్ చంద్రకాంత్, కమర్షియల్ మేనేజర్ అవినాష్, టెర్మినల్ మేనేజర్ మణిదీప్, టీటీడీ ఐటీ విభాగం జీఎం సందీప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక క్షేత్రాలుగా అడవులు

≫అందుబాటు ధరలోనే ఎర్రచందనం మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెదురు, జీడిమామ ఇడి, నేరేడు, ఉసిరి, చింత, యూకలిప్టస్ వంటి మొక్కలను నర్సరీల ద్వారా అందిస్తున్నామని వీటిలో కూడ మరింత మేలైన జాతులను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కొత్తగా అటవీ అధికారుల శిక్షణకు అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ అకాడమీ ద్వారా అటవీశాఖ ఉద్యోగులు, అధికారుల్లో వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి ఉందని, అకాడమీకి అవసరమైన చేయూతనందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అంతరించి పోతున్న అరుదైన జీవ జంతు జాలాన్ని పరిరక్షించుకునేందుకు బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నగరవనాల్లో అరుదైన మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని బోర్డ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, అటవీ దళాల అధిపతి వై.మధుసూధనరెడ్డి, డాక్టర్ బిఎంకె రెడ్డి(ఎపి బయో డైవర్సీ చైర్మన్), ఇఎస్ఎఫ్ అండ్ టి స్పెషల్ సెక్రటరీ చలపతిరావు, వన్యప్రాణి విభాగం అడిషనల్ పిసిపిఎఫ్ శాంతిప్రియా పాండే తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, శిశుసంక్షేమానికి అధిక ప్రాధాన్యం

≫ వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయంలోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు. శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా, ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగి ఆలోచన చేయాలన్నారు. దీని వల్ల రక్తహీనత, శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్లు పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు, నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల విద్యాశాఖతో కలిసి స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు. ఇందుకు కోసం దశాబ్దకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ల నియామకాలను ప్రారంభించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఈ పోస్టుల భర్తీని కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేసారని ప్రస్తావించారు. వీలైనంత త్వరగా ఈ పోస్టులను భర్తీ పూర్తి చేయాలన్నారు. బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం నివారించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టిందన్నారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారాన్ని బాధ్యతలను మార్క్‌ఫెడ్‌కు అప్పగిస్తున్నామన్నారు. గుడ్ల పంపిణీని కుడా ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రా ష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500కోట్లు వ్యయం చేసేవారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.1900కోట్లు వ్యయం చేస్తుందన్నారు. విద్యా. వైద్యం, వ్యవసాయంతో పాటుగా స్త్రీ, శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధను పెడుతుందన్నారు. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ఇంగ్లీషుపై అవగాహన కల్పించడానికి ఫౌండేషన్, శాటిలైట్ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం, శుభ్రతలపై నిర్దేశించిన విధి. విధానాలతో ఎస్ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం. సంపూర్ణ పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు. తగిన ప్రచారంలేక. విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్దులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. అంగన్‌వాడిల్లో నాడు, నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకితభావంతో వ్యవహరించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎందు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షల మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అననం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండిఅందిస్తారు. ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖా మంత్రి కెవి ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మహిళాశిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాట మనేనిభాస్కర్, పౌరసరఫరాశాఖ ఎండీ జీ.వీరపాండ్యన్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ,సిరి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



సాంస్కృతిక వారోత్సవాల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ప్రోగ్రామ్ కన్వీనర్, తానా ప్రతినిధులు

## తానా సాంస్కృతిక వారోత్సవాల పోస్టర్ రిలీజ్

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్త :** మన తెలుగు రాష్ట్రాల వారు ఉత్తర అమెరికా తెలుగు సంఘం "తానా ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్‌ను గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. ఆ క్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ రాజా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చివర డిసెంబర్ నుండి జనవరి వరకు రెండు నెలల పాటు ఈ తానా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు, అలాగే మరుగున పడిన సాంస్కృతిక కార్యక్రమాలను వెలుగులోకి తెచ్చి, ప్రజలలో అవగాహన పెంచుతోం దన్నారు. అందులో భాగంగా ఈ నెల 19న కెఎల్ యూనివర్సిటీలో మొదటి ప్రోగ్రామ్‌తో రెండు తెలుగు రాష్ట్రాల్లో 2023 జనవరి 7వరకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. అమెరికాలో మన తెలుగువారికి ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే స్పందించే ఉత్తర అమెరికా తెలుగు సంఘం అత్యంత పేరుగాంచినదన్నారు. అలాగే ఇండియాలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ముందుగా స్పందించేది, సహాయం చేసేది, స్వయంగా సేవాకార్యక్రమాల్లో పాల్గొనేది 'తాన' యేనని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కన్వీనర్ సురేష్ యార్లగడ్డ, తాన జిజ్ఞాస భార్గవ, గాయత్రి, ధూపాటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విషాదం

≫సంఘటన స్థలాన్ని గమనించిన చుట్టుపక్కల వారు అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. తీ వ్రంగా గాయపడిన ఉసేని, చంద్రలకు స్థానిక ఆసుపత్రి నందు చికిత్స అందిస్తున్నట్లు, కుమారుడు సురేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న నంచర్లలోని బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామ సన్నిహితులు, గ్రామస్తులు భారీఎత్తున హైదరాబాద్‌కుహుటాహుటిన తరలివెళ్లారు. ఈఘట నకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా నివాళులు

≫ జీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నరేళ్ళ తమ పరిపాలనలో అత్యధికంగా సంక్షేమానికి, అభివృద్ధి ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. పేదరిక నిర్మూలనే కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. జనవరిలో ఈ బీసీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాన్ని అందిస్తున్నారు. ఈబీసీ నేస్తం పేరుతో ఈ పథకం కింద పేదలైన అగ్రవర్ణ మహిళలకు ఏడాదికి రూ.15వేల ఆర్థిక చేయూతను అందిస్తామన్నారు. 45ఏళ్ళు దాటిని 60 ఏళ్ళ నిం డని మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది సమకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో సుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఆర్యవైశ్య సంక్షేమార్థిక సంస్థ చైర్మన్ కుప్పం ప్రసాద్. ఆర్టీఐ కమీషనర్ రేపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

**16-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
అష్టమి రా.09-58; ఉత్తర తె.05-20
వర్జ్యం ఉ.11-29 ల 01-10
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## 'అగ్ని-5' సక్సెస్

≫నూతన సాంకేతికపరిజ్ఞానంతో అణుసామర్థ్యం కల ఈ క్షిపణి గతంలో తయారుచేసినవాటికంటే తేలికపాటిగాను మరింతగా లక్ష్యాన్ని ఛేదిస్తాయని తేలింది. ఈ క్షిపణి ప్రయోగంతో అగ్నివి క్షిపణుల తయారీలో భారత్‌సైతం సాంకేతిక సామర్థ్యం కలిగిన దేశంగా భాసిల్లుతుందని కేంద్ర శాస్త్రసాంకేతిక విజ్ఞాన శాఖ, రక్షణ మంత్రిత్వశాఖలు ప్రకటించాయి.

### వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రారంభించిన పనులు వాయిదా.

**వృషభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. మొండి బకాయిలు వసూలవుతాయి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మీనం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి: చంద్రబాబు

≫ ధరల్లో కోత మిల్లర్లకు మేలు చేసేలా ధాన్యం సేకరణ చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ళలో జాప్యం బకాయిల చెల్లింపుల్లో జాప్యం రైతులను తక్షణమే ఆదుకోవడం, ధాన్యానికి మద్దతు ధర కల్పించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పంట చేతికందే సమయంలో మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారి వర్షాలతో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి అన్నదా తల కంట కన్నీరు మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను కారణంగా 8జిల్లాల్లో పంట నష్టం జరిగింది. అనంతపురం, కడప, అన్నమయ్య, నెల్లూరు, ఒంగోలు. గుంటూరు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అనంతపురం జిల్లాలో వరి పంట, అపరాలు, కడప అన్నమయ్య జిల్లాల్లో అరటి, బొప్పాయి. అపరాలు, నెల్లూరులో వరి నార్లు ప్రకాశంలో పొగాకు, పప్పు శనగ, మిరప, ధాన్యం, ప్రత్తి మినుము గుంటూరులో వరి, మిరప, కృష్ణాలో వరి, అపరాల పంటలకు తీవ్రనష్టం జరిగిందన్నారు. రైతులను ఆదుకునేం దుకు ఈ క్రింది చర్యలు చేపట్టి వారికి అండగా నిలబడగలరన్నారు.

1. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు వెంటనే అన్ని జిల్లాల్లో ప్రారంభించాలి, ధాన్యం సేకరణ లక్ష్యం పొరుగు రాష్ట్రం దామాషాలో పెంచాలి.
2. వరి, అపరాలకు ఎకరానికి రూ.20వేలు, వాణిజ్య, ఉద్యానవన పంటలకు ఎకరానికి రూ.50వేలు పరిహారం ఇవ్వాలి,
3. ఈ క్రాప్ ఇతర నిబంధనలు, ఆంక్షలు లేకుండా ఇన్సూరెన్స్ పరిహారం త్వరగా అందించాలి
4. కౌలు రైతులకు నేరుగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి
5. రైతులు పంట నూర్చిన వెంటనే అక్కడే కొనుగోలు చేసే విధానం తీసుకురావాలి.
6. ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా పంటంతా కొనుగోలు చేయాలి.

## నీరవ్‌మోడీ రావలసిందే భారత్‌కు అప్పగించడానికి సర్వంసిద్ధం

**లండన్, డిసెంబరు 15:** ఆర్థికనేరగాడిగా ముద్రపడి పరారీలో ఉన్న భారత వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ భారత్‌కు అప్పగింతపై సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న ఆలోచన బెడిసికొట్టింది. మోసం, మనీలాండరింగ్ అభియోగాలపై మోడీని భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం బ్రిటన్‌ప్రభుత్వాన్ని అభ్యర్థించిన సంగతి తెలిసిందే. అక్కడి వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్‌కోర్టు, హైకోర్టు తర్వాత ఇపుడు సుప్రీంకోర్టుకు సైతం వెళ్లేందుకు నీరవ్‌మోడీ యత్నించారు. 51 ఏళ్ల గుజరాత్ వజ్రాల వ్యాపారి 2018లోనే భారత్‌నుంచి లండన్‌కు పరారయిపోయారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకును 11 వేల కోట్ల రూపాయలకు మోసం చేసిన కేసులో ఆయనపై సిబిఐ, ఇడిలు దర్యాప్తుచేస్తున్న సంగతి తెలిసిందే. లండన్ హైకోర్టు తాజాగా ఆయన చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. దీనితో భారత్‌కు అప్పగింత అత్యంత వేగం అవుతోంది. అలాగే నీరవ్‌మోడీ భారత్‌లో విచారణను ఎదుర్కొనక తప్పేటట్లులేదు. గతనెలలోనే ఆయన చేసిన అప్పీలును హైకోర్టు తిరస్కరించింది. దీనితో ఆయనకు ఇక మరొక ఆప్షన్ అనేది లేకుండాపోయింది. ఒకదశలో యూరోపియన్ మానవహక్కుల కోర్టును ఆశ్రయించేందుకు కూడా యత్నించారు. నీరవ్‌మోడీ మానసిక స్థితిపై తమకు పూర్తి స్థాయి సంతృప్తికరంగా ఉన్నట్లు విశ్వసిస్తున్నామని, ఆత్మహత్య చేసుకుంటారన్న కథనాలు కూడా న్యాయబద్ధం కాదని, ఇవి కేవలం ఆయన అప్పగింతను ఎగవేసేందుకు మాత్రమే చెపుతున్న కారణాలుగా హైకోర్టు వ్యాఖ్యానించింది.

# బిజెపి విధానాలపై కాంగ్రెస్, సిపిఐ కలిసి పోరాటం

### పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** బిజెపి విధానాలపై కాంగ్రెస్, సిపిఐలు ఉమ్మడిగా పోరాటాలను నిర్వహిస్తామని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన రుద్రరాజు గురువారం మర్యాదపూర్వకంగా సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. చిరకాల మిత్రుడైన రామకృష్ణను స్నేహపూర్వకంగా కలుసుకున్నామన్నారు. భారతీయ జనతపార్టీ విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో సీపీఐతో సహా వామపక్షాలతో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసారు. బిజెపి అనుసరించిన భావ పౌరత్వ అంశాలపై తమ పార్టీ వామపక్షాలపై బలీయమైన పోరాటం చేసినట్లు తెలిపారు. రామకృష్ణ తాను విద్యార్థి ఉద్యమస్థాయి నుంచి కలిసి ముందుకు నడిచామన్నారు. తాను ఎన్ఎస్‌యుఐ నాయకునిగాను, రామకృష్ణ ఎఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యార్థి ఉద్యమాలు నిర్వహించామన్నారు. లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రామకృష్ణను గిడుగు సన్మానించారు. సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ లౌకికశక్తులన్ని ఏకం కావాలన్నారు. 2024 ఎన్నికల్లో లౌకిక శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. గిడుగు పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు సీ వ్కరించినందుకు అభినందనలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహరావు, కాంగ్రెస్ నాయకులు లాంతాంతియా కుమారి, మీసాల రాజేశ్వరరావు, దనేకుల మురళీమోహన్, వింట్ల సంజీవరెడ్డి, వి.గుర్నాథం, మొవ్వ మోహన్‌రావు, బి.నాగేశ్వరరావు, అన్సారీ, పీటర్‌పాల్, బషీర్ అహ్మద్, సతీష్, అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.57 కోట్లు
మరణాలు-66.65 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 197
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 4
మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 532793
2nd Prize Rs.7000/- 45849
3rd Prize Rs.3500/-
00825 50400 57441 57585 64946
66962 70744 82666 90604 93323
4th Prize Rs.200/-
0525 0920 1027 1364 3502 4422 6233
7439 7788 8835
5th Prize Rs.100/-
1887 4240 4669 4849 5486 6239 7811
8574 8719 9903
6th Prize Rs.50/-
0122 1338 3411 5261 6521 7720 9199
0187 1339 3424 5263 6614 7748 9252
0275 1612 3486 5497 6739 7823 9430
0315 1734 3684 5616 6777 8014 9464
0566 1875 3840 5695 6832 8288 9582
0572 1906 4009 5881 6869 8364 9639
0632 1912 4058 5912 6893 8424 9644
0696 2046 4112 5937 6904 8437 9743
0787 2132 4195 6029 6958 8684 9826
0923 2321 4488 6047 7065 8826 9885
0946 2355 4489 6174 7275 8832
0975 2411 4608 6246 7395 8916
1028 2583 4697 6394 7450 8951
1057 2797 4917 6421 7596 9121
1100 2808 5225 6454 7691 9192

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 761584
2nd Prize Rs.7000/- 39714
3rd Prize Rs.3500/-
08337 17167 22345 24974 25471
46333 48680 64783 65753 77488
4th Prize Rs.200/-
0731 1805 3797 4154 4864 5190 7989
8736 9079 9286
5th Prize Rs.100/-
0078 0613 1415 2795 3068 3615 4770
4851 5985 6820
6th Prize Rs.50/-
0044 2162 4359 5139 6043 7131 8548
0240 2231 4446 5235 6121 7155 8727
0434 2730 4486 5280 6176 7218 8860
0553 3061 4521 5364 6350 7348 9015
0612 3159 4589 5483 6444 7398 9038
0798 3571 4601 5553 6457 7429 9172
0838 3583 4672 5558 6490 7503 9203
0908 3649 4673 5565 6500 7718 9213
1088 3743 4676 5609 6642 7738 9665
1180 3849 4692 5612 6692 7755 9941
1417 3915 4791 5814 6698 7789
1534 3931 4973 5829 6738 7816
1613 3955 5011 5846 6855 7822
2021 4198 5049 5863 6865 8178
2071 4256 5084 5899 6958 8514

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:15/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 398475
2nd Prize Rs.7000/- 66744
3rd Prize Rs.3500/-
01758 04668 32410 35570 40459
50772 64811 65625 73256 73894
4th Prize Rs.200/-
0598 1059 1630 2017 3972 6021 6124
6632 8643 9781
5th Prize Rs.100/-
0275 1893 2665 2847 4131 4174 4388
5844 9197 9544
6th Prize Rs.50/-
0121 1197 2696 4821 6359 7966 9270
0194 1243 2705 5114 6415 8082 9371
0238 1318 2856 5152 6611 8244 9405
0259 1465 3051 5235 6696 8256 9415
0271 1469 3084 5333 6711 8261 9571
0379 1552 3139 5413 6742 8374 9643
0469 1763 3275 5529 6892 8528 9787
0520 1897 3386 5618 6976 8569 9807
0625 1926 3514 5747 7014 8587 9912
0703 2104 3633 5840 7052 8697 9917
0966 2175 3637 5873 7246 8753
1115 2176 3847 6004 7270 8792
1125 2218 3904 6081 7665 8818
1149 2260 4263 6202 7714 8845
1157 2539 4770 6273 7770 9009

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 934399
2nd Prize Rs.7000/- 84316
3rd Prize Rs.3500/-
18597 21342 28701 42404 47674
48457 50110 59134 67827 76631
4th Prize Rs.200/-
0703 1051 3477 3716 4958 5691 6178
6872 7267 8886
5th Prize Rs.100/-
1816 2983 3894 4098 4432 6344 6352
6621 6628 8058
6th Prize Rs.50/-
0017 1250 2674 4216 6692 8144 9327
0220 1330 2864 4444 6899 8177 9482
0251 1347 2935 4446 6932 8194 9489
0265 2043 3057 4460 7008 8256 9546
0280 2107 3082 4830 7056 8328 9566
0570 2128 3139 4842 7058 8582 9570
0595 2139 3217 4986 7161 8632 9673
0640 2144 3262 5308 7273 8674 9791
0654 2160 3442 5386 7422 8703 9830
0738 2198 3778 5422 7442 8827 9834
0793 2204 3878 5472 7474 9068
1003 2365 3906 5662 7500 9143
1067 2458 3911 5969 7649 9145
1073 2555 3966 6003 8088 9222
1212 2657 4170 6366 8133 9264

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 235756
2nd Prize Rs.7000/- 22734
3rd Prize Rs.3500/-
01147 01603 04356 21162 26461
43330 56811 57029 59807 99108
4th Prize Rs.200/-
0616 0870 1639 2299 2549 3564 3823
4321 4400 6486
5th Prize Rs.100/-
0523 1173 1813 2777 3909 4236 5858
7765 8289 9547
6th Prize Rs.50/-
0168 1635 2879 4141 5977 7644 9104
0230 1665 2906 4205 5980 7657 9237
0231 1829 2912 4242 6376 7977 9430
0309 1872 2995 4253 6394 8015 9453
0586 2156 3038 4308 6719 8035 9543
0694 2181 3044 4384 6735 8398 9677
0730 2339 3089 4399 6844 8466 9696
0789 2416 3271 4455 7024 8546 9709
0815 2439 3289 4751 7228 8560 9820
1053 2448 3407 4880 7405 8602 9973
1183 2514 3454 5065 7443 8828
1227 2600 3674 5104 7456 8859
1302 2622 3676 5545 7555 8879
1410 2690 3742 5771 7564 8954
1454 2710 4096 5963 7621 9012

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 792737
2nd Prize Rs.7000/- 80129
3rd Prize Rs.3500/-
00483 01272 08723 46836 60289
65646 68904 90250 95354 97614
4th Prize Rs.200/-
1375 2033 2285 3224 3376 3512 3929
6030 6529 8609
5th Prize Rs.100/-
0619 2054 3303 3713 4196 4527 6183
6534 6595 8985
6th Prize Rs.50/-
0018 1797 2905 4197 6335 7301 9073
0113 1814 2988 4421 6466 7406 9211
0148 1955 3029 4533 6478 7645 9251
0242 2026 3115 4623 6543 7671 9530
0256 2064 3232 4628 6692 7740 9640
0371 2080 3265 4667 6715 7825 9658
0390 2133 3525 5056 6729 7838 9660
0433 2138 3590 5178 6807 7851 9729
0493 2170 3679 5279 6808 7868 9872
0892 2213 3688 5573 6833 7925 9966
1033 2289 3689 5877 6907 7970
1084 2311 3803 5917 6932 8521
1122 2449 4035 5955 7122 8548
1185 2738 4053 6064 7162 8872
1743 2811 4124 6238 7165 9023

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 245119
2nd Prize Rs.7000/- 87545
3rd Prize Rs.3500/-
12265 15927 16592 16665 29013
52592 56286 60491 61991 75420
4th Prize Rs.200/-
0124 2045 2648 3640 3810 3954 4520
5020 6871 9407
5th Prize Rs.100/-
0992 1069 1271 1516 1872 3863 4867
6061 6704 9805
6th Prize Rs.50/-
0010 2416 3601 4982 6008 7772 8867
0123 2494 3650 4996 6038 7821 9026
0152 2642 3710 5069 6039 7864 9283
0682 2680 3943 5110 6093 8261 9551
0917 3081 4112 5126 6095 8393 9627
0965 3173 4175 5136 6177 8430 9635
1017 3263 4203 5291 6217 8452 9636
1200 3281 4317 5351 6244 8462 9637
1216 3364 4554 5415 6333 8614 9853
1492 3414 4573 5517 6511 8640 9885
1850 3510 4672 5709 7101 8687
2027 3534 4749 5763 7121 8752
2108 3573 4846 5832 7223 8758
2134 3576 4858 5840 7540 8835
2337 3591 4946 5881 7678 8844

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 412971
2nd Prize Rs.7000/- 23289
3rd Prize Rs.3500/-
10989 12973 16801 28807 31053
33382 50678 65794 79916 87283
4th Prize Rs.200/-
1315 3054 4206 4760 5537 6059 6195
6895 7240 7887
5th Prize Rs.100/-
0161 0471 0990 2849 4669 4887 6418
7905 8425 8623
6th Prize Rs.50/-
0041 2062 3808 5824 6935 7754 9196
0075 2256 3846 5829 6967 7891 9278
0090 2606 3860 5958 6976 8029 9285
0116 2848 3956 5974 6981 8103 9314
0117 2914 4287 6067 7011 8148 9363
0320 2930 4420 6103 7127 8322 9391
0332 2990 4539 6208 7261 8475 9558
0456 3014 4756 6213 7279 8492 9594
0590 3053 4888 6255 7350 8667 9746
0968 3247 5160 6265 7381 8668 9954
0978 3280 5278 6534 7445 8750
1300 3323 5305 6717 7547 8800
1401 3354 5347 6730 7737 9088
1812 3475 5448 6882 7740 9096
2056 3698 5702 6916 7748 9169

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 857255
2nd Prize Rs.7000/- 36286
3rd Prize Rs.3500/-
06789 08916 15569 23136 33229
38770 49626 49711 54343 56210
4th Prize Rs.200/-
0074 1468 2335 2576 3196 3794 4617
5536 7423 9151
5th Prize Rs.100/-
0120 1997 3134 5639 6843 7099 7512
7539 8821 9602
6th Prize Rs.50/-
0199 2351 3853 5590 6831 7802 8805
0467 2382 3988 5645 6946 7807 8864
0521 2418 4052 5669 6975 7862 9070
0610 2457 4127 5795 7075 7865 9267
0833 2531 4132 5855 7176 7892 9791
0854 2600 4215 5882 7206 7969 9803
1122 2850 4273 6152 7298 8082 9819
1136 2933 4400 6221 7362 8139 9832
1298 2965 4920 6378 7387 8167 9901
1308 3081 4960 6388 7464 8443 9975
1533 3175 5016 6450 7511 8517
1830 3227 5197 6641 7679 8664
1858 3325 5214 6696 7733 8724
2223 3562 5353 6720 7767 8728
2349 3831 5362 6757 7780 8803

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 635472
2nd Prize Rs.7000/- 45637
3rd Prize Rs.3500/-
14522 16964 29955 29986 44172
57575 59460 68641 86576 95448
4th Prize Rs.200/-
0046 0723 2651 3622 4242 4596 5298
5390 6717 8204
5th Prize Rs.100/-
0692 2612 3459 5466 5944 6181 6902
6915 7280 8387
6th Prize Rs.50/-
0002 1074 2230 4059 5171 7321 9144
0038 1117 2237 4081 5496 7407 9146
0085 1165 2350 4136 5825 7452 9245
0181 1241 2365 4206 6095 7515 9267
0252 1444 2560 4517 6219 7535 9404
0313 1601 2567 4525 6246 8008 9422
0440 1693 2702 4585 6315 8274 9579
0504 1719 2961 4637 6329 8285 9654
0541 1737 3036 4721 6387 8524 9739
0610 1813 3133 4758 6462 8804 9971
0718 1837 3155 4791 6468 8886
0791 1840 3273 4984 6570 9061
0855 2018 3400 5066 6980 9063
0984 2154 3569 5076 7174 9079
0986 2177 3746 5165 7276 9132

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 187908
2nd Prize Rs.7000/- 54729
3rd Prize Rs.3500/-
19806 21739 32511 43628 54357
65320 76130 76925 87405 98222
4th Prize Rs.200/-
1054 1302 1861 2038 3205 3790 5680
6873 7609 8754
5th Prize Rs.100/-
0524 1309 1902 2160 4522 4549 7091
7683 8041 8636
6th Prize Rs.50/-
0121 1271 2568 3786 5108 7504 8996
0149 1488 2698 3828 5549 7556 9089
0270 1607 2744 3861 5629 7872 9378
0322 1793 2752 3913 5637 7943 9396
0323 1822 2808 3961 5918 8129 9493
0435 1832 2986 3962 5970 8270 9543
0452 1843 3052 4111 6111 8315 9687
0523 1913 3103 4190 6115 8430 9821
0543 1978 3191 4252 6314 8438 9832
0585 1984 3224 4316 6589 8548 9956
0589 2089 3293 4530 6672 8615
0904 2286 3338 4648 6708 8686
0920 2373 3545 4847 6779 8753
1173 2457 3582 5014 6855 8878
1257 2502 3765 5098 6996 8924

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 831775
2nd Prize Rs.7000/- 42814
3rd Prize Rs.3500/-
18274 29418 31142 31915 42334
53728 64593 75191 86560 97268
4th Prize Rs.200/-
3215 3294 4631 4757 6426 6499 7364
8654 9443 9686
5th Prize Rs.100/-
1367 1474 1808 2189 4239 5702 8140
8376 8813 8901
6th Prize Rs.50/-
0113 2719 3781 4363 5729 7640 8850
0129 2722 3917 4502 6035 7694 8900
0323 2730 3972 4634 6076 7876 9003
0652 2739 3981 4673 6120 7954 9166
0839 2760 4017 4734 6192 7988 9220
0867 2866 4114 4809 6708 7994 9288
1167 2892 4126 4826 6717 8276 9449
1175 3095 4140 4968 6737 8312 9901
1235 3098 4161 5051 6792 8331 9965
1440 3188 4213 5112 6882 8354 9972
1471 3280 4281 5116 7298 8553
1737 3444 4303 5208 7356 8571
1769 3452 4306 5583 7503 8694
2186 3467 4308 5594 7508 8741
2312 3547 4330 5655 7518 8771



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# అటవీశాఖలో పరిశోధనా కేంద్రాలను బలోపేతం చేస్తాం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం, డిసెంబర్15, ప్రభాతవార్త:** రాష్ట్ర అటవీశాఖలో పరిశోధనా కేంద్రాలను విస్తరించడం ద్వారా జంతు పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో అటవీశాఖ అధికారులతో సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. విశాఖ జూపార్క్, తిరుపతి జూ పార్కులను ప్రజలను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. దేశంలోని పలు జంతుప్రదర్శన శాలల్లో ఆదనంగా ఉన్న జంతువులను మన తెచ్చుకునే విధానం ఉండాని సూచించారు. తిరుపతిలో కపిల తీర్ధం నుంచి జూపార్క్ వరకు రైలును ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. వివిధ పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలని తెలిపారు. అటవీశాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాజమహేంద్రవరం, తిరపతిలోని పరిశోధనా కేంద్రాల ద్వారా అధిక ఫల సాయం కలపను అందించే మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. ఎర్ర చందనంపై పరిశోధనలు చేసి మేలు జాతి మొక్కలను తీసుకురావాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీలో అటవీశాఖ అధికారులకు శిక్షణ అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతరించిపోతున్న అరుదైన జీవజంతువులను పరిరక్షించుకోవాలని తెలిపారు. అటవీశాఖలో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్యం పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ప్రసాద్, అటవీదళాల అధిపతి వై మధుసూదన్‌రెడ్డి, వన్యప్రాణుల విభాగం అడిషనల్ అధికారి శాంతిప్రియా పాండే తదితరులు పాల్గొన్నారు.

# యేడాది దాటిన ఇడిలను సొంత శాఖలకు పంపండి

## ఎస్సీ కార్పొరేషన్ సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, డిసెంబర్15, ప్రభాతవార్త:** టీడీపీ ప్రభుత్వ హయాంలో వివిధ రకాల వాహనాలు సరఫరా చేయడానికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి కోట్లాది రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకుని వాహనాలు సరఫరా చేయని డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గురువారం ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వాహనాల అడ్వాన్స్ అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపించాల్సిఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తాడేపల్లి సంస్థకు చెందిన డీలర్ల వద్ద రూ.46 కోట్లు ఉండిపోగా దానికి సంబంధించిన వాహనాలు సరఫరా చేయకపోగా డబ్బులను వెనక్కి జమ చేయకపోవడంపై ఆయన ఆగ్రహించారు. కార్పొరేషన్ నిధులను తిరిగి రాబట్టేందుకు ఎంతవరకైనా ముందుకెళ్లాలని హెచ్చరించారు. కార్పొరేషన్ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూకొనుగోలు పథకం కింద 25 శాతం రుణాలు మాఫీ చేసే అంశంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలిస్తున్నారన్నారు. 2021-22కు సంబంధించి రూ.60 కోట్లు పీఎం అభయ పథకం ద్వారా మంజూరు చేయనున్నామన్నారు. 2022-23లో మరో రూ.130కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఎస్సీలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మరో రూ.120 కోట్లు సెజలింగ్‌యంత్రాల కొనుగోలునిధులు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్ మధుసూదనరావు, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ చినరాయుడు, జీఎం సునీల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని బతికించుకోవడానికే బాబు 'ముందస్తు' ప్రచారం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టీడీపీ మరణశయ్యపై ఉందని ఏపీ ప్రభుత్వ సలహాదారు,వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. ఆ పార్టీని బతికించుకోవడానికే చంద్రబాబు చివ్వు ఆలోచనల్లో భాగంగా ముందస్తు ఎన్నికలంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీకి పూర్తి స్థాయిలో ప్రజా మద్దతు ఉందన్నారు.తమకు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వారి సంక్షేమం కోసమే వినియోగిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపు సాధిస్తుందనే ఆత్మస్థయిర్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము ప్రజలను,దేవుడిని నమ్ముకున్నామన్నారు. పొత్తులు,ఎత్తులు లాంటి ఆలోచనలు తమకు లేవన్నారు.కౌలు రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ విధానం కంటే మెరుగైన విధానం ఉంటే పవన్ కల్యాణ్ సూచించవచ్చునన్నారు. ప్రభుత్వం కౌలు రైతులందరికి మేలు చేసే విధానాన్ని ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తోందన్నారు.ప్రత్యేకహోదా కోసం ఏ ప్లాట్‌ఫామ్‌పైనైనా సాధించే వరకు ప్రయత్నిస్తునే ఉంటామన్నారు. ఈ విషయంలో రాజీలేదన్నారు. అమరావతి ఢిల్లీ రైతుల ఢిల్లీ యాత్ర ప్రచారం కోసం సాగిస్తున్న డ్రామా అన్నారు.తమ ప్రభుత్వం వికేంద్రీకరణకు కట్టుబడి ఉందన్నారు. దీనిపై న్యాయసంబంధమైన చిక్కులు లేకుండా బిల్లులను త్వరలోనే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడతామన్నారు. మూడు రాజధానుల వ్యవస్థకు ప్రజామోదం లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారన్నారు.



## 22నుంచి తిరుమల ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల22వతేదీ నుంచి 2023జనవరి 15వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందుగా తిరుమల శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ అధ్యయనం పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈసందర్భంగా వైష్ణవ జీయంగార్లు స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వారులు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్ఠి గానం చేస్తారు. ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తులని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజునకణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజనూత్తందాది, 24వరోజున వరాహస్వామివారి దివ్యసాత్తుమొర, 25వరోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.



# వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

## శ్రీవారి సుప్రభాతసేవలో సూపర్‌స్టార్ రజనీకాంత్

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని గురువారం వేకువజామున సూపర్‌స్టార్ రజనీకాంత్ సుప్రభాతసేవలో పాల్గొని దర్శించుకున్నారు. మూడురోజుల క్రిందట రజనీకాంత్ తన 72వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గురువారం వేకువజామున ఆయన కుమార్తె ,సినీ దర్శకురాలు సౌందర్యతో కలసి శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆనందనిలయంలో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్ధప్రసాదాలు అందజేశారు. రజినీకాంత్ కుటుంబసభ్యుల వెంట ఆలయంలో పేష్కార్ శ్రీహరి,ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, తిరుమల 1టౌన్ ఎస్ఐ చిన్నికృష్ణ ఉన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన రజినీకాంత్‌ను చూడటానికి,సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు, అభిమానులు ఆసక్తిచూపారు. రజనీకాంత్ మాత్రం తదేకం భక్తితో ఆలయం వెలుపల నుంచి కారులో అతిధి గృహం వెళ్లారు. ఉదయం తిరుమల నుంచి కడప పెద్దదర్గా సందర్శనం కోసం బయలుదేరారు.

## పెద్ద దర్గాను దర్శించుకున్న సూపర్‌స్టార్ రజనీకాంత్

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప పెద్ద దర్గా ఉరుసుఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 11.30 గంటలకు ప్రఖ్యాత నటుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రఖ్యాత సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్‌తో కలిసి పెద్ద దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెద్ద దర్గాను దర్శించుకోవాలనే కోరిక నేడు తీరడం నాఅదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇప్పుడు మనసుకు ప్రశాంతత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చిన్నచౌకు పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎస్.కె.రోషన్ బందోబస్తు నిర్వహించారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం

## నేటి మధ్యాహ్నం నుంచి ప్రారంభం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడుతాము. వాటిలోచాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కోరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన



ధనుర్మాసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతిక రమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబంధించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశం చడాన్ని పం డుగ నెలపె ట్టడం అని కూడా అం టారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతి రోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మద్యలో గౌరమ్మను ఏర్పాటు చేయడం ఆనవాయితీ.

"శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం!
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాధం!! "

.త్రిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు. బ్రహ్మను సృష్టికర్తగాను, విష్ణువును సృష్టి పాలకునిగాను, శివుని సృష్టి నాశకునిగాను భావిస్తారు. శ్రీవైష్ణవం సంప్రదాయంలో విష్ణువు లేదా శ్రీమన్నారాయణుడు సర్వలోకైకనాధుడు, పరబ్రహ్మం,సర్వేశ్వరుడు. శంకరాచార్యుని పంచాయతన విధానాన్ని అనుసరించే స్మార్తుల ప్రకారం మహావిష్ణువు ముఖ్యమైన దేవుడు. యజుర్వేదం, ఋగ్వేదం, భాగవం, భగవద్గీత వంటి సనాతన ధార్మికగ్రంథాలు నారాయణుడే పరమదైవమని కీర్తిస్తున్నాయి.

### మహావిష్ణువుని భక్తితో పూజించే గోదాదేవి

ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీవిష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత గోదాదేవి, శ్రీవారు అయిన రంగనాధుడినే తన పతిగా పొందాలని తలచింది. విష్ణుచిత్తుడు ప్రతిరోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకుని వెళ్ళేవారు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపసాగింది. ఓరోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణుచిత్తుడు తెలుసుకుని ఎంతో భాదపడి స్వామివారికి మాలదారణ కావించరు. దానితో స్వామి మొహం చిన్నబోతుంది. దీనికంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని భాదపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తుడితో అదేం లేదని, అంతేకాకుండా ఇకపై ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాలధారణే కావాలని ఆదేశిస్తారు. దానితో విస్ణుచిత్తుడు అలాగే చేస్తాడు. తర్వాత గోదా అమ్మవారు, తన తోటి బాలికలతో కలసి తిరుప్పావు వ్రతాచరణ చేస్తారు. తర్వాత స్వామివారి ఆదేశానుసారం గోదాదేవికి, రంగనాధస్వామికి వివాహం జరుగుతుంది. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన "ఎతిరుప్పావై" ఎంతో ప్రతిసిద్ధిచెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజు విష్ణువు యొక్క ఆలయంలో రోజుకొక్క పాశురం చొప్పున పఠిస్తారు. మొత్తం 30పాశురాలు ఉన్నాయి.

# రైల్వే పెన్షనర్ల సేవలు శ్లాఘనీయం

## 21 కేసుల పరిష్కారం,రూ.17.50 లక్షల బకాయిలు చెల్లింపులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** రైల్వే శాఖలో నేడు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, అధికారి ఏ హోదాలో పనిచేస్తున్న, ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ గావించి పెన్షనర్‌గా కొనసాగించాల్సిందేనని వక్తలు పేర్కొన్నారు. రైల్వే పర్సనల్



రైల్వేలో జరిగిన పెన్షన్ ఆదాలత్‌లో మాట్లాడుతున్న ఎడిఆర్ఎం మురళీ కృష్ణ

బ్రాంచి ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్‌లో పెన్షన్ అదాలత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు డీఆర్ఎం మురళీ కృష్ణ, మరో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, ఇన్‌చార్జ్ సిఎంఎస్ డాక్టర్ అనురాధ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు తదితరులు మాట్లాడుతూ.. నేడు రైల్వే సాధించిన రైల్వే అభివృద్ధిలో, ఆర్థికాభివృద్ధిలో రైల్వే సిబ్బంది పాత్ర శ్లాఘనీయమన్నారు. ప్రస్తుతం నిర్వహించిన రైల్వే పెన్షన్ అదాలత్‌లో మొత్తం 240 దరఖాస్తులురాగా, వాటిలో 216దరఖాస్తులను పరిష్కరించడం ద్వారా రూ.17.50 లక్షల రూపాయల బకాయిలను అర్హులైన పెన్షనర్లకు మంజూరు చేశామని, మిగిలిన 24 దరఖాస్తులతోపాటు, తాజాగా గురువారం జరిగిన పెన్షన్ అదాలత్‌లో వచ్చిన మరో 39 కేసులను సాధ్యాసాధ్యాలను పరిశీలించి పెన్షనర్లకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈసందర్భంగా 78-85 వయసు గల ఐదుగురు పెన్షనర్లను రైల్వేశాఖ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, పెన్షనర్స్ అసోషియేషన్ డివిజనల్‌కార్యదర్శి సుంకన్న, పర్సనల్ అకౌంట్స్,ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది, పెన్షనర్స్ అసోషియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.



బెజవాడ బార్ సభ్యత్వాన్ని తీసుకుంటున్న ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

## బెజవాడబార్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్న గిడుగు రుద్రరాజు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు బెజవాడ బార్ అసోసియేషన్‌ను సందర్శించిన నేపథ్యంలో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.బార్ శాశ్వత సభ్యుడు విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తెలిపారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న గిడుగు రుద్రరాజుకు బెజవాడ బార్ అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాసరావులు ఆయనకు సంబంధింత గుర్తింపు కార్డును అందజేసారు.ఆయనను బార్ అసోషియేషన్ ఘనంగా సత్కరించింది.తాను బార్‌లో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న విషయాన్ని గిడుగు ధృవీకరించారు. ఆయన మాట్లాడుతూ మీడియితో స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు ఏ ఉద్యమమైనా ప్రజా సంక్షేమం కోసం చేసే పోరాటం అయినా, మానవ హక్కుల పరిరక్షణకు చేసే ఏ ఆందోళనకయినా ముందుండేది న్యాయవాదులేనన్నారు.

# ఏఎన్‌యులో అట్టహాసంగా ప్రారంభమైన యువజనోత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు15, ప్రభాతవార్త:** ఏఎన్ యులో యువజన సంబరం అంబరాన్నంటింది. యువ కేరింతలతో వర్సిటీ ప్రాంగణం మార్మోగింది. యువజన సంద్రం గా వర్సిటీ ప్రాంతం హోరెత్తింది. గురువారం వర్సిటీలో అంతర కళాశాలల యువజ నోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ రోజు పుస్తకాలతో, తరగతిగదులకు పరిమితమైన మీరు మూడురోజులుపాటు జరిగే యువజనోత్సవాల్లో మీలో దాగిఉన్న నిగూడమైన ప్రావిణ్యాన్ని వెలికితీయాలన్నారు. విద్యార్థులుగా ఉన్న మీరు ప్రతిభా పాటవాలను ప్రదర్శించే అవకాశం యువజనోత్సవాల ద్వారా లభించిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని కళలను ప్రదర్శించాలన్నారు. వర్సిటీలో నూతనంగా డాన్స్,మ్యూజిక్, థియేటర్, డైరెక్టర్ వంటి కోర్సులను ప్రారంభిస్తామన్నారు.ఈ కోర్సులను నిర్వహించేందుకు నిష్ణాతులైన డైరెక్టర్‌లను, నటులను, సాంకేతిక నిపుణులను తీసుకువచ్చిన శిక్షణ ఇస్తామన్నారు. దేశంలో ఉన్న అత్యున్నతమైన వారిని ఆహ్వానించి తర్ఫీదు ఇచ్చేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. మూడు రోజులపాటు వర్సి టీలో ఆనందం, సంతో షాలతో సందడిచేయాలని విద్యార్థులకు సూచించారు. యువజనోత్సవాలకు వర్సిటీ పరిధిలో దాదాపు 40 కళాశాలల నుంచి 600మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.తొలిరోజు 8ఈవెంట్లలోపోటీలు జరిగాయి. కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, యువజనోత్సవాల కన్వీనర్, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత,కో-కన్వీనర్ నాగకిషోర్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





యువజనోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, శాస్త్రీయ నృత్యం చేస్తున్న కళాకారిణి

# ప్రధాన రహదారిపై రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణాజలాలు

## ప్రజారోగ్య, మున్సిపల్, ఆర్అండ్ బి ఇంజనీర్ల నిర్లక్ష్యం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారిలో కృష్ణాజలాల సరఫరాకు సంబంధించిన మెయిన్ పైపులైన్ లీక్ అవుతూ రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణాజలాల మరమ్మతు సమస్య పరిష్కారానికి నోచుకోకుంది. జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని దాదాపు 60వేలమంది ప్రజలకు మంచినీరు అందించేందుకు పదికిలోమీటర్ల దూరంలోని ముక్త్యాల కృష్ణానది నుండి జలాలను జగ్గయ్యపేటకు రప్పించేందుకు ప్రభుత్వం సుమారు రూ.19 కోట్లు వ్యయంచేసింది. కోయ కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ ఈప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్వర్తించారు. షరతుల ప్రకారం రెండు సంవత్సరాల కాలం పాటు ఈప్రాజెక్టుకు సంబంధించిన మరమ్మతులు, సమస్యలను సదరు కాంట్రాక్టరే బాధ్యతగా చేపట్టాలి. అయితే అక్టోబర్ నెలలో ముక్త్యాల మెయిన్ రోడ్డులో కెసిపి సిమెంట్స్ ఆర్చి సమీపంలో రహదారి మధ్యలో నీటిపైపు లీకేజి ఏర్పడింది. దీన్ని యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోకపోవటం వలన గురువారం నాటికి కూడా నీరు రోడ్డుపై పారుతూ వృధాగా పోతోంది. ప్రజాధనం వెచ్చించి కరెంటును వినియోగిస్తూ నీటిని పంపింగ్ చేయిస్తున్న నేపథ్యంలో లక్షల గ్యాలన్ల నీరు నేలపాలవ్వటం గమనించాల్సిన అంశం. అంతే కాకుండా వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై ప్రయాణించేవారు రోడ్డుపైగల గుం టలు, పారుతున్న నీటి కారణంగా స్కిడ్ అయి కిందపడిపోయి గాయాల పాలైన సంఘటనలు జరుగుతున్నాయి. మున్సిపల్ యంత్రాంగాన్ని ప్రశ్నించగా దీన్ని ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యులని అంటున్నారు. అయితే రెండు నెలలుఅవుతున్నా ఇంజనీరింగ్‌శాఖ ఎందుకు అలక్ష్యం చేస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను ప్రశ్నించగా కాంట్రాక్టర్‌ను పిలిపించి మరమ్మతు పనులను రెండు మూడురోజుల్లో చేయిస్తామన్నారు. ఆర్అండ్ బి రోడ్డు శాఖ ఇంజనీరింగ్ అధికారుల సహకారం లోపించటం వలన ఆలస్యమైందన్నారు.ప్రస్తుతంసంఘటన స్థలంలో డైవర్షన్ రోడ్డును ఏర్పాటుచేయటం ద్వారా మరమ్మతు పనులు మొదలు పెట్టవచ్చునని ఆ దిశగా తాము ప్రయత్నిస్తున్నామని వివరించారు.



ముక్త్యాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై రెండు నెలలుగా నేలపాలవుతున్న కృష్ణాజలాలు



## వ్యాసరాజమఠాధిపతికి తిరుమలలో పెద్దమర్యాద

**తిరుమల, డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీష తీర్థస్వామి గురువారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకుచేరుకోవడంతో టిటిడి పెద్దమర్యాద చేసింది. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న విద్యాశ్రీష తీర్థస్వామికి పాత అన్నదానం కాంప్లెక్స్ వద్ద నుంచి ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. అనంతరం మహాద్వారం నుంచి ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రాష్ట్రం మరింత అభివృద్ధి

## తిరుమలలో రెవెన్యూమంత్రి ధర్మానప్రసాదరావు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్రరెవెన్యూశాఖ మంత్రి ధర్మానప్రసాదరావు అన్నారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబసభ్యులతో కలసి మంత్రి ధర్మాన ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విశ్వాసం ఉన్నచోట పిరికితనం ఉండదు:వైఎస్ విమలమ్మ

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** మనిషికి శ్రమలు, సమస్యలు మానవత్వపు విలువలను వెలికి తీయడానికి దేవుడు ఉద్దేశిం చినమేనని ప్రఖ్యాత సువార్తకురాలు,దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చెల్లెలు వైఎస్ విమలమ్మ స్పష్టం చేసారు. నిత్యంతో భయంతో ఉండటం మనిషికి సరికాదన్నారు.విశ్వాసం ఉన్నచోట పిరికితనం ఉండదన్నారు.నిజాయితీతో ఉండటం ద్వారా మనలో ఆత్మస్థయిర్యం, నమ్మకం పెరుగుతాయన్నారు. దేవుడి ప్రణాళిక కుడా మనిషిని ఐహికంగా చేసే తప్పులకు దూరంగా ఉంచడమేనన్నారు.నందిగామలో సహోదరులు ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తమ తల్లి మరియమ్మ స్మారకార్ధం స్థానిక ఆర్ఎస్ గార్డెన్స్‌లో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకలో విమలమ్మ కీలక ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ మానవత్వాన్ని చాటి,పొరుగువారికి సేవ చేయడంలో పరమార్ధాన్ని వివరించడానికి ఏసు క్రీస్తు ఈ లోకాని వచ్చారన్నారు.వేదగ్రంథంలో చెప్పినట్లు రక్త సంప్రోక్షణ జరగనిదే పాప బలిహారం పూర్తి కాదన్నారు.ఈ వాస్తవాన్ని వివరించేందుకు దేవుని ఆదేశానికి అనుగుణంగా క్రీస్తు బాధ్యతాయుత్తంగా శిలువపై ప్రాణ త్యాగం చేసారన్నారు.మనం చేసే తప్పులను దేవుని ఎదుట అంగీకరిస్తే ఆయన నుంచి క్షమాపణ ఉంటుందన్నారు.అది తెలుసుకుని మనిషి మానవత్వంతో వ్యవహరించాలన్నారు.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ వైద్యరంగంలో పనిచేసిన తమ తల్లి లౌకికంగా రోగుల సేవలో దేవున్ని చూసి తరించారన్నారు.అలౌకికంగాను ఆమె దేవుని పట్ల అత్యంత విశ్వాసంతో వ్యవహరించారన్నారు. సువార్తకులను గౌరవించడంతో పాటు పరోపకారంలో ఆనందాన్ని చేసారన్నారు. ఆమె ఆదేశాలకనుగుణంగానే తాను వైద్యవృత్తిని విడిచి రాజకీయాల్లోకి వచ్చానన్నారు.పేద ప్రజలకు సేవలను అందించాలన్నా,వారు విద్య.వైద్య,ఆర్థిక రంగాల్లో రాణించాలన్నా ,ప్రజాప్రాతినిద్యం ద్వారా మరింత కృషిచేయాలని ఆదేశించాలన్నారు.దేవుని కృప వలన అవే ఆశయాలతో ఉన్న సీఎం జగన్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నామన్నారు.ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ తల్లి ఆదేశాలకనుగుణంగా రాజకీయాల్లోకి వచ్చామన్నారు.తాము రాజకీయాల్లో ఉన్నంత కాలం ప్రజలకు మంచి చేస్తామన్నారు.అది చేయ లేని రోజున రాజకీయాల నుంచి తప్పుకుంటామన్నారు. నందిగామ వచ్చే క్రిస్మస్ నాటి క్రైస్తవుల ఆర్ధిక సామాజికంశాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు.దీనికి విమలమ్మ శంకుస్థాపన చేసారన్నారు. ఇప్పటికే ప్రతి చర్చిలో బోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మన్నారు. క్రైస్తవుల కోసం ప్రత్యేక స్మశాన వాటికను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఎన్సిసి అధ్యక్షుడు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో హైదారాబాద్‌లోని హితా బైబిల్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఎం.శాంతకుమారి,వాయిస్ ఆఫ్ గాడ్‌మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ గురివిందపల్లి వర ప్రసా దరావు తదితరులు కీలకంశాలపై మాట్లాడారు.అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసారు.



నందిగామలో సెమి క్రిస్మస్ వేడకల్లో వైఎస్ విమలమ్మ, ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు

వార్త

రచయితతో అరగంట సేపు మాట్లాడే అవకాశం గనుక దొరికితే ఆయన రాసిన గ్రంథాన్ని చదవను.

-ఉడ్రోవిల్సన్

# ఆర్థిక నేరాలను అరికట్టలేమా?


కుల,మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాడు వారు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు అంతగా సఫలీకృతం కాలేకపో తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందుకు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే మోకాలడ్డుతున్నది. ఇలాంటి పాలకుల చర్యల వల్ల సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా చిత్తశుద్ధితో ఎంతవరకు వ్యవహరిస్తున్నారన్నదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో అనేక బోగస్ కంపెనీలు పెట్టి లక్షలాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లలో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. తెలుగురాష్ట్రాలను తీసుకున్నా ఇలామోసం చేసే ఫైనాన్స్, చిట్టీ కంపెనీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒకటి, రెండు కోట్లుకాదు. వందల, వేలకోట్లు మోసం చేస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలా కన్పించడం లేదు. ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువేల కోట్ల రూపాయల వరకు మోసం చేసిన కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు ఆశించిన మేరకు పని చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇక ప్లాట్ల అమ్మకాల్లో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. ఒకే ప్లాట్‌ను ఇద్దరి, ముగ్గురికి అమ్మడంతోపాటు ఫ్రీలాన్స్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేయడం లాంటి మోసాలు భారీగానే జరుగుతున్నాయి. చాలా వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి, ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితుడు మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకు వెళ్లి కేసు పెట్టి వసూలు చేసుకోమని సలహాలిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దాదాపు 2500మందిదాకా తొమ్మిది వందల కోట్లకుపైగా వసూలు చేసినట్లు ఆర్థిక నేరాల విభాగం అధికారులు వెల్లడించారు. సంగారెడ్డిజిల్లా హమీర్‌పూర్‌గ్రామంలో సాహితీ శరవాని ఎలైట్ పేరుతో ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇరవై మూడు ఎకరాల్లో ముప్పైఎనిమిది అంతస్తులతో పది అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నట్లు ప్రపంచస్థాయి వసతులతో తక్కువ ధరకే నిర్మిస్తామని ఫ్రీలాన్స్ ఆఫర్ అంటూ పదిహేడువందల మంది దగ్గర ఐదువందల తొమ్మిదికోట్లు వసూలు చేశారు. అప్పటి నుండి వాయిదాలు వేసుకుంటూ వస్తూ బాధితులు సంఘంగా ఏర్పడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎండిని అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదేకాదు ఇలాంటి కేసులు ఎన్నో ఉన్నాయి. ఇక సైబర్ నేరాలకు అంతేలేకుండాపోతున్నది. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు పెరిగిపోయాయనే అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులో అధికసమయం గడుపుతున్నారు. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతి భద్రతలు క్షీణించినా పర్వలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. వాస్తవంగా చూస్తే ఈ ఫైనాన్స్ కంపెనీలు కానీ, చిట్‌ఫండ్ కంపెనీలు కానీ వేలాది మందిని మోసం చేస్తున్న విషయం, అవి ఆరంభించినప్పటి నుంచే స్థానిక పోలీసులకు తెలియకుండాపోయే అవకాశం లేదు. అప్పుడే సమాచారం సేకరించి ఆ సంస్థలకు అన్ని అనుమతులు ఉన్నాయా? నిర్వాహకుల పూర్వచరిత్ర ఏమిటి? తదితర వివరాలు సేకరించి వారిపై పటిష్టమైన నిఘాపెడితే ఇలాంటి పరిస్థితులు రాకపోవచ్చు.

కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.



జాన్ టేలర్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### దొంగల భయం

**ఈ మధ్య** దొంగల బెడద ఎక్కువయింది. రాత్రిళ్లు తాళం వేసి ఉన్నఇళ్లల్లో, దుకాణాల్లో చొరబడుతున్నారు. గ్రామాల్లో కంటె చిన్న పట్టణాల్లో ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయి. పట్టణాల్లోని అపార్టుమెంట్లలో కూడా తాళం వేసి ఉన్న ప్లాట్లలో తాళాలుపగులగొట్టి దొంగలు దొరికిన కాడికి దోచుకుపోతున్నారు. పోలీసువ్యవస్థను బలోపేతం చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వవర్గాలుదీనికి సమాధానం ఏం చెబుతారు? ముఖ్యంగా దొంగలు తాళంవేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకుంటున్నారు. మహారాష్ట్ర, బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి దొంగలు చేరుకుంటున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మీ బంగారు గొలుసును మీరు జాగ్రత్తగా ఉంచుకునే తెలివి లేకపోతేఎలా? ఇకనైనా పోలీసులు తమ తీరును మార్చుకుని, దొంగతనాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా పోలీసులు కూడా గస్తీ తిరగాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### వీడ్కోలు విజయాలు

**ఒక ఉద్యోగి** సంస్థను వీడిపోయే ముందు సహోద్యోగులు పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేసి ఆ ఉద్యోగిని ఘనంగా సన్మానించి ఇంటికి పంపుతారు. ఒక క్రీడాకారుడు రిటైర్మెంట్‌కి ముందు అంటే చిట్ట చివరి మ్యాచ్‌ను ఎలాగోలా గెలిచితమ సహచర ఆటగాడికి ఆ విజయాన్ని బహుమతిగా ఇవ్వాలనుకుంటారు. రాజకీయాలలోను ఇలా జరుగుతూ ఉంటుంది. గుజరాత్‌లో చివరిసారిగా నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపికి ఘనవిజయాన్ని అందించాలనుకున్నారుప్రజలు గంపగుత్తగా ఓట్లువేశారు. మోడీమొహాన్ని చూసి ఎందరో అనామకులను గెలిపించారు. 156 మంది ఎమ్మెల్యేలను ఎన్నుకునిబిజెపికి అధికారాన్ని అందించారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రోస్టర్ పాయింట్ ఆరు

**ప్రభుత్వ** ఉద్యోగ నియామకాలలో ఆరోవ రోస్టర్ పాయింట్ అంధులకు సంబంధించింది. దీనినిప్రస్తుతం అంధ మహిళలకు కేటాయించడం జరిగింది. ఈ విధానం ద్వారా అంధ మహిళలు లేని చోట అదే విధంగా బ్యాక్‌లాగ్‌లో పెట్టడం జరుగుతుంది. దానిని జనరల్ అంధులకు కేటాయించినట్లయితే న్యాయం జరుగుతుంది. దీనిని అంధపురుషులకు కూడా కేటాయించాలి. ఆరోవ రోస్టర్ మహిళలకు కాకుండా జనరల్ రోస్టర్‌గా మార్చి నిరుద్యోగులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, వరంగల్

### ప్రభుత్వానికి తలవంపులు కాదా?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మన రాష్ట్రానికి 182632 ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం 46721 ఇళ్లు నిర్మించగా, గత మూడు సంవత్సరాల్లో కేవలం ఐదు ఇళ్లు మాత్రమే నిర్మించడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. కేంద్రంఇచ్చే నిధులు కూడా సద్వినియోగం చేసుకోకపోతే ఈ ప్రభుత్వం వలన ఇక పేదలకు ఒరిగిందేముంది? కనీసం ఇప్పటి నుంచి అయినానిర్మాణాలను వెంటనే చేపట్టి మంజూరు అయిన గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి. అలాగే గత ప్రభుత్వంలో మొదలు పెట్టి 80,90 శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో గృహాలు కూడా వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలి. పేద, మధ్యతరగతి వర్గాలకు గూడు సమకూర్చడంలో ఉదాసీనత తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అపరిశుభ్ర రైల్వేస్టేషన్లు

**తెలంగాణ** రాష్ట్రంలోని అతిపెద్ద రైల్వేడివిజన్ అయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళ్లే ఎంఎంటిఎస్ రైలుమార్గంలోని వివిధ స్టేషన్లో చెత్తాచెదారం టన్నుల కొద్దీ నిల్వఉండిదుర్వాసనను వెదజల్లడంతో ఆ మార్గంగుండా ప్రయాణించే రైలుప్రయాణికులు ముక్కులు మూసుకొని వెళుతున్నారు. ప్రతిరోజు సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళుతున్న ఎంఎంటిఎస్ రైలు లక్షలాది మందిని తమతమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. అందులో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగం పల్లి వరకు గల వివిధ స్టేషన్లో ట్రాక్ పక్కకు విపరీతంగా చెత్తాచెదారం ప్లాస్టిక్ సంచులు, కాగితాలు వాటర్ బాటిళ్లు గుట్టలుగా పేర్కొని దుర్వాసన వెదజల్లుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఆ మార్గంలోని స్టేషన్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నాణ్యతా ప్రమాణాలు పాటించాలి!

**నాడు-నేడు** కార్యక్రమం కింద నిర్మిస్తున్న కట్టడాలు, పనులు నాసిరకంగా ఉంటున్నాయి. కేంద్రం ఇస్తున్న నిధులతో చేపట్టిన వివిధ పనుల నాణ్యతపై సరైన తనిఖీలు లేకపోవడం, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారులు నాసిరకం నిర్మాణాలతో సరిపెడుతున్నారు. ఇలాంటి పనుల వలన ఎలాంటి ప్రయోజనం లేకపోగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ సమ్మతమే

**రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి.**

బైరి వెంకటేశం మోచి

జాతీయ సమైక్యత దినోత్సవం రోజున ముఖ్యమంత్రి గిరిజనుల రిజర్వేషన్‌లను పదిశాతానికి పెంచుతామని, అందుకు వారం రోజుల్లో జీవో కూడా ఇస్తామని, అంతేకాకుండా గిరిజన బంధును కూడా త్వరలోనే ప్రకటిస్తామని, భూమిలేని వారికి భూమిని ఇస్తామని ప్రకటించారు. ఏడేళ్ల క్రితమే గిరిజనులకు పది శాతంరిజర్వేషన్లు కేటాయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విధంగానే ప్రస్తుత జనాభా నిష్పత్తి ప్రకారం దళితుల రిజర్వేషన్లను 20శాతానికి పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని దళిత సమాజం కోరుకుంటుంది. జనాభా పెరిగినప్పటికీ అందుకు తగిన రిజర్వేషన్ శాతాన్ని పెంచకపోవడం వల్ల దళితులు అందులో ముఖ్యంగా ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్లు ప్రస్తుతం బిసిలకు 27శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు ఆరు శాతం, మైనార్టీలకు నాలుగు శాతం ఈడబ్ల్యుఎస్‌కు పది శాతం మొత్తం 62శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్ర రిజర్వేషన్ కోటను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం అందుకు మినహాయింపు కాదని ప్రజలు మేధావులు భావిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రం చేసిన విధంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలంటూ రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. తమిళనాడులో రెండు దశాబ్దాలుగా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఐదునుంచి ఆరు రాష్ట్రాలు 50 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. తెలంగాణకు ఎలా నిరాకరిస్తారు? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తమ అభ్యర్థనను కేంద్రం అంగీకరించని పక్షంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కూడా ఆయన గతంలో ప్రకటించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించడంలో రాజ్యాంగపరమైన అడ్డంకి లేదని, కొత్త కోటాను 9వ షెడ్యూల్లో చేర్చేందుకు పోరాడతామని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి. ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ ఓవరాల్‌గా అన్ని వర్గాల రిజర్వేషన్లు కలిపి యాభై శాతం దాటిన పక్షంలో యాభై శాతం దాటకూడదనే నిబంధన రాజ్యాంగంలో ఎక్కడా లేనప్పటికీ ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీంకోర్టు పెట్టిన నిబంధన అడ్డు వస్తుంది. కాబట్టి తమిళనాడు తరహాలో ఈ రాష్ట్రంలో అమలు చేయబడే రిజర్వేషన్ల శాతాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరచాలని కేంద్రంపై ఒత్తిడి చేయవలసిన అవసరం ఉన్నది. మొత్తంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా దళితులకు వారి జనాభా నిష్పత్తిప్రకారం రిజర్వేషన్ల శాతాన్ని పెంచి అత్యంత వెనుకబడి, వివక్షకు గురవుతున్న దళితులకు న్యాయం చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి. ఈ మధ్యకాలంలోనే కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని అసెంబ్లీ తీర్మానం చేసికేంద్రానికి పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఇదే అంశంపై గత 2020 సంవత్సరం ఆగస్టు నెలలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ దావీందర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునిస్తూ ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని 2004లో ఇవి చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పునివ్వగా



గత సంవత్సరం జస్టిస్ అరుణ్‌మిశ్రా సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆనాటి తీర్పును విభేదిస్తూ ఎస్సీలను వర్గీకరించి వారిలో వెనుకపడ్డ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందనే విషయాన్ని తేల్చిచెప్పింది. సమాజంలో సామాజికంగా విద్యావిషయకంగా అత్యంత వెనుకబడ్డ కులాలకు చెందిన వారిని అభివృద్ధి చెందేవిధంగా, ఈ కులాల వారు సమాజంలో సమానస్థాయికి చేరుకునేందుకు భారత రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన విషయం అందరికీ విదితమే. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయినా ఈ వర్గాల ప్రజలు నేటికి కూడా అసమానతలు ఎదుర్కొంటున్నారు. ఆర్టికల్ 34!(2)లో ఉన్న ఎస్సీకులాలన్నింటికి సమానంగా రిజర్వేషన్ వర్తిస్తుంది. కాబట్టి కొన్నికులాలకు ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన వాటిని విస్మరించడం తగదు. తరతరాలుగా ఆ వెనుకబడిన కులాలు ఇలానే వెనుకబాటుతనంతోనే మిగిలిపోవాలా అనే పరిస్థితి ఏర్పడింది. ఈ రిజర్వేషన్ ఫలాలు అందని కులాల వారు నేటికీ నిరుపేదలుగానే ఉన్నారు. రిజర్వేషన్ ఫలాలు నేటికీ కూడా కింది స్థాయి వరకు చేరడం లేదు. ఎస్సీలలోని కొన్ని సంపన్న శ్రేణి కులాలు మొత్తం రిజర్వేషన్లను తామే అనుభవిస్తుండడం వల్ల ఇది తప్పకుండా సామాజిక అసమానతలకు దారితీస్తున్న విషయాన్ని అనేక నివేదికలు తెలియచేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని అధికరణలు 14,15,16,338,341,342,342ఎలు ఎంతో ప్రాధాన్యత కలిగినవి. రిజర్వేషన్ల లక్ష్యం అసమానతలు తొలగించడమే. అలాంటిది కల్పించిన రిజర్వేషన్లలోనే అసమానతలు ఏర్పడడం అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం. ఆకలితో ఉన్న ప్రతి మనిషికి అన్నం పెట్టాల్సిందే అన్నది రాజ్యాంగ అంతిమ లక్ష్యం. కావున ఏకజాతి వారమన్న నెపంతో బలవంతంగా సంపన్న శ్రేణి వారు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు పొందడం సరికాదని ఈ సమస్యపై రాజ్యాంగ రక్షకులుగా ఉన్న సుప్రీంకోర్టు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ అసమానతలను తొలగించి అందరికళ్లు తుడవాలి. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 నుండి 2004 సంవత్సరం వరకు అమలు జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల ఎస్సీలలో ఉన్నకొన్ని కులాలతోపోల్చితే మిగిలిన 57 ఉపకులాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురైన విషయాన్ని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాల జనాభా 63,60,158 లక్షలు ఉన్నారు. ఇందులో ఇతర కులాల వారు కూడా ఉన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014-15 నుండి 2020-21 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీకార్పొరేషన్ రుణాలు పొందిన శాతాన్ని గమనిస్తే 34 శాతం జనాభా కలిగిన ఎస్సీ ఉపకులాలు కేవలం 7.4 శాతం రుణాలను మాత్రమే పొందారు. ఎస్సీకులాలలో ఉన్న కొన్ని నిర్దిష్ట కులాలవారు మాత్రమే అధికంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నట్లు అనేక నివేదికలు చెబుతున్నాయి. అస్పృశ్యత వెనుకబాటుతనాల నుండి బయటపడిన కులాలవారు ఇంకా రిజర్వేషన్లు పొందుతున్నారు. మరి మిగిలిన కులాల వారికి రిజర్వేషన్లు ఎలా చేరేది? కులం,వృత్తి, దారిద్ర్యం ఇవన్నీ ఒకదానితో మరొకటి ముడి వేసుకుని ఉన్నవి. రిజర్వేషన్లు అందరికీ చెందాలి. సంఖ్యాపరంగా జీవన స్థితిగతుల ఆధారంగా కులాలను వర్గీకరించాలని అప్పుడే అట్టడుగు కులాలకు న్యాయం జరుగుతుంది. ఆర్టికల్ 16(న), ఆర్టికల్ 342ఎ ప్రకారం వెనుకబడ్డ వర్గాలను ఎబిసిడి వర్గాలుగా విభజించినప్పుడు ఎస్సీ,ఎస్టీలకు మరో పద్ధతి అనుసరించడం సమ్మతికాదని, నిరాదరణకు గురైన వర్గాలను గుర్తించి వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొని అసమానతలు తొలగించే క్షేత్రస్థాయి బాధ్యత ప్రభుత్వానిదే అని, ఇందుకోసం 'పంపిణీ-న్యాయ విధానం' ద్వారా వర్గీకరణ చేయాలని, రిజర్వేషన్ శాతంలోనే కొంత కేటాయించి సమన్యాయం చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని, జాబితాలోని మిగిలిన కులాలకు అన్యాయం జరగకుండా ఎస్సీలవర్గీకరణ జరపవచ్చని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న రాజకీయ సమీకరణాలు దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 341కు క్లాజ్ 3ను చేర్చుతూ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రానికే పరిమితం చేస్తూ అమలు చేస్తామని హామీనివ్వడాన్ని కూడా గమనించాలి. ఒకవైపు సుప్రీంకోర్టుతీర్పు, మరోవైపు కేంద్ర ప్రభుత్వ ప్రకటనను గమనించాల్సిన అవసరం ఉంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్‌లో బిల్లుపెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసే క్రమంలో ఈరాష్ట్రంలో 22లక్షల జనాభా కలిగిన అత్యంత వెనుకబడిన ఎస్సీ 57ఉపకులాలను దృష్టిలో పెట్టుకుని, అవసరమైతే నిపుణుల కమిటీ వేసి పూర్తి విచారణ జరిపి పైన వివరణలో తెలిపిన విధంగా అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలి. ఈరాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎస్సీలలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ●

# ప్రజా చైతన్యంతోనే అవినీతికి అంతం

అంబీరు శ్రీకాంత్

జట్స్పీడు రైలు, ఐదొందల మైళ్లు, అవినీతి వేగం ముందు అదెంత! అని ఒక కవి అన్నది మన కండ్ల ముందు జరుగుతున్న వాస్తవమే. చేతులు తడపనిదే ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో పనయ్యే పరిస్థితులు లేవు. కరోనా మహమ్మారి వ్యాధిని మించి అవినీతి అనే వ్యాధి విశ్వవ్యాప్తమైందని చెప్పొచ్చు. ఇక సామాన్యుడు స్వతహాగా వెళ్లే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు అయ్యే పరిస్థితులు దరిదాపుల్లో అసలే లేవు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ సంస్థ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో 75 శాతం ప్రజానీకం డబ్బులు చెల్లించే తమ పనులు చేయించుకుంటున్నారు. మన రాష్ట్రంలో అయితే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రతీ రోజు అవినీతి అధికారులు, సిబ్బంది ఎసిబికి పట్టుబడటం షరా మామూలు అయిపోయింది. పతాక శీర్షికల్లో ఇందుకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ కొందరు అధికారులు లంచాలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో అయితే ప్రతీ చిన్న పనికి మామూళ్లు ముట్టచెప్పాల్సిందే. లేదంటే ఆ పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం



ఖాయం అనేది బహిరంగ సత్యం. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు అవినీతికి పట్టుబడటం చాలా కాలం నుంచి జరుగుతున్నది. కానీ దేశ భవిష్యత్తును మార్చే విద్యార్థులను తయారు చేసే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు టీచర్లు అవినీతికి పాల్పడుతూ ఎసిబికి పట్టుబడటం ఇటీవల సంచలనమైంది. తెలంగాణలోని జనగామజిల్లాలో ఒక పాఠశాలలో పిజిటి టీచర్ అదే స్కూల్‌లో పనిచేస్తున్న స్వీపర్ నుంచి రూ.18వేలు లంచం తీసుకోవడం కలకలం రేపింది. ఉపాధ్యాయ వృత్తిలో అవినీతికి అసలు తావులేదని ఇన్నాళ్లు టీచర్లు చెప్పిన మాటలు ఈ ఘటనతో నీటిమూటలయ్యాయి. దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఇప్పటికే పలు సంస్థలు కృషిచేస్తున్నాయి. అయినప్పటికీ ప్రజలకు సంపూర్ణస్థాయిలో అవినీతి నిరోధకశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. టోల్‌ఫ్రీ నెంబర్ గురించి జనాలలో విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి. ఫలితంగా ఆటోమెటిక్‌గా అధికారుల్లో జవాబుదారీతనం వచ్చి అవినీతి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. లంచం తీసుకోవడంతోపాటు ఇవ్వడం కూడా నేరమేనన్న భావన ప్రజల్లో ప్రబలంగా రావాలి. ప్రజా చైతన్యంతోనే అవినీతి అంతం సాధ్యమవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిపాలనలో ఏదీ జవాబుదారీతనం?

డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి

ప్రజాపరిపాలన సమర్థవంతంగా, సార్థకంగా, ఆకాంక్షలు, డిమాండ్లు సాధించే కోణంలో ప్రజలకు దగ్గరగా చేయవలసి ఉంటుంది. అలాంటి పరిపాలనని సుపరిపాలన అని అంటారు. రాజనీతివేత్తల నిర్వచనం ప్రకారం ఉన్న వ్యవస్థ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అన్ని రంగాలలోనూ అత్యున్నత స్థాయికి చేరుకునే క్రమాన్ని సుపరిపాలన లేదా రాజనీతిజ్ఞుల ఆలోచనకు ప్రతిరూపం అని పరిపాలన విశ్లేషకులు అభిప్రాయపడుతుంటారు. అధికారానికి వచ్చిన ప్రతి పార్టీ కూడా మెరుగైన పరిపాలన అందిస్తానని, రైతే రాజు అని, తాము కేవలం ప్రజాసంపదకు కాపలా ఉండి ప్రజలను ప్రభువులు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారానికి వచ్చిన సందర్భాలు అనేకం. అయితే ప్రజలకు వ్యతిరేకంగా చేసిన పరిపాలనను ఎదుర్కొని పోరాడి ఆ పాలకులను మట్టికరిపించిన అనుభవాలు కూడా భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా కొన్నింటిని చూడవచ్చు. కనుక ఏ పార్టీ కూడా ప్రజల ఆకాంక్షలు డిమాండ్ల కనుసన్నల్లోనే పనిచేయాలి. కానీ ఆధిపత్యం అహంకారం, నిరంకుశత్వం పునాదిగా పని చేయడానికి సిద్ధపడితే ప్రజల చేతిలో పరాభావం, శిక్ష తప్పదు అని గ్రహించడం శ్రేయస్కరం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యం. నేడు కాకపోయినా రేపైనా ప్రజలు తమ హక్కులను గుర్తిస్తారు. అవసరమైన పోరాటాలు చేస్తారు అనేదే ప్రజల విశ్వాసానికి ప్రాతిపదిక. తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన కోణంలో పనిచేసి సకల జనుల సహకారంతో రాష్ట్రాన్ని సాధించిన టిఆర్‌ఎస్ పార్టీ ప్రజలు వివిధ సందర్భాల్లో తెలంగాణ సెంటిమెంట్‌పైన ఇచ్చిన ఆదరాభిమానాలు మద్దతును సాకుగా తీసుకొని జాతీయస్థాయి రాజకీయాలను నడపడానికి గత రెండు,మూడు మాసాలుగా భారత రాష్ట్ర సమితి పేరుతో కార్యకలాపాలు కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాలు అందరికి తెలిసినవే. ఏ పార్టీ నాయకత్వంలో ఉన్నా ఎగరాల్సినది జాతీయ జెండానే కదా! టిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రైతు ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రకటనలో దేశానికి ప్రధానిగా రైతు నాయకుడు ఉంటారా? అని సందేహం రాకమానదు. ఇక దేశ పరిపాలనకు సంబంధించిన అనేక అంశాలపైన పాలసీలు ఏర్పాటు చేస్తామని ఎజెండా రూపకల్పన చేసి మరింత మెరుగైన పరిపాలన అందిస్తామని చేసిన సూచన కూడా సందేహాస్పదమే. ఎందుకంటే దేశంలో 300కుపైగా ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైనటువంటి ప్రైవేటీకరణ ఇటీవల కాలంలో సుమారుగా 90శాతం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరమైనట్లు అనేక మంది మేధావులు చేస్తున్న ప్రకటనలను పరిశీలిస్తే రాబోయే బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉన్నదా? ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ఖాయిలాపడినటువంటి అనేక పరిశ్రమలను తిరిగి తెరవకపోగా ప్రభుత్వరంగంలో పరిశ్రమలు స్థాపించిన దాఖలా అసలే లేదు. ప్రైవేట్ రంగంలో ఐటి పరిశ్రమలను మాత్రమే ప్రోత్సహిస్తూ ప్రభుత్వరంగాన్ని నిర్లక్ష్యం చేసిన విషయం అందరికి తెలిసిందే. కేవలం ఐటి పరిశ్రమలను మాత్రమే నమ్ముకుంటే వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు సంబంధించిన అనుబంధ ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలు కనుక ప్రభుత్వరంగంలో నిర్మించకపోతే ఉపాధిని కోల్పోతాం. ఉత్పత్తులు సరిపోవు. అవసరాల కోసం దిగుమతిపైన ఆధారపడవలసి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అధికారానికి వచ్చేనాటికి పదివేల కోట్ల ఆదాయం కలిగినటువంటి మద్యం దుకాణాలు అబ్కారిశాఖ ఎనిమిది సంవత్సరాల అనంతరం 30వేల కోట్లకు ఆదాయం చేరుకున్నదే కానీ అంతకుమించిన అనర్థాలు, అత్యాచారాలు, హత్యలు, హింసదోపిడీ, ఆత్మహత్యలు చిన్నాభిన్నమైన కుటుంబాలను చూసినప్పుడు మద్యం వల్ల ఎన్ని కుటుంబాలు విచ్ఛిన్నమైనవో ఆలోచిస్తే తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం ఎవరికి మేలు చేసిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 49శాతంగా ఉన్నటువంటి కేంద్ర వాటాను అమ్మివేయడానికి వేలం పాడుతున్న సందర్భంలో ప్రతిపక్షాల నిరసన కంటి తుడుపు మాత్రమే కావడంతో ప్రైవేటీకరణ ప్రక్రియ దేశంలో వేగవంతమై ప్రజలు నష్టపోతున్న విషయం తెలిసినదే. ఇలాంటి ఆగ డాలకు అడ్డుకట్టవేయాలంటే రాబోయే ప్రభుత్వాలు ప్రైవేటీకరణను వ్యతిరేకించే ప్రభుత్వాలు కావాలి. పరిపాలన అంటే కేవలం పెన్షన్లు, ఆడపిల్ల పెళ్లిలకు సహాయం, ఇతర చిన్నాచితక సంక్షేమ పథకాల పేరుతో ప్రజల హక్కులను కొల్లగొట్టి వృత్తుల వారీగా భవనాలు నిర్మించి వృత్తి పనులకు సంబంధించిన పరికరాలు విద్యుత్‌ను ఉచితంగా అందించి ఆ వర్గాలను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినవే తప్ప ప్రజల సమైక్యత కోసం పని చేసిన దాఖలా చాలాతక్కువ. నిరుద్యోగం, పేదరికం, ఆత్మహత్యలు, ఆకలిచావులు వంటి అంశాలపైన సమగ్రమైనటువంటి చర్యలతో నివారించి ఉత్పత్తులను గణనీయంగా పెంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి రాష్ట్రంలోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం చూపిన ఉదాసీన వైఖరితో దేశవ్యాప్తంగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సిద్ధపడుతుందా? ఏటా కోటి ఉద్యోగాలు ఇవ్వడా నికి కేంద్రం హామీఇచ్చి అమలు చేయక తప్పించుకున్న విషయం తెలిసిందే. అలాగేరాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనల మేరకే ఒక లక్ష 91వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెప్పినప్పటికీ గత ఎనిమిది సంవత్సరాలలో పోలీసు ఉద్యోగాలు మినహాయిస్తే ఇతర ఉద్యోగాలు ఇవ్వలేదనే విమర్శ ప్రధానంగా ఉన్నది. రాష్ట్రంలో సుమారుగా నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లుగా వివిధ నివేదికలు తెలుపుతుంటే కేంద్రప్రభుత్వం కూడా లక్షాయాభైవేల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్రంతో పోటీపడుతున్నట్లుగా గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని అప్పుల నుండి విముక్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా సాధ్యం చేస్తుంది? రాష్ట్రంలో నిర్మించినటువంటి ప్రాజెక్టులు, కార్యాలయాల భవనాలు, రోడ్లు తదితర నిర్మాణాలలో ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులోనే 70వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శలు వస్తున్న సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న అన్ని కార్యక్రమాలలో కూడా ప్రభుత్వం కోటానుకోట్ల అవినీతికి పాల్పడిందనే విమర్శలు వస్తున్నాయి. రైతుబంధు విషయంలో భూస్వాములకు వర్తింపచేయడం, దళితబంధు అమలు విషయంలో నిబంధనలు లేకపోవడం వలన కోటాను కోట్ల రూపాయలు ఈ పథకాల కింద సంపన్నుల ఖాతాలోకి చేరుతుంటే ఆ పథకాలు ఏరకంగా పేదవర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయో అర్థం చేసుకోలేని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పూనుకోనున్నట్లు ప్రకటించిన వేళ భారతదేశపు అప్పు లక్షాయాభైవేల కోట్ల నుండి మూడు లక్షల కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో బిఆర్‌ఎస్‌తోసహా ఏ రాజకీయ పార్టీ అయినా కేంద్రంలోపోటీ పడడానికి సిద్ధపడితే స్పష్టమైన హామీ ఇచ్చి ఆచరిస్తేనే ఆ పార్టీలను ప్రజలు ఆదరిస్తారు. లేకుంటే నిరాకరిస్తారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## మహారుద్రయాగంలో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు

గురజాల, డిసెంబరు 15 ప్రభాతవార్త: మండలంలోని దైదలో గురువారం పరబ్రహ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నిర్వహించిన కరోనా నివారణ మహారుద్రయాగంలో రాష్ట్ర మున్సిపల్ మంత్రి



ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈయనకు యాగకర్త కాశీవిశ్వనాథస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. యాగ క్రతువు ముగియగానే మంత్రి దైద బిలంలో వేంచేసియున్న శ్రీఅమరలింగేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్నారు. ఇటువంటి యాగాలు నిర్వహించడం ఆనందనీయమని మంత్రి ఆదిమూలపు అన్నారు. మంత్రి వెంట ప్రజాప్రతినిధులు, అదికారులు ఉన్నారు.

# విజయవాడ వార్త





# యువజనభరితం!

## నైపుణ్యం, శక్తి సామర్థ్యాల నిగారింపు...

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు15, ప్రభాతవార్త: భవిష్యత్ దిక్సూచీ...యువత.. విభిన్న ప్రతిభాపాటవాల మేళవింపు... యువత.. నేటితరం విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ఆట పాటలు, ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత, తోటివారికి సేవ చేయాలనే తలంపు, రేపటి ఆకాంక్షగా నిలిచేది యువత మాత్రమే. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా యువజన సంబరం గురువారం ప్రారంభమైంది. ఈ యువజన ఉత్సవాల్లో ఆట పాటల మధ్య విద్యార్థులు తమలో దాగిఉన్న కళలను వెలికి తీస్తునా న్నరు. పాఠ్యపుస్తకాల పురుగులుగా ఉన్న

### వర్సిటీలో యువజనోత్సవాలు ప్రారంభం

విద్యార్థులు మూడు రోజుల పాటు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా తమలోని సృజనను ప్రదర్శించే వేదికగా






యువజనోత్సవాలు ఉన్నాయి. శాస్త్రీయ సంగీతం, హిందూస్తానీ, కర్ణాటక, ఇండియన్ గ్రూప్ సాంగ్, శాస్త్రీయ నాట్యం, డ్రామా, మైమ్, క్రాఫ్ట్స్, అంత్యాక్షరి వంటి విభాగాల్లో విద్యార్థుల ప్రదర్శన ఉన్నతంగా ఉన్నాయి. వారిలో ఉన్న కళలు, నైపుణ్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

**యూనివర్సిటీ జాతి రత్నాలు : వీసి రాజశేఖర్**

యువత కోసం మూడు రోజులు నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో విద్యార్థులు తమలోని కళాత్మక ప్రతిభను వెలికి తీయాలని ఏఎన్‌యు వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ పిలుపునిచ్చారు. యువతీ యువకుల్లో ఉన్న సృజనాత్మక కళను ప్రదర్శన రూపంలో



చూపాలన్నారు. యూనివర్సిటీ జాతిరత్నాలుగా విద్యార్థులు చేసే సందడి ఊహించలేనిదన్నారు. రాబోయే కాలంలో మీలో నుంచి ఎన్టీఆర్, ప్రభాస్, రష్మిక మంధాన, సిద్ శ్రీరామ్‌లు రావాలన్నారు. ఉన్నతమైన స్థాయికి ఎదిగేలా ప్రదర్శనలను చూపాలన్నారు.



కన్నులపండుగ వాతావరణంలో జరుగుతున్న యువజనోత్సవాలలో పాల్గొని భవిష్యత్ విజేతలుగా, నవ భారత నిర్మాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సంతోషంతో, ఆనందంగా యువజనోత్సవాలను నిలపాలని కోరారు. రెక్టార్ వరప్రసాదమూర్తి,రిజి స్ట్రార్ ఆచార్య కరుణలు మాట్లాడుతూ విద్యార్థులకు యువజనోత్సవాల్లో పాల్గొనటం ఒక సువర్ణ అవకాశంగా భావించి రాణించాలన్నారు. యువజనోత్సవాల కోఆర్డినేటర్, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత మాట్లాడుతూ అట్టహాసంగా ప్రారంభమైన ఈ యువజనోత్సవాలలో 40 కళాశాలల నుంచి 600మంది విద్యార్థులు ఆయా విభాగాల్లో



పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ గంగాధరరావు, స్వరూపరాణి, సిద్దయ్య, ప్రమీళారాణి, యువజనోత్సవాల కమిటీ కన్వీనర్లు ఆచార్య మధుబాబు, డా॥ నాగరాజు, చెన్నారెడ్డి, సోమశేఖర్, నాగరాజు, ఉదయకుమార్, వెంకటరత్నమ్మ, కిరణ్మయి, సంధ్యాకోలే, కృష్ణారావు, సరస్వతీ రాజు అయ్యర్, రవిశంకర్ రెడ్డి, యువజనోత్సవాల అధనపు కోఆర్డినేటర్ నాగకిషోర్, ఆయా కమిటీల సభ్యులు డా॥ ముక్కంటి, డా॥ వసంతరావు, టి.సందీప్, మంజూష, శ్యాంసన్, రాజ్‌కుమార్, కోటి యాదవ్, వికాస అధ్యక్ష్య, కార్యదర్శులు టి.అనీల్‌కుమార్, కావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యరూపం దాల్చని అమరావతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు

### --లోక్‌సభలో గుంటూరు ఎంపీ గల్లా

గుంటూరు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : అమరావతి రాజధానిలో స్మార్ట్ సిటీల ప్రాజెక్టులు కార్యరూపం దాల్చకపోవడం చేత ఆ ప్రాంతాభివృద్ధి పడకేసిందని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ పేర్కొన్నారు.గురువారం లోక్‌సభ ప్రశో న్తత్తరాల సమయంలో రాజధాని అమరావతిని ప్రస్తావిస్తూ కేంద్ర అమరావతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల నిర్మాణంపై సమాధానం చెప్పాలని అడిగారు.ఏపికి ఏకైక రాజధానిగా అమరావతినే ప్రకటించాలన్నారు.మాస్టర్ ప్లాన్‌ను సిద్దం చేయడంతోపాటు నగరాభివృద్ధి ప్రాజెక్టులు కూడా చేపట్టడం జరిగిందన్నారు.వివిధ ప్రాజెక్టుల పనులు 2019వరకు బాగానే సాగాయి



కానీ,ఆ తర్వాత పనులను మంత్రిత్వ శాఖ ఆపేసిందన్నారు.20ప్రాజెక్టుల కింద ఏపిలో అమరావతికి స్మార్ట్ సిటీ మిషన్ కింద రూ.2వేల కోట్లు విడుదల చేశారన్నారు.కానీ ఇప్పటివరకు ఒక్క పని కూడా పూర్తికాలేదని ఆవేదన వ్యక్తంచేశారు.పనుల జాప్యం వెనుకున్న కారణాలు ఏమిటి,ప్రభుత్వం ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తుందో నని ప్రశ్నించారు.అ ందుకు స్పందించిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమం త్రి హారిదీప్ సింగ్ పూరి సభలో సమాధానమిస్తూ కేంద్రం వివిధ ప్రాజెక్టుల క్రింద కేంద్రం రూ.488కోట్లు విడుదల చేయగా పూర్తిమోత్తం ఖర్చు పెట్టిందన్నారు.రాష్ట్రం కూడా రూ.488 కోట్లు విడుదల చేయగా రూ.290కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు.విడుదల చేసిన మొత్తంలో80శాతం ఖర్చు అయ్యిందని సమాధానం ఇస్తూ తన మంత్రిత్వ శాఖ అధికారులతో సంప్రదించి లిఖితపూర్వకంగా పూర్తిస్థాయిలో మరిన్ని వివరాలు తెలుపుతానని జయదేవ్ అడిగిన ప్రశ్నకు సభలో వివరాలు వెల్లడించారు.

**--నత్తనడకన తెనాలి-గుంటూరు రైల్వే విద్యుద్దీకరణ పనులు**

గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ రైల్వే అభివృద్ధి పనుల గురించి పార్లమెంట్లో ప్రస్తావించారు.18నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో మూడేళ్ళక్రితం చేపట్టిన తెనాలి-గుంటూరు విద్యుద్దీకరణ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయన్నారు.ఈ ప్రాజెక్టు అమల్లో వేగం ఆందోళన కలిగిస్తుంది దీనివల్ల సమయం,ఖర్చు రెండూ అధికమయ్యే అవకాశం ఉందన్నారు.ఈ రైల్వే లైను కేవలం 24.5కిలోమీటర్లు మాత్రమే ఉంది దీనికి అవసరమైన అన్ని అనుమతులు లభించాయన్నారు.పనులు వేగవంతం చేయడంతోపాటు కొత్త గుంటూరు స్టేషన్ వరకు పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు.వడ్లమూడి చేరుకోవడానికి ప్రస్తుతం ప్రజలకు రోడ్డు సౌకర్యం మాత్రమే ఉంది,రైల్వేకు సొంత భూములున్న సుద్దపల్లి సమీపంలో హాల్ట్ ఏర్పాటుచేస్తే ప్రయాణీకులకు,భవిష్యత్‌లో రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నేను రైల్వే మంత్రిని అభ్యర్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు పెద్ద స్కాం

### జనసేన జెఏసి ఛైర్మన్ నాదెండ్ల

తెనాలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : జనసేన పార్టీ కౌలు రైతులకు అండగా ఉంటుందని, ఈ నెల 18వ తేదీన సత్తెనపల్లిలో కౌలు రైతుల సభ జరుగుతుందని, కౌలు రైతులకు బాసటగా తమ పార్టీ అండగా ఉంటుందని ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్, జనసేన పార్టీ జె.ఎ.సి. ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 3వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని,ప్రభుత్వం వారికి సహాయం చేయటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు పెద్ద స్కామ్‌తో కూడుకున్నవని, వారికి నిచ్చిన కొద్దిమందికి మాత్రమే సహాయం అందించటం తప్ప చేసింది ఏమిలేదన్నారు. ఇ.కె.వై.సి. నమోదు చేయించుకోవడం చాలమందికి

**ఈనెల 18న సత్తెనపల్లిలో కౌలు రైతుల సభ**



తెలియదని, దీనిని వంక చూపి వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. కౌలు రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు. లక్ష రూపాయల చొప్పున సాయం అందించేందుకు పవన్ కళ్యాన్ నిర్ణయించారన్నారు. సత్తెనపల్లిలో ఆయన దీనిపై పూర్తి స్థాయి స్పష్టతతో మాట్లాడతారని మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సమావేశంలో జనసేనా పార్టీ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓట్లు అడిగే హక్కు వైసిపికే ఉంది: ఎమ్మెల్యే మేకా ప్రతాప్

చనుబండ (చాట్రాయి)డిశంబరు15,ప్రభాతవార్త : పాదయాత్రలో ఇచ్చిన హామీలు 90శాతం పూర్తి చేసి ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున తిరిగి ఓటు అడిగే హక్కు అర్హత వైసిపికి ఉందని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. గడగడపకు వైస్సార్ కా ంగ్రెస్ పార్టీ పేరుతో ఇంటింటి ప్రచారం మండలంలోని చనుబండ గ్రామంలో నాలుగో రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక



పార్టీలతో సంబంధం లేకుండా పనులు జరుగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గతంలో పించను కావాలంటే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తప్పనిసరిగా ఉండేదని నేడు ఆ పరిస్దితి లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వాలీంటర్లు పించను మంజూరు చేయిస్తున్నారని చెప్పారు. చాట్రాయి మండలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఎన్ని పించన్లు ఉన్నాయి ఇప్పుడు ఎన్ని ఉన్నాయనేది బేరీజు వేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలులో ఎటువంటి రాజీ లేకుండా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. నియోజకవర్గ నాయకులు చంటినాయన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎం.పి.పి. లంకా నిర్మల, చెలికాని సత్యధర్మారావు, కారంగుల శ్రీనివాసరావు,జల్లేపల్ల పరమేశ్వరరావు, వంకెణ వేంకటేశ్వరరావు, మోరంపూడి నాగేశ్వరరావు, వాసు, మిద్దె బాలకృష్ణ, మిద్దె శివాజీ, పర్సా చెన్నారావు,చింతకుంట్ల వేంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో లంబాడాల సంక్షేమానికి కృషి: రక్షణనిధి

ఎ కొండూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త :ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం తూర్పు మాదవరం సచివాలయ పరిధిలోని ఎల్ఐజి తండా, మీటియా తండా, భానావత్ తండా గ్రామాల్లో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిది ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు, కార్యకర్తలు గురువారం



నిర్వహించిన "గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గిరిజన తండాల్ల లంబాడాలు, మహిళలు పెద్ద ఎత్తున బ్రహ్మరదం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గిరిజన లంబాడాల అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున ఆనరని, వైసిపికి గిరిజన లంబాడాలు పార్టీ ఆవిర్భావం నుండి ఆదరిస్తున్నారని, అలాగే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన లంబాడాలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. ఈ మండలంలో సుమారు 15 తండాల్లో ఫ్లోరైడ్ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ యూనిట్, కృష్ణావాటర్, ప్రత్యేక అంబులెన్స్, ఉచితంగా మందులు, డయాలసిస్ (నెఫ్రాలజిస్ట్) డాక్టర్‌ను నియమించడంతో పాటు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా రూ.10వేలు పింఛన్ అందచేసి పెద్ద ఎత్తున ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే రక్షణనిది పేర్కొన్నారు. ో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్), సర్పంచ్ కుక్కల వెంకట సీతమ్మ, వైకుంఠరావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా ఎంపిటిసి మెంబర్, మారేపోగు అనూష, మహేష్, వైసిపి సీనియర్ నాయకులు వజ్రాల బ్రహ్మానందరెడ్డి, చిమట రామకృష్ణ (రేజా), పిఏసిఎస్ ఛైర్మన్ వెలుగులేటి రామకృష్ణారావు (చిన్నయ్య దొరగారు), కేశుబాబు, తిరువూరు నియోజకవర్గ వైసిపి ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, కంభంపాడు మాజీ సర్పంచ్ ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : సమాజం కోసం ప్రాణానిన ఫణంగా పెట్టిన అసమాన,అసాధారణ త్యాగశీలి,ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు అంటూ అవగాహన సంస్థ సభ్యులు నివాళులరి ్పంచారు.సంస్థకార్యాలయంలో అమరజీవి పొటి ్టశ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ ఆంధ్రుల్ని మదరాసీలుగా పిలవటాన్ని జీరి ్ణంచుకోలేక ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టి ఆత్మార్పణ గావించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ పొట్టి శ్రీరాములును ఆంధ్రరాష్ట్రా వతరణ భగీరథులుగా, గాంధేయ సిదా ్ధంతాను సరణ మహారథులుగా చెప్పుకోవచ్చున్నారు.తన ఆత్మార్ఫణతో ఆనాటి పాలకులకు గుణపాఠం నేర్పిన మహర్షి పొట్టి శ్రీరాములు అన్నారు.

పల్నాడు జిల్లా వార్త

## తన్నీరు చలమయ్యకు 'ప్రత్తిపాటి' ఘననివాళి



చిలకలూరిపేట, డిసెంబర్15, ప్రభాతవార్త: పసుమర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు తన్నీరు చలమయ్య మృతిచెందారు. కాగా గురువారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటిపుల్లారావు గురువారం పసుమర్రు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి చలమయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పసుమర్రు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పి ంచారు.

## పొత్తూరి హనుమాయమ్మ మృతికి సంతాపం

చిలకలూరిపేట, డిసెంబర్15, ప్రభాతవార్త: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పొత్తూరి హనుమంతురావు తల్లి హనుమాయమ్మ మృతి చెందారు. కాగా గురువారం



మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు 20వ వార్డులోని హనుమంతరావు నివాసానికి వెళ్లి హనుమాయమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, 20వ వార్డు పార్టీ అధ్యక్షుడు మద్ది శివశంకర గుప్తా, మైనారిటి నాయకులు జమాల్‌భాష, వార్డు ప్రధాన కార్యదర్శి సుభాని, పార్టీ నాయకులు రాచుమల్లు బదరీనారాయణ మూర్తి, చేవూరి కృష్ణమూర్తి, రాచుమల్లు సూర్యారావు, షేక్ రసూల్, తదితర నాయకులు పాల్గొని హనుమాయమ్మకు నివాళులు అర్పించారు.

## ఢిల్లీకి తెలుగురైతు నేతల పయనం



చిలకలూరిపేట, డిసెం బర్15 ,ప్రభాత వార్త: నియోజకవర్గానికి చెందిన తెలుగురైతు అధ్యక్షుడు గుర్రం నాగపూర్ణచంద్రరావు, ఆర్టికల్ రాష్ట్ర మాజీ సభ్యులు పోపూరి శివరామకృష్ణ, రైతు నాయకుడు ఇంటూరి శేషగిరి, పోపూరి నాగచౌదరి గురువారం విజయవాడ నుండి అమరావతి రాజధాని రైతులు, రైతుకూలీలతో పాటు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. గురువారం దేశ రాజధాని ఢిల్లీకి రాష్ట్రం నుండి 1884 మంది రైతులు, రైతు కూలీలు ప్రత్యేక రైలులో ఆరోజు మధ్యాహ్నం బయలుదేరి వెళ్లారు.

## మృతుల కుటుంబాలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థికసాయం



చిలకలూరిపేట, డిసెంబర్15, ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో మాజీ కౌన్సిలర్ సుల్తాన్‌మియా అల్లుడు బడేహజరత్ గురువారం మరణించారు. కాగాఆయన భౌతిక కాయాన్ని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మరో వీధిలో మరణించిన ఆదంభౌతికకాయాన్ని సందర్శించి జాన్‌సైదా నివాళులర్పించారు. అనంతరం మరణించిన ఇరువురికి మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ10వేల వంతున రూ 20వేలు ఆర్థిక సహాయాన్ని జాన్‌సైదా అందచేశారు. మృతిచెందిన వారికి నివాళులు అర్పించిన వారిలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, షేక్ కరిముల్లా, షేక్ మోహిద్దీన్, జమ్మలమడక ఆదిబాబు తదితరులు ఉన్నారు.

## పట్టణంలో 'అమరజీవి'కి ఘననివాళి

చిలకలూరిపేట, డిసెంబర్15, ప్రభాతవార్త: పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో, ప్రభుత్వ కార్యాలయాలలోనూ అమరజీవి పొట్టి శ్రీరాములుకు గురువారంనివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకొరకు ప్రాణత్యాగం చేసిన అమరజీవిని స్మరించుకొని ఆయన కాంస్య విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్‌లో గల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి







నివాళులుఅర్పించారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగనిరతి వల్లనే ఆంధ్రప్రదేశ్ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఎర్పడిందన్నారు. పొట్టి శ్రీరాములు ఒక వ్యక్తి కాదని, వ్యవస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, కోశాధికారి పొత్తూరి బ్రహ్మానందం, ఛీఫ్ ఆర్గనైజర్ మురికిపూడి ప్రసాద్, గుర్రం సాంబశివరావు, నాగమల్లేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, అయితా శ్రీనివాసరావు, సుబ్బారావు గుప్తా, ఆలపాటి కాలేష, చిలకల రామలింగేశ్వరరావు, ఆడిటర్ అయితా ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా కళ్యాణమండపంలో పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు కళ్యాణ మండపం కార్యదర్శి పొట్టి శ్రీరాములు, ఆవోపా అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రావు, కార్యదర్శి సతీష్, కోశాధికారి రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షుడు కెవియస్ కృష్ణుడు, కోట ప్రతాప్, బి చెంచుపున్నయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదని అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జి సుజాత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె సుధ, ఉపాధ్యాయులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొటు శ్రీనివాసరావు, ఏ నీలిమ, టి కుమారి పాఠశాల విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

## 'పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి'

యడ్లపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని శాఖ గ్రంధాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయంలో



ముఖ్యఅతిధులుగా విశ్రాంత ఎండోమెంట్ కమీషనర్ పోపూరి గంగయ్యచౌదరి, దేసు సురేష్ మాస్టర్ ప్రసంగిస్తూ ఎన్నో త్యాగాలు చేసి అంధ్ర రాష్ట్రము వచ్చే వరకు నిరాహారదీక్ష చేసి సాధించిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. పొట్టి శ్రీరాములులాగా విద్యార్థులు గుణ సంపన్నులు కావాలని అన్నారు. తొలుత పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి ఫార్మశీలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏపి సోర్స్ కంపెనీ ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. చెన్నై కేంద్రంగా సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రతినిధులు తెలిపారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగాలను అందుకునేందుకు విద్యార్థులు ముందుండాలన్నారు. ఫార్మసీ రంగంలో ఎప్పటికప్పుడు విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. మెడికల్ కోడింగ్ ఉద్యోగాలు యువతకు లాభదాయకంగా ఉంటాయని తెలియజేశారు. వివిధ కళాశాలల నుండి 116 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని, 46 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తామని అట్లూరి శాంతి తెలియజేశారు.

## అధికారపార్టీ అవినీతి, దౌర్జన్యాలపై పోరాటానికి సిద్ధం కావాలి : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట, డిసెంబర్15, ప్రభాతవార్త: అధికారపార్టీ అరాచకాలు, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలపైన ప్రతి గడప తొక్కాలని, ప్రజలలో చైతన్యం తీసుకురావాలనిమాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు టిడిపి శ్రేణులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, రియల్‌టైం స్ట్రేటజీ (ఆర్‌టియస్) జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తొలుత అమరజీవి పొట్టిశ్రీరాములు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధంతుల సందర్భంగా వారివురిచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినది మొదలు ఈ రాష్ట్రంలో జరుగుచున్న విధ్వంసం, అక్రమాలు, అరాచకాలు, అక్రమకేసులు, ధరల పెరుగుదలపై ప్రజలలో చైతన్యం తీసుకురావటానికి ఇదేంఖర్మ మన రాష్ట్రానికి పేరుతో జరుగుతున్న కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటి గడప తొక్కాలని పిలుపు నిచ్చారు. ప్రజల బాధలను, సమస్యలను తెలుసుకొని పార్టీ ఇచ్చిన





అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి . టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న పత్తిపాటి

కరపత్రాలపై వాటిని పూరించి ప్రజల ద్వారా పార్టీ ఇచ్చిన నెంబర్‌కు మిస్స్‌డ్‌కాల్ కూడా ఇప్పించి అధికారపార్టీ వైఫల్యాలను కూడా ఎండగట్టాలని కార్యకర్తలకు వివరించారు. అనంతరం ఆర్‌టియస్ పై ఐటిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మారెళ్ల అప్పారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో పార్టీకి చెందినరాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయిలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

## మహోన్నతుడు పొట్టి శ్రీరాములు: కలెక్టర్, ఎమ్మెల్యే



నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు మహోన్నత వ్యక్తి అని అటువంటి మహనీయుని జాతిలో జన్మించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శివునిబొమ్మ సెంటర్‌లో సభా కార్యక్రమం నిర్వహించారు. సభలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు, అధికారులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాగాంధీతో కలిసి రెండు దశాబ్దాలు ఆయన పోరాటంలో పాల్గొన్నట్లు తెలిపారు. అహింసా సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించారని తెలిపారు. సంతగుడిపాడులో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఆటోనగర్, కోటప్పకొండ రోడ్డు అభివృద్ధి, గ్రామాలలో, పట్టణంలో నిరంతరాయంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## బసికాపురంలో రూ.కోటిన్నర వ్యయంతో ప్రార్థనా మందిరం



నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని బసికాపురం గ్రామంలో రూ.కోటిన్నర వ్యయంతో నిర్మించే ప్రార్ధనా మందిరానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూమిపూజ అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలోనే కాక పల్నాడు జిల్లాలోనూ బసికాపురం గ్రామం ప్రత్యేకమైందని వారు తెలిపారు. గ్రామం మొత్తం ఒకే మాటపై ఒకే బాటలో దశాబ్దాలుగా నడవటం విశేషమన్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా గ్రామం మొత్తం ఏకతాటిపై ఉండటం గొప్ప విషయమని వారు తెలియజేశారు. ఇటువంటి గ్రామం దినదినాభివృద్ధి చెందేందుకు పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా ఎల్లప్పుడు అండగా నిలుస్తామని వారు తెలియజేశారు. జగనన్న కాలనీలో 18 సెంట్లలో చర్చి నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో ఈ గ్రామం మొత్తం ప్రతి ఆదివారం ప్రార్ధనల కొరకు రోడ్డు దాటి వెళ్ళాల్సి వచ్చేదన్నారు. చిలకలూరిపేట నుండి నకరికల్లు వరకు ఫోర్ లైన్ కావడంతో ట్రాఫిక్ అధికంగా ఉంటుందన్నారు. మహిళలు, చిన్నారులు ప్రార్థనల కొరకు వెళ్ళే సమయంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోనే చర్చి నిర్మాణం జరుపుకోవడం జరుగుతుందన్నారు. గ్రామం మొత్తం గతంలో కాంగ్రెస్‌పార్టీకి, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిలు తెలియజేశారు. తొలుత వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని సత్తెనపల్లిరోడ్డులో ఉన్న క్రీడా స్టేడియంలో అంతర్‌జిల్లా అండర్-17 బాల బాలికల క్రికెట్ పోటీలను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా స్థాయిలో అండర్-17 బాల బాలికల క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. పలనాడు జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేటలో ఇటువంటి పోటీలను భవిష్యత్తులోనూ ఎక్కువ సంఖ్యలో నిర్వహిస్తామన్నారు. క్రీడా పోటీలకు వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ ప్రోత్సహం అందిస్తామని తెలియజేశారు. చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమనేది ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. క్రీడలను విస్మరించవద్దన్నారు. చదువులో



రాణించేందుకు క్రీడలు కూడా ఒక విధంగా దోహదపడతాయన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరమన్నారు. క్రీడలతో ఉపాధి పొందవచ్చన్నారు. ఉద్యోగాలలోనూ క్రీడలకు సంబంధించి రిజర్వేషన్లు అందుకోవచ్చని పేర్కొన్నారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. తొలుత కొద్దిసేపు బ్యాటింగ్ చేసి ఆయన క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రంగస్థలి, సుషీల్ మీడియా ఆధ్వర్యంలో మ్యూజిక్ కార్నివాల్



నరసరావుపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పట్టణంలో రంగస్థలి, సుషీల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్త నిర్వహణలో మ్యూజిక్ కార్నివాల్, సంగీత, నృత్య, కామెడీ, స్కిట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ సుషీల్‌కుమార్ తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను స్థానిక టౌన్‌హాల్లో గురువారం వారు ఆవిష్కరించారు. కళాశాల స్థాయి, హైస్కూల్ విద్యార్థులు పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలకు ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు హాజరౌతారని తెలిపారు. ఈ పోటీలు 18వతేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు టౌన్‌హాల్లో నిర్వహిస్తామన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని డాక్టర్ సుషీల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజీ, బోసు, ప్రసన్నకుమార్, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

## సేవలు అందించడంలో రోటరీ కీలకపాత్ర

### రోటరీ 3150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి



చిలకలూరిపేటటౌన్, డిసెంబర్15 ,ప్రభాత వార్త: వైద్యసేవలు, సామాజిక సేవలు అందించడంలో కీలకపాత్ర రోటరీ సంస్థదేనని రోటరి జిల్లా 3150 గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం చిలకలూరిపేట రోటరీక్లబ్‌కు అధికార పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా రోటరి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోటరీక్లబ్‌లు, రోటరీ ఫౌండేషన్ సహకారంతో కోట్లాది రూపాయిలు పేద ప్రజలకోరకు వినియోగి ంచడం జరుగుతుందన్నారు. పాఠశాలలలో మౌలికవసతుల ఎర్పాటు, గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వికాస్ కార్యక్రమం క్రింద వ్యవసాయ, మౌలిక వసతులు అభివృద్ధి పరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిలకలూరిపేట రోటరీక్లబ్ కొన్ని దశాబ్దాలుగా సామాజిక సేవలో ఎంతో ముందున్నదని ఆయన వివరించారు. ఈ సందర్బంగా అనంతవరం గ్రామం వద్ద రోటరీ స్వాగత బోర్డులను ప్రారంభించారు. అనంతరం అనంతవరం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నోట్‌బుక్స్, భోజనం ప్లేట్లు పంపిణీచేశారు. అనంతరం గ్రామంలోని రైతులకు ఉచితంగా రోటరీ ఆధ్వర్యంలో తైవాన్ స్ప్రేయర్లు పంపిణీచేశారు. అనంతరం దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, రోటరీ డైరక్టర్లు డాక్టర్ చిలుకూరి శ్రీరామ్మూర్తి, చిలుకూరి శ్రీనివాసరావు, దండా లక్ష్మీనారాయణ, మహేష్, ఆళ్ల వేమనరెడ్డి, కాపు వెంకట్రావ్, తోటకూర వెంకటనారాయణ, డాక్టర్ పివి సుబ్బారావు, పఠాన్ ముక్తార్ అహ్మద్, అనంతవరం గ్రామ పెద్దలు, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ టీంకు ఎంపికైన 'తన్నీరు'కు అభినందన



నాదెండ్ల, డిసెంబర్15, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో సిఆర్ కళాశాలలో ద్వితియ బీకాం చదువుతున్న విద్యార్థి తన్నీరు కళ్యాణ్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పురుషుల బాక్సింగ్ టీంకు ఎంపిక అయ్యారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్‌కళాశాల పురుషుల బాక్సింగ్ పోటీలు మరియు నాగార్జున యూనివర్శిటి టీంకు జరిగిన ఎంపికలలో సిఆర్ కళాశాల విద్యార్థి తన్నీరు కళ్యాణ్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్, ప్రిన్సిపల్ యం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ చైతన్య, మరియు వ్యాయామ అధ్యాపకుడు ఐ నాగేంద్రబాబు, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళ్యాణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ వారికి ధన్యవాదాలుతెలిపారు.

## విద్యుత్ అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

### సమస్యలపై విరుచుకు పడ్డ అధికార, ప్రతిపక్ష సభ్యులు



యడ్లపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని గ్రామలలో విద్యుత్ అధికారుల తీరు బాగాలేదని, వారు సకాలంలో స్పందించకపోగా వారు ప్రతిదీ నిబంధనలు అంటూ కాలయాపనచేయటమేగాని ఏదీ సకాలంలో చేయటం లేదని యడ్లపాడు, లింగారావుపాలెం, సొలస, కోట, దింతెనపాడు, గ్రామాల ఎంపీటీసి సభ్యులు అగ్రహం వ్యక్తపరిచారు. మండల పరిషత్ కార్యలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అందోళన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గ్రామాలలో విద్యుత్ బకాయలు అంటూ ఇష్టంవచ్చినట్లు విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని, అయితే గత ప్రభుత్వం రెండు వందల యూనిట్లకు ఉచిత కరెంటు ఇస్తే దానిని మరలా లెక్కించి వాటిని పాత బకాయిలుగా చిత్రీకరించి ముక్కుపిండి వసూలు చేయటం ఏమిటని సొలస ఎంపీటీసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. యడ్లపాడు ఎంపీటీసి టూ సయ్యద్ సుభాని, కోట సర్పంచ్ మాట్లాడుతూ చిన్న చిన్న పనులకు కూడా సంవత్సరాల పాటు పడుతుందని, అధికారుల తీరుబాగాలేదన్నారు. సరిగా పనులు చేయని వారు వెళ్లిపొండి చేసేవారిని తెచ్చుకుంటామని యడ్లపాడు ఎంపీటీసీ టూ సుభాని పేర్కొన్నారు. ఎఇ కె సాంబశివరావు వివరిస్తూ విద్యుత్ శాఖ వద్ద నిధులు లేవని, ఇప్పటికే మండలంలో 6.5కోట్లు బకాయిలు పేరుకుపోయాయని, అంతేకాకుండా మీటర్లు ఉన్నా విద్యుత్ చౌర్యంచేస్తూ అడిగితే దాడులకు దిగుతున్నారని, పనులకు సంబంధించి పంచాయితీలు ఖర్చు భరించిన చోట వెంటనే పనులు నిర్వహించుటకు సిద్దంగా ఉన్నామని, ఏదిఏమైనా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించటం జరుగుతుందని, వ్యక్తిగతంగా ఎవరూ చేయరని తెలిపారు. తొలుత విద్యా శాఖ ఎంఇవో ఎ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏవో సిహెచ్ సరిత, ఐసిడిఎస్ అధికారులు తమ శాఖల వివరాలు తెలిపారు. ప్రాథమిక వైద్యాధికారి గోపినాయక్ తమ శాఖ నిర్వహించుతున్న పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను అహ్వానించటం లేదని ఇది సరిఅయిన విధానం కాదన్నారు. ఈ సారి అలా జరుగకుండా చూసుకుంటామని డాక్టర్ గోపి నాయక్ తెలిపారు. అనంతరం ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎవరూ అటంకాలు సృష్టించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని, స్థానిక మంత్రి వర్యులు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, పనులు సకాలంలో పూర్తిచేయాలని, ఎంపీటీసీ సభ్యులు తెలియచేసిన విద్యుత్ సమస్యలు వెంటనే పూర్తిచేసి వాటికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని, ఇది మరలా రిపీట్ కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో వై హనుమారెడ్డి, తహశీల్దార్ కె నాగమల్లేశ్వరరావు, ఎంఇవో అబ్బరాజు శ్రీనివాసరావు, ఇవోఆర్‌డి వరూధిని, ఇతర మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసి సభ్యులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'స్పందన' అర్జీల విచారణలో నిర్లక్ష్యం వద్దు

**-సిసి కెమేరాల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలి**

**-కోడి పందాలు ,పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్పీ**

బాపట్లరూరల్,డిసెంబర్15,ప్రభాతవార్త: స్పందన అర్జీల విచారణలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని,స్పందన అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులకు సూచించారు. స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం పోలీసు అధికారులతో నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలను విచారించే సమయంలో పిర్యాదితోఉన్న ఫోటోలను కచ్చితంగా పొందుపర్చాలన్నారు.బీటు వ్యవస్థలను మరింతగా పటిష్టం చేయాలన్నారు.ప్రతి బీటు వాహనానికి కచ్చితంగాసైరన్ ఉండాలన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేయటం జరిగిందని వాటి పనితీరును పరిశీలించాలన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ,రాష్ట్ర రహదాలపై అనుమతి లేని రహదారులపై పార్కింగ్‌ను తొలగించాలన్నారు. దాబాల వద్ద,పెట్రోల్‌బంక్,టీ బంక్‌ల వద్ద,రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు.పోగ మంచు కారణంగా బ్యారికేడ్‌లను రాత్రి సమయాల్లో తొలగించాలన్నారు.అవసరమైన చోట డ్రమ్ములకు బదులు పాత టైర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. నిర్దిష్టదూరాన్ని పాటిస్తూ జిగ్‌జాక్‌పద్ధతిలో డ్రమ్ములను ఏర్పాటు చేయాలన్నారు.క్రిస్మస్,సంక్రాంతి పండుగలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కోడి పందాలు,పేకాట అడేవారిపై నిఘా ఉంచాలన్నారు. గతంలో కొడి పండాలు,పేకాట అడుతూ పట్టుపడిన వారిని మరళా వాటి జోలికి వెల్లకుండా బైండోవర్ చేయాలన్నారు. క్రిస్మస్ సమయంలో రాత్రి పూట వేగంగా బైక్‌లు నడిపే వారిని అధిక ధ్వనులు సృష్టిస్తూ బైక్‌లు నడిపే వారిని నియంత్రించాలన్నారు.సాయింత్రం సమయంలో బ్యాంకలు ,ఏటిఎంలు,కళాశాల వద్ద విజబుల్ పోలీసులను ఏర్పాటు చేయాలన్నారు. డైల్ 100కాల్స్ పై త్వరిత గతిన స్పందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,బాపట్ల,చీరాల,రేపల్లే డిఎస్పీలు శ్రీనివాసులు,పి.శ్రీకాంత్,టి మురళీకృష్ణ,ఏఆర్ డిఎస్పీ ప్రేమ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ వకుల్



బాపట్లరూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజలకుమెరుగైన సేవలు అందించడానికి ,శాంతి భద్రతలు పరిష్కరిం చడానికి, పోలీసు శాఖకు అవసరమైన కనీస సౌకర్యాలను విడతల వారిగా కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయాన్ని గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతనతంగా ఎర్పడిని బాపట్ల జిల్లాలో జిల్లా పోలీసుల కార్యాలయాలను ఒక్కక్కోటిగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిలో బాగంగా జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వుడ్ పోలీసు సిబ్బందికి అవసమైన ఎఆర్ కార్యాలయాన్ని,కవాతు మైదానాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. అదే విధంగా పోలీసు సిబ్బ ంది మినరల్ వాటర ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో నేరాలు నియంత్రించెందుకు నేర చేధనలో నైపుణ్యతగల పోలీసు అదికారులు,సిబ్బ ందితో జిల్లా సెంట్రల్‌క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు.జిల్లా పోలీసు అధికారులతో ప్రత్యక్ష్యంగా సమావేశాన్నినిర్వహించుకోవడానికి సమావేశపు హాలు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్పీ క్యాంపు కార్యాలయాన్ని బాపట్ల ఆగ్రికల్చర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపు కార్యాలయాన్ని ప్రారంబించటం జరిగిందన్నారు. అనంతరం పోలీసు అదికారులకు,సిబ్బ ందికి విందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,బాపట్ల,చీరాల,రేపల్లే డిఎస్పీలు శ్రీనివాసులు,పి.శ్రీకాంత్,టి మురళీకృష్ణ,ఏఆర్ డిఎస్పీ ప్రేమ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## సమైఖ్య భారత నిర్మాత పటేల్


బాపట్లరూరల్,డిసెంబరు15,ప్రభాతవార్త : స్వాతంత్ర్య సాధనలోను, స్వతంత్ర్య భారత్ పునర్నిర్మాణంలోను సర్దార్ వల్లభాయ్‌పటేల్ పాత్ర అద్వితీయమైనదని ఫోరంఫర్‌బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు.పటేల్ 72వ వర్ధంతి సందర్భంగా గురువారం ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల ఆధ్వర్యంలో స్థానిక పటేల్‌నగర్‌లోని పటేల్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భారతదేశ సమైఖ్యతకు సమగ్రతకు



పాటుపడినవారిలో పటేల్ అగ్రగణ్యుడన్నారు.స్వదేశీ సంస్థానాల వీలీకరణలో ఆయనపాత్ర అధ్వితీయమన్నారు. 3 దశాబ్దాలపాటు జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిన దేశభక్తుడు పటేల్ అన్నారు. స్వదేశీ సంస్థానాలను విలీనంచేసి భారతదేశాన్ని ఏకీకృతంచేసిన ఉక్కు మనిషి పటేల్ అని అన్నారు. బార్డోలి ఉద్యమంతో బ్రిటీష్ ప్రభుత్వాన్ని బెంబేలెత్తించి ఉద్యమ విజయంతో సర్దార్ బిరుదును సొంతం చేసుకున్నారన్నారు. అంతకు మందు కైరా రైతుల ఆందోళన కూడా నాయకత్వం వహించి విజయం సాధించారన్నారు. 16నెలలపాటు గాంధీజీతో కలిసి జైలుశిక్ష అనుభవించారన్నారు. స్వతంత్ర్య భారత తొలి ఉపప్రధానిగా పటేల్ పలు నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు. పటేల్ ధైర్యసాహసాలు, త్యాగశీలత నేటియువతకు స్ఫూర్తిదాయకమన్నారు. పోస్టు మాస్టర్ పి.రాంబాబు,పాఠశాల హెచ్ం టి.సునీత, ఉపాధ్యా యులు లక్ష్మి,సుజాత,సాంబయ్య,వెలగా గోపిచంద్,విద్యార్ధిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో 'హైవెండ్' విద్యార్థి ప్రతిభ

కర్లపాలెం,డిసెంబర్15,ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి పెన్సింగ్ పోటీల్లో తమ పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న శీలం శివసాయి పార్ధవ్‌రెడ్డి కాంస్య పతకాన్ని సాధించాడని పాఠశాల డైరెక్టర్ పెద్దమల్లి చాందిని తెలిపారు.స్థానిక హైవెండ్ పాఠశాల్లో గురువారం కాంస్య పతకాన్నిసాధించిన విద్యార్థికి అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కాకినాడలో ఈ నెల 5 నుంచి 6వ తేది వరకు జరిగిన 8వ రాష్ట్ర స్థాయి పెన్నింగ్‌పోటీల్లో తమ పాఠశాలకు చెందిన పార్ధవ్‌రెడ్డి కాంస్య పతకాన్ని సాధించాడని అమె తెలిపారు.తమ పాఠశాల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక శిక్షణ ఇవ్వడం



జరుగుతుందన్నారు.కా ంస్య పతకం సాధించిన విద్యార్థికి వ్యాయామ ఉపాధ్యాయిని యాజమాన్యం,ఉపాధ్యాయులు,ప్రత్యే అభినందలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏసోబు,ఛైర్మన్, ఉదయచంద్ర రావు,ఉపాధ్యాయులు, భాషా ,మణిబాబు,హారిక,లత,అనిత,లక్ష్మి,లిలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్రానికి 'అమరజీవి' సేవలు మరవలేనివి



అమృతలూరు, డిసెంబరు 15, ప్రభాతవార్తః తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్రప్రదేశ్ కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరవలేనివని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పరాశరం రత్నమాచార్యులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అమృతలూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా సమితి, మండల ఆర్యవైశ్యసంఘం తరపున పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకరపర్తి నాగేశ్వరరావు, చిలువోలులంక రామచంద్రరావులు విగ్రహాలకు పూలమాలలువేయగా గ్రంథి సురేష్, గెల్లి సత్యనారాయణ, పాలకేంద్రం అధ్యక్షుడు కైతేపల్లి రాంబాబు, మారం భానుమతి, బన్నారావూరి రామబ్రహ్మం, బొల్లు వెంకటసూర్యనారాయణ, కట్టుపల్లి సాయిరాం చేతులమీదుగా విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. పలువురు వక్తలు పొట్టి శ్రీరాములు త్యాగాన్నికొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, వీరగంథం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఇంటూరు విజయభాస్కర్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు





పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే ఆంధ్రులకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందని, ఆ మహనీయుని త్యాగాలను ఆంధ్రులు ఎప్పుడూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా అన్నారు. ఐలాండ్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్‌లలోని పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో కరీముల్లా మాట్లాడుతూ ప్రత్యేకాంధ్ర రాష్ట్రం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే సిద్దించిందన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులు ఎన్నో అవమానాలు, ఈసడింపులకు గురయ్యారన్నారు. తమిళుల అవమానాలను భరించలేని మన ఆంధ్ర నాయకులు ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని నడిపి రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, ప్రధానకార్యదర్శి షేక్ నూరిబాబు, నాయకులు పత్తి శ్రీకాంత్, దేవిరెడ్డి గోపి, షేక్ జానీ, చేబ్రోలు పున్నారావు, బండారి వెంకటేష్, షేక్ హుస్సేన్, ఆవుల వెంకటేష్, గడ్డమూరి చందు తదితరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో......అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, గాంధీబొమ్మ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి, ఐలాండ్ సెంటర్‌లోని శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ ఆధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతి ఆంధ్రుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దివ్వెల శ్రీనివాసరావు, కొణిజేటి సుధీర్, వివి గుప్తా, కొత్తమాసు సుబ్బారావు, కోట గుప్తా, కూనల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..... ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములులోని పోరాట పఠిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి ఉద్యమస్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలన్నారు. తొలుత ఐలాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ వెంకట శివరామకృష్ణ, భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి వెంకట సుబ్బారావు, మద్దాలి నాగేశ్వరరావు, కొమ్మూరు భీమేశ్వరరావు, రాచపూడి నారాయణ, బొలిశెట్టి రోశయ్య, అవ్వారు ఆదెమ్మ ట్రస్ట్ ఛైర్మన్ అవ్వారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ కోరారు. ప్రత్యేకావసరాలు గల పిల్లలకు డాక్టర్ ఎం.శివనాగమల్లేశ్వరరావు(ఫిజియోథెరపిస్ట్) ఫిజియోథెరిపి సేవలను అందించారు. ఈసందర్భంగా డాక్టర్ శివనాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ భవిత్ సెంటర్‌లో ప్రతి గురువారం ఈ క్యాంపు జరుగుతుందన్నారు. వివిధ ఫిజికల్ సమస్యలు గల పిల్లలకు ఎక్స్‌ర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఇంటి వద్ద ప్రత్యేకావసరాలు గల పిల్లలకు తల్లిదండ్రులు ఏ విధంగా సేవలను అందించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టి టీచర్ బి.విజయకుమారి, భవిత సెంటర్ సిబ్బంది, ఆనందజ్యోతి పాల్గొన్నారు.

## కొల్లిపరలో సెమీక్రిస్మస్ వేడుకలు



కొల్లిపర,డిసెంబరు 15 ప్రభాతవార్త: కుల,మతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తహశీల్దార్ నాంచారయ్య పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్యకేంద్రంలో అరోగ్యసిబ్బంది సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పలువురు క్రిస్మస్ సందేశాలను అందించారు.అనంతరం ఎంపీపీ భీమవరపు పద్మావతి,సర్పంచ్ పిల్లి రాధిక,వైద్యాధికారులు నాగరాజు,లక్ష్మీసుజాత,క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం



కొల్లిపర,డిసెంబరు 15 ప్రభాతవార్త: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగానే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు అయిందని తహశీల్ధార్ నాంచారయ్య అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మెయిన్‌రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి 70 వ వర్ధంతిని పురస్కరించుకుని తహశీల్ధార్ నాంచారయ్యతో కలసి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేషి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా నాంచారయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అద్యక్షుడు సోమిశెట్టి సురేష్,జిల్లా ఉపాద్యక్షుడు అన్నవరపు రమేష్,ఆర్యవైశ్య సంఘ నాయకులు చుండూరు వెంకటరత్నం,సుగ్గల సురేష్‌కుమార్,మారం ఉమామహేశ్వరరావు,సుగ్గల క్రాంతికుమార్;తాడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఆర్యవైశ్య సంఘం ఘననివాళి



తెనాలి, డిసెంబర్ 15, ప్రభాత వార్త : ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం త్యాదించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఏ.పి ఆర్యవైశ్యం మహా సభ ప్రధాన కార్యదర్శి సాధ్ ప్రతాప్ కుమారు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు పొట్టి శ్రీరాములు త్యాగం గురించి వివరించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు , సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాణ, టి. సుబ్బారావు, సి.బి. రమణ, చుండూరు శివప్రసాదు, పొత్తూరు రాఘవ, మార్కెట్ యార్డు డైరెక్టర్ అచ్యుత సాంబశివరావు, తదితరులు పాల్గోన్నారు.

## అలసత్వం హిస్తే చర్యలు తప్పవు: ఎమ్డీఒ



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ హెచ్చరించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజు స్పందన కార్యక్రమం జరుగుతుందా..?లేదా?.అనే విషయాలను పరిశీలించారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సక్రమమైన పద్ధతిలో సేవలు అందిస్తున్నారా.?లేదా? అనే విషయాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళడంలో అలసత్వం వహిస్తే సహించబోమన్నారు. జగనన్న కాలనీల్లోని లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేసుకొనే విధంగా లబ్దిదారులను చైతన్యపరచాలన్నారు. ప్రణాళికాబద్దంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జాలాది యానాదిరావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్సు ప్రయోగాల పట్ల విద్యార్థులు మక్కువ చూపాలి: ఎంఇఒ



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్సు ఎగ్జిబిషన్‌ను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ప్రయోగాలను కూడా నిర్వాహించాలన్నారు. సైన్సు ప్రయోగాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను మెరుగు పరచవచ్చన్నారు. విద్యార్థులచే నిర్వహించిన పర్యావరణ హిత పదార్థాలు, ఆరోగ్యము మరియు పరిశుభ్రత, సాఫ్ట్‌వేర్ మరియు యాప్స్, పర్యావరణము మరియు వాతావరణ మార్పులు, గణిత నమూనాలు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను పరిశీలించిన విద్యాశాఖాధికారి శోభాచంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులో ప్రతిభను వెలికితీసేందుకు అప్పుడప్పుడు ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయం : ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు 'తిరువీధుల'



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను మరువరాదని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తిరువీధుల నాగభూషణం అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువీధుల మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో జాతిపిత మహాత్మాగాంధీ ప్రధాన భూమిక పోషిస్తే, భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రధాన భూమిక పోషించారన్నారు. వీరిరువురి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పేదలకు టీ షర్టులు, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వై.శ్రీనివాసరావు, వెంకటరమణ, నరసింహారావు, పొట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాత వార్త: పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం, తెలగపాలెం రామమందిరంలో, సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయంలోని శ్రీ విష్ణు మూర్తి దేవాలయంలో శుక్రవారం నుంచి ధనుర్మాసోత్సవాలు నిర్వహించేందుకు ఆయా దేవాలయాల అధికారులు, కమిటి సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ నెల 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. తెలగపాలెం కోదండ రామాలయంలో పాంచరాత్ర ఆగమన అనుసారం జరుగుతాయని అర్చకులు చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 4గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. తిరుప్పావై ప్రవచన పారాయణ నీరాజన మంత్రపుష్ప, తీర్థప్రసాదగోష్ఠి జరుగుతుందన్నారు. జనవరి 2వ తేదీన ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వేకువజామున 4గంటలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందన్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రలు కావాలని ఆలయ అధికారులు కోరారు.

## స్టేట్ తైక్వాండో పోటీలకు నిరుపమ ఎంపిక



కొల్లూరు, డిసెంబరు 15, ప్రభాతవార్తః అండర్ 17 స్టేట్ టీంకు తమ పాఠశాల విద్యార్థిని నిరుపమ ఎంపికైందని కొల్లూరు శ్రీసాయివాసవి విద్యానికేతన్ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ గుంటూరు షాలేం చర్చ్ హైస్కూల్‌లో జరిగిన తైక్వాండో పోటీలలో అండర్ 17 లో స్టేట్ టీంకు తమ విద్యార్థిని ఎంపికైందని తెలిపారు. నిరుపమను పాఠశాల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు గుమ్మడి రామ్మోహనరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఎం పర్యటనకు స్థలపరిశీలన

కొల్లూరు, డిసెంబరు 15, ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పర్యటనకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌లు స్థల పరిశీలన చేశారు. గురువారం కొల్లూరు జడ్‌పి ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో నాడు నేడు అభివృద్ధిపనులపై ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన, పాఠశాలలోని తరగతి గదులను నాగార్జున, కలెక్టర్ విజయకృష్ణన్‌లు తెలిపారు. ఈ పరిశీలనలో రేపల్లె ఆర్‌డిఓ జగన్నాధం పార్థసారధి, వైకాపా మండల



కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ,వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు,వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, నాయకులు జి రంగారావు, ఉప్పు శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ



పొన్నూరు, డిసెంబర్ 15,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పాడ్య భరత్ సింగ్‌కు కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎంఏహెచ్‌ఈ) పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసి కార్యాలయం గురువారం తెలిపింది. ప్రిపరేషన్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ మల్టిఫంక్షనల్ నానోపర్టికులేట్ టాపికల్ ఫార్ములేషన్స్ ఫర్ ద ట్రీట్‌మెంట్ ఆఫ్ స్కిన్ క్యాన్సర్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలిజేసింది. ఈయనకు మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యాసంస్థలోని ఫార్మాస్యూటిక్స్ డిపార్టుమెంట్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ ముతలిక్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. పీహెచ్‌డీ పట్టా పొందిన పాడ్య భరత్ సింగ్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## పట్టణ సుంధరీకరణకు మూడు బుట్టల విధానం పాటించాలి: 2వ పట్టణ సి.ఐ. వెంకట్రావు.



తెనాలి, డిసెంబర్ 15, ప్రభాత వార్త : తెనాలి పట్టణాన్ని సుందరీకరించే దానిలో భాగంగా పట్టణ పౌరులు మూడు బుట్టల విధానం పాటించాలని 2వ పట్టణ సి.ఐ. వెంకట్రావు అన్నారు. గురువారం ఐ.ఇ.సి. యాక్టివిటీస్‌ను అమలు చేయటంలో భాగంగా పోలీసు స్టేషన్‌ల్లో క్లాప్ కార్యక్రమము నిర్వహించారు. తెనాలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి ప్రజలు ముందుకు రావాలని, తెనాలిలో ఉన్న మూడు కాల్వల కారణంగా ఆంధ్రా ప్యారీస్ అని, తెనాలి సాలీడ్ వేస్టు మేనేజ్‌మెంట్ రూల్స్ పాటించాలని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమములో శానీటరి ఇన్‌స్పెక్టర్ ఎ. రామచంద్రరావు, ఎస్.ఐ.లు బి. శివరామయ్య, పి.నాగేశ్వరరావు, కె. రాజ్యలక్ష్మీ, శానీటరి సెక్రటరీలు నగరి దీపికలు పాల్గొన్నారు.

# 17న '18 పేజెస్' ట్రైలర్



జిఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్..నిఖిల్ సిద్ధా, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీ వాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్: సమర్పిస్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్ఇండియా హిట్ అందుకున్న నిఖిల్ , అనుపమ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందించారు. ఆయన శిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తున్నారు ఇటీవల విడుదలైన టీజర్‌కుమంచి స్పందన వచ్చింది.. పాటలకు కూడ అనూహ్యస్పందన వచ్చి సినిమాపై అంచనాలు పెంచేశాయి.. ఈ తరుణంలో ఈచిత్రం ట్రైలర్‌ను ఈనెల 17న విడుదల చేస్తున్నట్టు

# కథే హీరో అనేది నా నమ్మకం

శ్రీ సింహా కోడూరి, నేహా సోలంకి జంటగా నటిస్తున్న సినిమా బాగ్ సాలే.. క్రైమ్, కామెడీ జానర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేనితో కలిసి నిర్మిస్తున్నారు కళ్యాణ్ సింగనమల.. ఈచిత్రానికి ప్రణీత్‌సాయి దర్శకత్వం వహిస్తున్నారు.. అనేక చిత్రాలకు ఫైనాన్షియర్ గా వ్యవహరించిన కళ్యాణ్ సింగనమల బాగ్ సాలే చిత్రంతో నిర్మాతగా తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. త్వరలో ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. సినీ వ్యాలీ మూవీస్ పతాకంపై ఇకపై ఏడాదికి మూడు సినిమాలు నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. నేను అమెరికాలో స్థిరపడిన ఎన్నారైని.. సినిమాలంటే ఇష్టం గత 12 నుంచి 14 ఏళ్లుగా ఫైనాన్షియర్‌గా , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పలు చిత్రాలకు పనిచేశాను.. అనేక పెద్ద ప్రొడక్షన్



## 'బాగ్‌సాలే' నిర్మాత కళ్యాణ్ సింగనమల

హౌస్‌లకు వర్క్‌చేశాన.. మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫ్యాషన్ డిజైనర్, సన్ ఆఫ్ లేడీస్ టైలర్ , మాయా చిత్రాలకు కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించినట్టు తెలిపారు. బాగ్ సాలే కథ చాలా కొత్తగా అన్పించింది.. క్రైమ్‌కామెడీ నేపథ్యంలో కథలో సోషియో ఫాంటసీ అంశాలు కలిసి ఉన్నాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది.. ఒక రోలర్ కోస్టర్ రైడ్ లాంటి అనుభూతిని ఇస్తుంది.. ఈసినిమా మన తెలుగు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మాను.. నేను అమెరికాలో ఉన్నా , ఎపుడూ మన ఇండస్ట్రీతో టచ్‌లోనే ఉన్నాను. ఇక్కడి మూవీస్ ట్రెండ్, ప్రేక్షకుల అభిరుచిని ఇక్కడి మిత్రుల ద్వారా ఎప్పటికపుడు తెలుసుకుంటూనే ఉన్నాను. దర్శకుడు ప్రణీత్‌సాయి ప్రతిభావంతుడు.. తన తొలిసినిమా సూర్యకాంతం చూశాను. సబ్జెక్టును చాలా బాగా టేకప్ చేశాడు .బాగ్ సాలే కథన మన ఊహకు అందనతం లాగా రాశాడు.. ప్రతి సీన్ కొత్తగా ఉంటుంది.. ఇందులో హీరో సినిమా అంతా పరుగులు పెడుతూనే ఉంటాడు.. ఈ సినిమా ప్రణీత్‌కు మరింత పేరు తీసుకొస్తుంది.. త్వరలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం.. నా దృష్టిలో కథే సినిమాకు హీరో.. ఇపుడున్న ట్రెండ్ చూస్తుంటే ప్రేక్షకులు క్లియర్‌గా ఉన్నారు.. వాళ్లకు కథ బాగుంటే చాలు హీరో ఎవరనేది పట్టించుకోవటం లేదు.. ఆ సినిమాను ఆదరిస్తున్నారు.. నిర్మాతగా విభిన్నమైన చిత్రాలు చేయాలనుకుంటున్నాను.. మా సంస్థపై తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలు నిర్మిస్తాం.. అన్నితరహా మూవీస్ చేఆస్తం.. ప్రసుత్తం మూడు చిత్రాలతోపాటు ఓ వెబ్‌సిరీస్ నిర్మిస్తున్నాను.

# 'కొరమీను' నుంచి మెలోడీ సాంగ్



ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కొరమీను.. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్ బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పెళ్లకూరు సమన్య రెడ్డి నిర్మిస్తున్న ఈసినిమా ఈనెల 31న విడుదల కానుంది.. శ్రీపతి కర్రి దర్శక త్వం వహిస్తున్నారు.. జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసు మీసాల రాజు ఎవురు తీసేశారనేది ఆసక్తికరమైన అంశంతో ముడి పడిన మూవీ ఇది.. ఓ డ్రైవర్, అహంకారంతో కూడిన, బాగా డబ్బున్న అతని యజమాని , వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు ఈ మూడు క్యారెక్టర్ల మధ్య నడిచే చిత్రమిది.. ప్రమోషన్స్ కూడ బాగా ఆకట్టుకుం టున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మీనాచ్చి, మీనాచ్చి అనే మెలోడీ సాంగ్‌నుయూనిట్ విడుదల చేసింది.. ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది..అనంత్ నారాయణన్ ఎజి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఆనంద్ రవికి జోడీగా కిషోరి ధాత్రక్ నటించింది. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.




# 'శాసన సభ' విలువను పెంచే కథ రాయటం గర్వంగా ఉంది

పొలిటికల్ జర్నలిస్టుగా కెరీర్‌ను ప్రారంభించిన ఆ తర్వాత సినీ జర్నలిస్టుగా , పీఆర్వోగా శాటిలైట్ కన్సల్టెంట్‌గా సినీ పరిశ్రమలో అందరికీ సుపరిచితుడు కె.రాఘవేంద్రరెడ్డి.. ఆయన తన అనుభవానికి, ప్రతిభను జోడించి శాసన సభ చిత్రం ద్వారా రచయితగా పరిచయం అవుతున్నారు.. ఇంద్రసేన హీరోగా , వేణు మడికంటి దర్శకత్వంలో సప్పాని బ్రదర్స్ నిర్మించిన పాన్ ఇండియా సినిమాగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రాఘవేంద్రరెడ్డితో ఇంటర్వ్యూ విశేషాలు.



**జర్నలిస్టుగా మీకున్న అనుభవంతో శాసనసభ పొలిటికల్ థ్రిల్లర్ కథను తయారు చేశారని అనుకోవచ్చా?**

ఇక ఇపుడు ఈ కథ రాయటానికి కారణం హీరో ఇంద్రసేన.. ఆయన నాకు మంచి స్నేహితుడు. అయన్ని చూస్తే కర్ణాటక హీరోలకు తీసిపోని విధంగా ఉంటారు. ఆయన కోసం రాసిన కథ ఇది.. మొదట్లో అసెంబ్లీ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈసినిమా ప్రారంభించాం.. ఈసినిమా కథ నచ్చి సప్పని బ్రదర్స్ ముందుకు వచ్చారు.. వారివల్ల ప్రొడక్షన్ వాల్యూస్ పెరిగాయి.. నేను ఎంఎ పొలిటికల్ సైన్స్ చదవటం, రాజకీయ జర్నలిస్టుగా ఉన్న అనుభవం కూడ ఈసినిమా కథకు ఉపయోగపడింది.

**ఈచిత్రంలో కమర్షియల్ వాల్యూస్ ఏంమున్నాయి?**

రాజకీయాల్లో జరిగిన సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని శాసన సభ కథను రాశాను.. శాసన సభ అంటే పవిత్ర స్థలం.. దాన్నిదేవాలయంగా భావించాలి.. కానీ నేను శాసన సభ వాల్యూ మసకబారుతున్నట్టు అన్పించింది.. అందుకనే దాని వాల్యూను ఈ తరం వాళ్లకు తెలియజెప్పాలి అనే ఉద్దేశ్యంతో ఈ కథను రాశాను. శాసనసభ వాల్యూను పెంచేవిధంగా కమర్షియాలిటీ యాడ్‌చేసి ఈచిత్రాన్ని రూపొందించాం.. ఈచిత్రంలో ఏ ఒక్క వ్యక్తులను టార్గెట్ చేయలేదు.. కానీ రాజకీయ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లును డిస్కస్ చేశాం. ఓటు విలువ తెలియజెప్పటం కోసం చేసి కథ. అందరికీ బాధ అన్పించే ఓ విషయాన్ని గుర్తుచేస్తున్నాం.

**రాజేంద్రప్రసాద్ పాత్ర ఎలా ఉంటుంది?**

రాజేంద్రప్రసాద్‌గారి పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది.. నారాయణస్వామిగా ఓటు విలువ చెప్పే పాత్ర ఆయనది.. అందరి హృదయాలను హత్తుకునే విధంగా ఉంటుంది.. ఈచిత్రంలో చెప్పాలనుకున్న దాన్ని నిజాయితీగా చెప్పాం. తప్పకుండా ఈచిత్రం వల్ల ఒకరిద్దరు మారినా మా ప్రయత్నం సక్సెస్ అయినట్టే.. శాసన సభ ఓ బిల్డింగ్ కట్టడం కాదు.. ఇదొక పవిత్రస్థలం అని గుర్తుచేయటం మా సినిమా ముఖ్యఉద్ధేశ్యం.. ఈసినిమాలో సమస్యతోపాటు పాటు పరిష్కారం కూడ ఉంటుంది.

**రచయితగా మీ తదుపరి చిత్రాలు?**

మరో పాన్ ఇండియా కథ తయారు చేశాను.. ప్రస్తుతం ఎన్నారై నిర్మాతలు నా కథతో ఓ యాక్షన్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు.. సినిమా అంతా విదేశాల్లో షూటింగ్ జరుగుతుంది.. ఇది ఒక సమాజానికి ఉపయోగపడే కథ . ఇప్పటికే మూడు వారాలు కంటిన్యూగా చిత్రీకరణ పూర్తయింది. మరో క్రైమ్ థ్రిల్లర్‌కు కూడ కథను అందించాను.



# 75 మిలియన్ వ్యూస్..

ట్రెండ్‌కు అనుగుణంగా ప్రేక్షకుని అభిరుచి మారింది.. ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచం విస్తృతి పెరిగిపోవటంతో రొటీన్ కంటెంట్‌ను కోరుకో వటం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్‌కు అలాంటి డిఫరెంట్‌న కంటెంట్ అందిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానం సంపాదించుకున్న ఓటిటి మాద్యమం జీ5.. తాజాగా మరోచిత్రాన్ని తన జాబితాలో చేర్చుకుంది.. అదే మాచర్ల నియోజక వర్గం.. నితిన్, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం డిసెంబర్ 9 నుంచి జీ5 ఓటిటిలో ఆడియెన్స్‌ను అలరిస్తోంది.. ఇప్పటివరకు ఈసినిమాకు 75 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్ వచ్చింది..ఎం రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి జీ5లో 75 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్ రావటంపై టీం సంతోషం వ్యక్తచేసింది.

# 'కళ్యాణం కమనీయం' సాంగ్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఈ చిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిసోతనంది.. ఈచిత్రంతో ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిసుతన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఓమనసా.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం



అందించారు.. శ్రావణ్ భరధ్వాజ్ కంపోజ్ చేసి పాడారు.. ఓ యువ జంట పెళ్లి సంబంధం కుదిరినప్పటి నుంచి పెళ్లయ్యేదాకా సాగే సందర్భాలన్నీ ఈ పాటలో అందంగా చూపించారు. ఇటీవలే రిలీజైన ఈచిత్రం టైటిల్ మోషన్ పోస్టర్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. జనవరి 14న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది .

# ఓటిటిలోకి 'వాళ్లిద్దరి మధ్య'


విరాజ్ అశ్విన్, నేహా కృష్ణ జంటగా నటించిన చిత్రం వాళ్లద్దరి మధ్య.. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్య తెరకెక్కించారు.. కాంటెంపరరీ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రం నేరుగా ఈనెల 16న ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ కానుంది..ఈ చిత్రాన్ని వేదాంశ్ క్రియేషన్స్ వర్క్స్ పతాకంపై అర్జున్ దాస్యన్ నిర్మించారు.. ఫన్ అండ్ రొమాంటిక్ కామెడీగా ఈసినిమా ప్రేక్షకులను



అలరించబోతోంది.. ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో యూనిట్ మాట్లాడింది.. విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, డబ్బున్నవారి కంటే చదువుకున్న నిర్మాతలు ఇండస్ట్రీకి రావాలన అన్నారు.. అలాంటి నిర్మాత అర్జున్ దాస్యన్ అన్నారు. సినిమా అంటే ప్యాషన్‌తో ఇంద్రస్టీకి వచ్చారని, నా కెరీర్‌లో చూసిన బెస్ట్ ప్రొడ్యూసర్ అన్నారు. సహజత్వానికి దగ్గరగా ఉండేప్రేమకథా చిత్రమన్నారు..రెండు షేడ్స్ ఉనన హీరో క్యారెక్టర్‌లో విరాజ్ అశ్విన్ బాగా నటించాడని అన్నారు. నాయిక, నాయికల మధ్య ప్రదానంగా సాగే చిత్రమన్నారు. నాకు మరొక మంచి సినిమా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అర్జున్ దాస్యన్, ఆహా నుంచి శ్రీనివాస్, హీరో విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.

# కెఎల్‌పి మూవీస్ ప్రొడక్షన్ నెం 2

కాయగూరల లక్ష్మీపతి నిర్మాతగా కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్‌పి మూవీస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం అనౌన్స్‌మెంట్ గురువారం ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగింది.. ఈచిత్రానికి జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు.. పోలూరి ఘటికాచలం కథ, మాటలు అందిస్తున్నారు. ఈ బ్యానర్‌లో ఐక్యూ మొదటి




చిత్రం పూర్తయి తొలి కాపీ రావటంతో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత లక్ష్మీపతి మాట్లాడుతూ, ఈనెల 19న ఈచిత్రం షూటింగ్ మొదలవుతుందన్నారు. జిఎల్‌బి శ్రీనివాస్‌గారికి ధన్యవాదాలు అని, ఐక్యూ కంప్లీట్ చేశామన్నారు.. అందులో ఉన్నవారినే ఈచిత్రంలో కూడ తీసుకోవటం జరిగిందన్నారు. సుమన్ గారు ఈచిత్రానికి చాలా హెల్ప్‌చేశారన్నారు.. మెడికల్ కాన్సెప్ట్ పై వస్తున్న చిత్రమన్నారు. కార్యక్రమంలో దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్, ప్రముఖ నటుడు సుమన్, బాబా, హీరో భూషణ్, హీరోయిన్ అంకిత తదితరులు మాట్లాడారు.

# 'పులి' ఆచిత్రాల స్థాయిలో ఉంటుంది

సిజు విల్సన్ ప్రధాన పాత్రలో కాయదు లోహర్‌హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియాడిక్ డ్రామా పాథోన్‌పథం నూట్టండు.. వినయన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసినిమా తెలుగు హక్కులను ప్రముఖ సీనియర్ నిర్మాత సుధాకర్ బాబు సొంతం చేసుకున్నారు.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానంర్‌పై ఈచిత్రాన్ని పులి అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈచిత్రం టీజర్‌ను విడుదలచేశారు..హీరో సిజు విల్సన్, హీరోయిన్ కాయాదు లోహర్, దర్శకుడు వినయన్, నిర్మాత సుధాకర్ బాబు, ప్రసాద్ నాయక్, కెఎల్ దామోదర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత సుధాకర్‌బాబు మాట్లాడుతూ, ఈసినిమాను తెలుగులో విడుదల చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో అసమానతలపై పోరాడిన ఓ వీరుడి కథ అన్నారు. అనంతపద్మనాభస్వామి నగలకు సంబంధించిన చరిత్ర కూడ ఇందులో ప్రధాన అంశంగా ఉంటుందన్నారు.. దర్శకుడు అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో అద్భుతంగా తెరకెక్కించారన్నారు.. ప్రతిసన్నివేశం క్లైమాక్స్‌లా ఉంటుందన్నారు.. ప్రతిఫ్రేమ్ రిచ్‌గా ఉంటుందన్నారు. థియేటర్‌లో అనుభూతి చెందాల్సిన సినిమా అన్నారు.. ప్రేక్షకులు తప్పకుండా వచ్చి చూస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌కెప్రసాద్ నాయక్, హీరో సిజువిల్సన్, కాయాదు లోహర్, కెఎల్ దామోదర్‌ప్రసాద్, డైరెక్టర్ వినయన్ మాట్లాడారు. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# కోలార్ గనుల నుంచి 50 మిలియన్ టన్నుల పసిడి వెలికితీత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కర్ణాటకలోని బ్రిటిష్ పాలకుల కాలంనుంచి ఉన్న బంగారు గనులనుంచి సుమారుగా 50 మిలియన్ టన్నుల శుద్ధిచేసిన ముడిబంగారాన్ని వెలికితీయాలని కేంద్రం నిర్ణయించింది. కోలార్ ఫీల్డ్స్‌గా చెపుతున్న ఈ గనుల్లో బంగారం నిల్వలు పుష్కలంగా ఉన్నట్లు కేంద్రం భావిస్తోంది.



## మూసివేసిన గనుల్లో అన్వేషణకు కేంద్రం నిర్ణయం

బెంగళూరుకు ఈశాన్యంగా 65 కిలోమీటర్లదూరంలో ఉన్న ఈ కోలార్ బంగారగనులు అత్యంత పురాతనమైన గనులుగా కొనసాగుతున్నాయి. 20 ఏళ్లక్రితం కోలార్ గనులను మూసివేసారు. 2.1 బిలియన్ డాలర్ల విలువైన బంగారం నిల్వలున్నట్లు భారత్‌గుర్తించింది. కొత్త టెక్నాలజీ సాయంతో బంగారం నిల్వలను అన్వేషించి వెలికితీసి వాటిని శుద్ధిచేసేందుకు నిర్ణయించింది. అలాగే శుద్ధిచేసిన ఈ ముడిఖనిజంనుంచి పల్లాడియంను కూడా వెలికితీయాలనినిర్ణయించింది. ఇందుకోసం రానున్న నాలుగైదునెలల్లోనే ప్రభుత్వం బిడ్లను పిలిచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. కేవలం విదేశీ కంపెనీలకు మాత్రమే టెక్నాలజీ, అనుభవం ఉన్నాయి. బంగారం గనులనుంచి తీసి శుద్ధిచేసే సాంకేతికపరిజ్ఞానం ఒక్క విదేశీ కంపెనీలకే ఉన్నాయి. అయితే విదేశీ కంపెనీలు స్థానిక కంపెనీలతో టైఅప్ పెట్టుకుని లేదా కన్సార్టియంగా కూడా మారవచ్చని గనులశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రపంచంలో చైనా తర్వాత భారత్ అత్యధికంగా బంగారం వినియోగించేదేశం అని తెలిసిందే. దిగుమతుల్లో కూడా బంగారం భారీ ఎత్తున దిగుమతిచేసుకుంటుంది. భారత్ జులైలో దిగుమతులపై సుంకాన్ని 7.5 నుంచి 12.5శాతానికి పెంచింది. వాణిజ్యలోటును సవరించేందుకు ఈ సుంకాల విధింపును పెంచింది. దీనివల్ల భారత్ రూపాయి చెలామణిపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. భారత్‌లో బంగారానికి డిమాండ్ 14శాతం పెరిగింది. సెప్టెంబరు త్రైమాసికంలో 191.7 టన్నుల బంగారం వినియోగంజరిగిందని అంచనా.

# ఒక్కరోజులో కరోనా కేసులు 197, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,447

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్15: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 197 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,017 మంది కోలుకోగా 3767 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,663కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,252కి చేరగా,79,87,650 మంది వరకు కోలుకున్నారు.1,48,409మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,27,355కి చేరింది.అందులో 67,54,394 మంది కోలుకున్నారు. 71,527మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,619కి చేరింది. అందులో 40, 29,910మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35, 94,283కి చేరింది.అందులో 35,56.179 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన మీరా మాట్లాడేది?

## ఐక్యరాజ్యసమితిలో పాక్‌పై జైశంకర్ తీవ్ర వ్యాఖ్యలు

**ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. ఒసామా బిన్ లాడెన్ లాంటి భీకర ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించిన దేశానికి పొరుగు దేశ పార్లమెంట్‌పై దాడికి పాల్పడిన వారికి ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికపై సుద్దులు చెప్పే అర్హత లేదని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్చా కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని రక్షించడానికి అంతర్జాతీయ వేదికలను కొన్ని దేశాలు దుర్వినియోగం చేస్తున్నాయని పరోక్షంగా చైనా, పాకిస్థాన్‌లపై ఘాటు విమర్శలు చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అంతర్జాతీయ శాంతి భద్రతల నిర్వహణ సంస్కరణలపై చర్చ జరుగుతుండగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో జైశంకర్ దాయాదికి ధీటుగా బదులిచ్చారు. సమస్యలపై ఉత్తమ పరిష్కారం కోసం శోధిస్తు న్నప్పుడు ఇలాంటి ముప్పులను సాధారణంగా తీసుకోకూడదు అన్నారు.



# ఈశాన్యంలో కాంగ్రెస్‌కు కష్టమే!

**గువాహతి, డిసెంబరు1 5:** ఈశాన్యంలోని మూడు రాష్ట్రాలకు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈసారి క్షేత్రస్థాయినుంచి పటిష్టం కావాలిసన అవసరం ఎంతో ఉంది. ఒకప్పుడు ఈప్రాంతం మొత్తం తన గుప్పిటపట్టుకుని రాజ్యమేలిన కాంగ్రెస్‌కు ఇపుడు అత్యంతకష్టకాలం దాపురించింది. గతవైభవం మొత్తం కోల్పోయిన కాంగ్రెస్ ఈశాన్య ప్రాంతంలో బిజెపి హవా పెరిగినప్పటినుంచి క్రమేపీ అడుగంటిపోయింది. 2014నుంచి ఈశాన్యరాష్ట్రాల్లో కాంగ్రెస్ వైభవం తగ్గుతూనే వచ్చింది. నాగాలాండ్, మేఘాలయ, త్రిపురల అసెంబ్లీలకు 60 మంది చొప్పున ఎమ్మెల్యేలుంటారు. ఈ మూడింటికి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇపుడున్న పరిస్థితులను చూస్తే కాంగ్రెస్ పార్టీకి పోరాడే నాయకత్వమే కరువయినట్లుగా ఉంది. పార్టీలోని అనేకమంది సీనియర్లు ఇతర పార్టీలకు వలసలు పోవడంతో కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోయింది. నాగాలాండ్‌లో కనీసం ఒక్కరు కూడా ఎమ్మెల్యేలు లేరు. త్రిపురలో ఒక్కరు, మేఘాలయలో ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఇపుడు ఈఐదుగురు ఎమ్మెల్యేలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం సస్పెండ్‌చేసింది. కోన్రాడ్ సంగ్మా ప్రభుత్వానికి మద్దతు తెలపడంతో వారిపై వేటువేసింది. 2018 అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేఘాలయలో ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. అయితే ఎన్‌పిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. గత ఏడాది 17 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మంది తృణమూల్‌కాంగ్రెస్‌కు జంప్ అయ్యారు. మాజీ సిఎం ముకుల్ సంగ్మాకూడా వారితోపాటే వెళ్లారు. దీనితో శతాధిక వర్షపార్టీ అత్యంత మైనర్‌గా ఉన్న టిఎంసి పార్టీకి వలసపోయినట్లయింది. అంతేకాకుండా రాత్రికిరాత్రే టిఎంసి మేఘాలయలో ప్రధాన ప్రతిపక్షంగా మారింది. అంతకుముందు టిఎంసికి అక్కడ బేస్‌కూడా లేదు. షిల్లాంగ్ ఎంపి హెచ్ పాలా కాంగ్రెస్‌కు ఏకైక ఎంపిగా ఉన్నారు. సస్పెండ్ అయిన ఐదుగురు కూడా ఇపుడు రానున్న ఎన్నికల్లో ఇతర పార్టీలనుంచి పోటీచేస్తున్నారు. ఇపుడు మేఘాలయలో ఒక్కరు కూడా లేరన్నది నిర్వివాదాంశం. ఇక త్రిపురలో సుదీప్‌రాయ్ బర్మన్ ఒక్కరే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. బిజెపి టికెట్‌పై గెలిచారు. మంత్రివర్గంలోకూడా చేరారు. అయితే ఆయన అసెంబ్లీ, పార్టీకి కూడా రాజీనామాలుచేసారు. అప్పటి త్రిపుర సిఎం బిప్లబ్‌దేబ్‌కుమార్‌తో వచ్చిన విబేదాలే కారణం. ఆ తర్వాత ఉప ఎన్నికలోల గెలిచి మళ్లీ ఎమ్మెల్యే అయ్యారు. 2018 త్రిపుర ఎన్నికల్లో బిజెపి వెల్లువలా విజయం సాధించింది. కాంగ్రెస్ ఒక్కసీటు కూడా సాధించలేకపోయింది. బిజెపి అక్కడ వేళ్లూనుకుని ఉన్న వామపక్ష పార్టీలను కూడా ఓడించింది. నాగాలాండ్ ఎన్నికల్లో కూడా 2018లో కాంగ్రెస్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు. మాజీ సిఎం ఎస్‌సి జమీర్ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు గెలిచిన పార్టీ రాష్ట్రంలో ఇపుడు బిజెపి కూటమి ఆవిర్భావంతో మనుగడనే కోల్పోయింది. ఎన్‌డిపి, ఎన్‌పిఎఫ్ ఇతర ఎమ్మెల్యేలు మూడు పార్టీలనుంచి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయినా కూడా పార్టీనాయకులు ఎన్నికల్లో పార్టీ మళ్లీపునరుత్తేజం పొందుతుందన్న ధీమాతో ఉన్నారు. ఒక్క ఎమ్మెల్యే ఉంటే ఏమయింది. బాజ్‌పేయి ప్రధాన మంత్రి అయ్యేనాటికి కేవలం ఇద్దరు ఎంపిలు మాత్రమే ఉన్నారని త్రిపుర కాంగ్రెస్ చీఫ్ బిరాజిత్‌సిన్హా అన్నారు. త్రిపురలో ఇకపై చాలా పరిణామాలుంటాయన్నారు.

ప్రజలు తమకే అధికారం ఇస్తారని ఆయన నమ్మకంగాచెప్పారు. అయితే అంతకు వారం రోజులముందే మాజీ సిఎం పిజూష్ కాంతి బిస్వాస్ ఆధ్వర్యంలో త్రిపుర టిఎంసిలో చేరిపోయారు. ఇక నాగాలాండ్‌పరిస్థితిని చూస్తే అక్కడ ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ఒక్కటే. అందువల్లప్రజలు తమకే ఓట్లువేస్తారని కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ కె.థేరీ చెపుతున్నారు.

నాగాల రాజకీయ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వంలో విభజన సమస్యలు ఎదుర్కొంటున్నదని అన్నారు. తూర్పు నాగాలాండ్‌ను ఫ్రాంటియర్ నాగాలాండ్‌గా మార్చాలన్న డిమాండ్‌పై ప్రస్తుత ప్రభుత్వం పనిచేయడం ఆయనకు సుతరాము ఇష్టంలేదు. మొత్తంగా చూస్తే ఈ మూడు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పునాదులను పటిష్టంచేసుకుని క్షేత్రస్థాయినుంచి బలపడాల్సిన అవసరాన్ని నొక్కిచెపుతోంది.

# వాయవ్య పాకిస్థాన్‌లో బాంబుదాడి

## ఇద్దరు మృతి, 14 మందికి తీవ్రగాయాలు

**పెషావర్, డిసెంబరు 15:** రోడ్డుపక్కనే ఉన్న ఒక బాంబు పేలడంతో ఒక సైనికుడు, అటుగా వెళుతున్న మరొక పౌరుడు మరణించారు. కనీసం 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి వాయవ్యపాకిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. స్థానిక పోలీసు అధికారి ఖలీద్ వాజిర్ మాట్లాడుతూ సెక్యూరిటీ దళాల కాన్వాయ్ లక్ష్యంగా బాంబులు వేయాలన్న కుట్రజరిగిందని, మిరన్‌షా పట్టణం మీదుగా ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రావిన్స్ వైపు వెళుతుండగా ఈ బాంబుపేలినట్లు చెప్పారు. ఆప్రాంతం ఆఫ్ఘన్‌ఫ్రాంటియర్‌కు సమీపంలోనే ఉంటుంది. ఈ పేలుడు వల్ల సమీపంలోని షాపులు ధ్వంసం అయ్యాయి. గాయపడినవారిలో ఎక్కువ మంది భద్రతా సిబ్బందే ఉన్నారు. ఈపేలుడుకు బాధ్యత వహిస్తూ ఏ ఒక్కసంస్థ కూడా ముందుకు రాలేదు. అయితే ఈపర్వతశ్రేణులు, ఏకాకిగా ఉన్న ఈప్రాంతం ఒకప్పుడు పాకిస్థానీ తాలిబన్‌కు పట్టున్న ప్రాంంగా ఉంది. ఇపుడు అదే తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ లేదా టిటిపిగా చెపుతున్నారు.

ఈ పార్టీ ఇపుడు పొరుగు ననే ఉన్న ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ల మద్దతుతో కొనసాగుతోంది. స్థానికంగా ఉంటున్న తాలిబన్లు ఇటీవలికాలంలో సెక్యూరిటీ దళాలపై ఏకపక్షంగా కాల్పులు, దాడులుచేస్తున్నారు. నెలరోజులపాటు పాకిస్థాన్ ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందంచేసుకున్నా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు ఈ ఫ్రాంటియర్ ప్రాంతాలకు రక్షణ కల్పించడంలో విఫలం అవుతున్నారు. అంతేకాకుండా పాకిస్థానీ తాలిబన్ మిలిటెంట్లు, నాయకులకు ఈ సరిహద్దుల్లో స్థావరాలకు అనుమతులివ్వడం, చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఈపరిస్థితులు ఏర్పడుతున్నట్లు తేలింది.



# గోధ్రా అల్లర్ల కేసులో శిక్షా ఖైదీకి సుప్రీం బెయిల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** గోధ్రా అల్లర్లు, సబర్మతి ఎక్స్‌ప్రెస్ బోగీల దగ్ధంకేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఖైదీకి సుప్రీంకోర్టు గురువారం బెయిల్ మంజూరుచేసింది. గడచిన 17 ఏళ్లుగా ఆయన జైలుశిక్షను అనుభవిస్తున్నారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలు న్యాయవాదిచేసిన విజ్ఞప్తిని పరిగణనలోనికి తీసుకన్నారు. నిందితుల్లో ఒకరయిన ఫారూక్‌కు బెయిల్ మంజూరుచేయాలని ఇప్పటికీ ఆయన శిక్షాకాలం పూర్తి అయిందన వాదించారు. గుజరాత్‌ప్రభుత్వం తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా ఈ నేరం అత్యంత హేయకరమైనదని, 59 మంది వారిలో మహిళలు, చిన్నారులు కూడా సజీవంగా దహనం అయ్యారని నిందితులు, దోషుల అప్పీళ్లను సత్వరమే విచారణచేయాలని వాదించారు. ఇదేమీ చిన్నపాటి నేరం కాదని, రాళ్లు రువ్విన నేరరం కిందకు రాదని చెపుతూ ఈ నేరం అత్యంత హేయకరమైనదని, తీవ్రతతో ఉన్నదని అందువల్లనే అప్పీళ్లను విచారించాలని బెయిల్‌ను ఇవ్వకూడదని వాదించారు. నిందితుడు ఇతరులను రెచ్చగొట్టి రాళ్లురువ్వి ప్రయాణీకులను తీవ్రంగా గాయపరిచారని, సాదారణపరిస్థితుల్లో రాళ్లురువ్వడం చిన్ననేరమేనని అయితే ఈకేసులో పరిస్థితి వేరని అన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నిందితుడు బెయిల్‌కు అర్హుడేనని ఆయన దరఖాస్తును అనుమతించి బెయిల్ మంజూరుచేస్తున్నట్లు సుప్రీంబెంచ్ చెప్పింది. 2004నుంచి తాను జైలులోనే ఉన్నానని, 17 ఏళ్లపాటు జైలుశిక్షను పూర్తిచేసానని, తన వాదనలు వినిపించాడు. దీనితో బెంచ్ ఆయన వాదనలను అనుమతించి బెయిల్‌మంజూరుచేసింది. అయితే దిగువ విచారణకోర్టు నిబంధనలు షరతులు వర్తిస్తాయని వెల్లడించింది. ఈకేసుకుసంబంధించి ఇతరత్రా ఉన్న పిటిషన్ల వివరాలు తెలియజేయాలని వాటిని కూడా పరిశీలనచేస్తామన్నారు. ఫరూక్‌తోపాటు అనేకమందిపై రాళ్లురువ్వినట్లుగా కేసులునమోదుచేసారు. దగ్ధం అయిన సాబర్మతి ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులపై రాళ్లు రువ్వినట్లు కేసులునమోదయ్యాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్6 కోచ్ గోధ్రాలో 2002 ఫిబ్రవరి 27వ తేదీ దగ్ధం అయింది. ఈకేసులో 59 మంది చనిపోయారు. అంతకుముందు గుజరాత్‌ప్రభుత్వం కొందరు నిందితుల బెయిల్ అభ్యర్థనలను తీవ్రంగా వ్యతిరేకించింది. అంతకుముందు 2017 అక్టోబరులో అహ్మదాబాద్ హైకోర్టు నిందితులకు జీవితఖైదు, మరణశిక్షలను విధించింది. గోధ్రా రైలు దగ్ధంకేసులో మొత్తం 11 మందిని దోషులుగా తేల్చింది. అలాగే 20 మందికి జీవితఖైదు శిక్షను కూడా పక్కనపెట్టింది. ఒకరికి మంజూరయిన తాత్కాలికబెయిల్‌ను 2023 మార్చివరకూ అనుమతించింది.

# ఈశాన్యంలో రాఫెల్ జెట్ యుద్ధ విమానాల విన్యాసాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి చైనాతో సరిహద్దుల వ్యవహారంలో తాజాగా ఉద్రిక్తతలు చోటుచేసుకున్న తరుణంలో దేశంలోని ఈశాన్య ప్రాంతాన్నంతటినీ కవర్ చేస్తూ గురువారం భారత వైమానిక దళం పూర్తిస్థాయిలో బలోపేతంగా ఉన్న రాఫెల్ జెట్ యుద్ధవిమానాలతో ప్రధానమైన విన్యాసాలను ప్రారంభించింది. రెండురోజులపాటు జరిగే ఈ యుద్ధవిమానాల విన్యాసాల్లో భాగంగా ఈ ప్రాంతంలో రాఫెల్ యుద్ధవిమానాలతోపాటు ఇతర వైమానిక ఆయుధ సంపత్తిని మోహరించారని, ఈ విన్యాసాలు ఇక్కడి ప్రజలకు చిరపరిచితమేనని ఐఎఎఫ్ తెలిపింది. వైమానిక ఆయుధ సంపత్తిలో భాగంగా చివరి విడత 36 రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు వైమానిక దళంలో చేరి మరింత బలోపేతమైందిన ఐఎఎఫ్ సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసింది. హాసీమారాలో గత యేడాది జూలైలో ఈస్ట్రన్ ఏయిర్ కమాండ్‌కు చెందిన 101 స్క్వాడ్రన్‌లోకి రాఫెల్ యుద్ధవిమానాన్ని ఐఎఎఫ్ ప్రవేశపెట్టిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నది. దాదాపు 18 యుద్ధవిమానాలతో కూడిన తొలి రాఫెల్ స్క్వాడ్రన్ అంబాలాలోని వైమానిక స్థావరంలో ఉన్నది. యుద్ధ విమానాల్లో చివరి 36 ఐఎఎఫ్ రాఫెల్ యుద్ధవిమానాలు యుఎఇ వైమానిక దళం ట్యాంకర్ నుంచి వేగవంతమైన మార్గంలో భారత్‌కు చేరుకున్నాయని ఐఎఎఫ్ తెలిపింది. ఫ్రెంచ్‌లో తయారైన యుద్ధ విమానం హాసీమారాలోని రెండో రాఫెల్ స్క్వాడ్రన్‌లో చేరిందని, దాంతో యుద్ధవిమానాల సంఖ్య 18కి చేరిందని ఐఎఎఫ్ వర్గాలు తెలిపాయి. తూర్పు ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో సుఖోయి-30ఎంకెఐ వంటి యుద్ధవిమానాలతో పాటు రెండో స్క్వాడ్రన్‌కు చెందిన రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు కూడా ఈ మెగా వైమానిక విన్యాసాల్లో పాల్గొని మన వైమానిక సత్తా చాటాయి. అయితే వైమానిక విన్యాసాలను ప్రదర్శించే అంశం చాలా ముందుగానే నిర్ణయిందని, అంతేతప్ప తవాంగ్ సెక్టార్ ఇటీవల సంభవించిన పరిణామాలకు ఎటువంటి సంబంధం లేదని ఐఎఎఫ్ అధికారి ఒకరు చెప్పారు. తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట భారత్-చైనా దేశాల సైనిక బలగాలు ఘర్షణకు దిగాయని గత సోమవారం భారత సైన్యం పేర్కొన్నది. రెండు దేశాల బలగాలు ఎదురుపడడంతో రెండువైపులా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. తూర్పు లడఖ్‌లో గత 30 నెలలుగా సరిహద్దుల్లో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తాజా రెండువైపులా సైనిక బలగాలు ఘర్షణకు దిగాయి. అయితే.. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌ట్సే వద్ద సరిహద్దు స్థితులను చైనా సైన్యం ఏకపక్షంగా మార్చడానికి సిద్ధపడుతుండగా వారి ప్రయత్నాలను భారతీయ సైనిక దళాల ధైర్యంగా ఎదుర్కొన్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం పార్లమెంట్‌లో స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ పెనుగులాటలో భారత దళాలకు చెందిన సైనికులు మరణించడం కానీ, తీవ్రంగా గాయపడిన ఘటనలు కానీ జరగలేదని ఆయన




# యాసిడ్ దాడి

## ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీలో స్కూల్ విద్యార్థిని బుధవారం జరిగిన యాసిడ్ దాడి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్లి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థినిపై యాసిడ్ చల్లారు. అయితే ఈ ఘటనతో ప్రమాకరమైన యాసిడ్ అందరికీ ఎంత సులభంగా దొరుకుతుందో మరోసారి బహిర్గతమైంది. యాసిడ్ విక్రయాలపై సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ అది మార్కెట్లో లభిస్తోంది. ఇప్పుడు ఢిల్లీ విద్యార్థినిపై దాడి చేసిన నిందితులు యాసిడ్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో ఆర్డర్ పెట్టి ఇంటికి తెప్పించుకున్నారు. దీంతో ఇంత సులభంగా యాసిడ్ ఎలా దొరుకుతుందని ఇ-కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌కు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. అయితే ఈ సంస్థలు దీనిపై ఇంకా స్పందించాల్సి ఉంది. ఢిల్లీ విద్యార్థినిపై యాసిడ్ దాడి ఘటనకు సంబంధించి ముగ్గురు నింది తులను పోలీసులు 12 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు. బైక్‌పై వచ్చి దాడి చేసిన సచిన్ అరోరా, హర్షిత్ అగర్వాల్‌తో పాటు వీరికి సాయం చేసిన వీరేందర్ సింగ్‌ను అరెస్టు చేశారు.

# మద్యం తాగితే చస్తారు

## బీహార్ సిఎం ఘాటు వ్యాఖ్య



**పాట్నా, డిసెంబరు 15:** బీహార్‌లో కల్తీ మద్యం తాగి 40 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష బిజెపితో పాటు బాధిత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. వీటిపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి పరిహారం ఇచ్చే ప్రస్తే లేదని తేల్చి చెప్పారు. మద్యం తాగితే చస్తారని ఘాటుగా వ్యాఖ్యానించిన ఆయన, ప్రజలు ఈ విషయంపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2016 నుంచి మద్యనిషేధం అమల్లో ఉన్న విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తుచేశారు. కల్తీ మద్యం తాగా గతంలోనూ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని అడుగుతున్నారు. మద్యం తాగినవారు కచ్చితంగా చనిపోతారు. ఇందుకు మన కళ్లముందున్న ఘటనే సాక్ష్యం అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. మద్యపాన నిషేధం అమల్లో లేని సమయంలోనూ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేవలం బీహార్‌లోనే కాకుండా నిషేధం అమల్లో ఉన్న గుజరాత్‌తోపాటు పంజాబ్‌లోనూ ఈ తరహా ఘటనలు జరిగాయన్నారు. బీహార్‌లో మద్యనిషేధ అమలుకు అన్ని రకాలుగా కృషి చేస్తామన్నారు. కాగా బీహార్ అసెంబ్లీలో కల్తీమద్యంపై విపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. అసెంబ్లీనుంచి వాకౌట్‌చేసి నిరసనప్రదర్శననిర్వహించారు.నితీష్‌కుమార్ వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. ఎవరు మద్యం తాగినా చస్తారని బీహార్‌సిఎం వ్యాఖ్యానించారు. హూచ్ దుర్ఘటనలో ఇప్పటివరకూ 26 మంది చనిపోయినట్లు తమకు నివేదిక వచ్చిందని సారన్ జిల్లామేజిస్ట్రేట్ రాజేశ్‌మీనా తెలిపారు. అక్కడి కల్తీమద్యం నిల్వలను తొలగించాలని ఆదేశించామని, మర్హౌరా డిప్యూటి ఎస్‌పి పోలీస్ ఇంద్రజిత్ బైఠాపై చర్యలు తీసుకుంటునానమన్నారు.

# న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వ పాత్ర పరిమితమే

## పార్లమెంటులో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** న్యాయమూర్తుల నియామకాల్లో కొల్లిజియం వ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు, సుప్రీం కోర్టుమధ్య నలుగు తున్న వివాదంలో కేంద్ర మంత్రిమరోసారి మళ్లీ వ్యాఖ్యలుచేసారు. న్యాయమూర్తుల నియామకాల్లోప్రభుత్వ ప్రమేయం కేవలం పరిమితంగా మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం వ్యవస్థపై చేసిన విమర్శలనేపథ్యంలోపార్లమెంటులో సభ్యులు పేరుకుని పోతున్న పెండింగ్‌కేసులపై చర్యలేమిటన్న ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. దేశవ్యాప్తంగా ఐదు కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెపుతూ మూల కారణం న్యాయమూర్తుల నియామకాల తీరుతెన్నులేనని పేర్కొన్నారు. కేసులపెండింగ్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని అయితే న్యాయమూర్తుల ఖాళీల భర్తీలోప్రభుత్వానికి పరిమిత పాత్ర మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం పేర్లను ఎంపికచేస్తుందని, వాటికి ప్రభుత్వానికి నేరుగా న్యాయమూర్తులను నియమించే అధికారం హక్కులు లేవన్నారు. ప్రభుత్వం తరచూ భారత ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టుప్రధాన న్యాయమూర్తులకు లేఖలురాసి పేర్లు సిఫారసుచేయాలని కోరతామని, అలాగే మహిళలకు కూడా సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని చెపుతామన్నారు. అయితే ప్రస్తుత వ్యవస్థ పార్లమెంటు లేదా ప్రజల సెంటిమెంట్‌ను ప్రతిబింబించడంలేదని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థలో ప్రభుత్వజోక్యం చేసుకుంటున్నదని చెపుతున్నారని, అంతకుమించి తాను చెప్పబోనని అన్నారు.

# ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

## 65.57 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

## 66.65 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో ఈ వైరస్ పెరుగుదల ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 65.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.65 లక్షలమందిచనిపోయారు. మరో 37,776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.88 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.70 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.46కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.03 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.71 లక్షలమందిచనిపోయారు. మరో 9124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.53కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.27 కోట్లమందికి కరోనాసోకి 15.04 లక్షలమందిచనిపోయారు. మరో 9685 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.19 కోట్లకేఉపైగా నమోదుకాగా మరో 92.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.38 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,254 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,39,700 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.33 కోట్లమందికి కరోనాసోకి 22,704మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,48,461 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది.

# నేను బతికే ఉన్నా.. బాలీవుడ్ సీనియర్‌నటి వీణాకపూర్

**ముంబయి, డిసెంబరు 15:** బాలివుడ్ సీనియర్ నటి వీణాకపూర్‌ను ఆమె కుమారుడే హత్యచేసాడని గడచిన కొన్ని రోజులుగా వస్తున్న వార్తలు పుకార్లేనని తేలింది. వీణాకపూర్ తాను బతికే ఉన్నానని చెపుతూ విడియోను విడుదలచేసింది. అంతేకాకుండా ముంబయి పోలీస్ స్టేషన్‌లో ఎవరైతే ఈ పుకార్లను వ్యాపింపచేసారో చర్యలు తీసుకోవాలని ఆమె కుమారుడితో కలిసి వచ్చి ఫిర్యాదులుచేసింది. తనపై వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని, వాస్తవానికి వేరొక ప్రాంతంలో తనపేరు ఉన్న మహిలనే హత్యచేసారని, ఆ హత్య జుహులో జరిగిందని, అయితే తాను గోరేగావ్‌లో నివసిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె కుమారుడు అభిషేక్ ఛద్దా ఈ పుకార్లను ఖండించారు. తాను తన తల్లిని హత్య చేసానని అనేక మంది తనకు ఫోన్‌కాల్స్‌చేసి దూషించారని, ఇలాంటివి వ్యాపింపచేయవద్దన్నారు.

# రాష్ట్రంలో రాజ్యమేలుతున్న మాఫియా

## - సిడబ్ల్యూసి సభ్యుడు చింతా మోహన్



**నెల్లూరు టౌన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం మాఫియా రాజ్యవేలుతుందని, అందులో భాగంగానే రాష్ట్రంలో విద్యుత్ శాఖ అధికారుతో కుమ్మక్కైన రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేల విలువ చేసే మీటర్లను రూ.30వేలను కొనుగోలు చేయిస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ విద్యుత్ కుంభకోణంలో ఎవరెవరి పాత్ర ఏ మాత్రమో త్వరలోనే నిగ్గు తేలుస్తామన్నారు. అధిక రేట్లతో మీటర్లు కొనుగోలు చేయు విషయంలో ఇప్పటికే ఎనర్జి సెక్రటరీ, మంత్రి సుముఖంగా లేనట్లు తెలుస్తోందన్నారు. అయినప్పటికీ స్వార్థ రహితంగా ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులతో లాలూచీ పడి అధిక ఎమ్మార్పీ రేట్లతో మీటర్లను కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. నేటి సమాజంలో ఐఏఎస్ ఎస్.ఆర్.శంకరన్ లాంటి కలెక్టర్లు మచ్చుకైనా కనబడడంలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటేరియట్‌లో కలెక్టర్ల పనితీరు సరిగా లేదని ఆయన ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ సెక్రటేరియట్‌లో సాక్షాత్తు కలెక్టర్‌లే తమ విధులకు డుమ్మా కొట్టి తమ దిగువ స్థాయి సిబ్బంది విధులకు రావడంలేదని సమాచారం ఉందని ఆరోపించారు. కలెక్టర్లు దిగువ స్థాయి సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో సెక్రటేరియట్‌లో వివిధ శాఖల సమస్యలు అపరిష్కృతంగానే పేరుకుని ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ మరింతగా పడిపోతుందని దీనిని బట్టి చూస్తే రానున్న కాలంలో బీజేపీ భూస్థాపితం అయ్యే అవకాశం మెండుగా ఉందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజా స్పందనతోనే రాష్ట్రంలో వైకాపా, కేంద్రంలో బీజేపీ చిరునామా లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. పట్టుకోమంటే కప్పకు కోపం, వదిలేయమంటే పాముకు కోపం అన్న చందంగా ఓటర్లు అయోమయ పరిస్థితిలో ఉన్నారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో జగనన్న జన్మదిన వేడుకలకు శ్రీకారం



హాస్టల్ విద్యార్థులకు అవసరమైన వస్తువుల్ని అందిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

## విద్యార్థులకు వితరణలతో ప్రారంభం

### ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపజేస్తున్న యువ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన సంబరాలను 'వారోత్సవాలుగా నిర్వహిస్తున్నట్లు' శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం విద్యార్థులకు వితరణలతో శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. రాష్ట్రాభివృద్ధికి విన్నూత్న పథకాలతో, నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలతో పాటుప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగటానికి ప్రత్యక్షంగా సొమ్ములు అందిస్తున్న ప్రజాముఖ్యమంత్రి జగనన్న అన్నారు. అందుకే ఆ ప్రజానాయకుని 50వ జన్మదిన వేడుకలను 'వారోత్సవాలుగా నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంపై ముఖ్యమంత్రికి ఎనలేని గుర్తింపు ఉందన్నారు. పథకాలు కోరిన వెంటనే మంజూరు చేస్తున్నారని శాసనసభ్యుడు వివరించారు. పారిశ్రామికంగా నియోజకవర్గంను నడింపించుటలో తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారన్నారు. ఓ వైపు పారిశ్రమలు, మరో వైపు ఆధ్యాత్మిక మార్గంలో నడుపుతున్న నాయకుని జన్మదిన వేడుకలను 'ప్రజా సంబరాలను' నిర్వహించుటకు సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.

విద్యార్థులకు వితరణలు: జగనన్న జన్మదిన సంబరాలను చిన్నారులతో ప్రారంభించినట్లు శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి వివరించారు. గురువారం ఉదయం నుంచి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ బాలురవసతి గృహంలో విద్యార్థులకు చలినుంచి కాపాడుటకు దుప్పట్లు, వాటర్‌బాటిల్స్‌ను, స్టీల్ ప్లేట్లు, నోటు పుస్తకాలు అందించారు. కాగా ఎస్‌సి బాలికల హాస్టల్ నందు పాదరక్షలు, నోట్‌పుస్తకాలు, వాటర్‌బాటిల్స్ వాటర్ ప్యూరిఫైయర్ మిషన్‌ను అందజేసారు.

20ఏళ్ళుగా జగన్‌ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు: తాను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 20సంవత్సరాలుగా జగన్ ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుడు వివరించారు. 20 సంవత్సరాలుగా జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలతో జగనన్నను జనం గుండెల్లో పదిలపరుస్తామని వివరించారు. జగనన్న ఫోటో చూసి ఓట్లు వేసిన జనానికి తాము ఎన్ని జన్మలెత్తిన రుణం తీర్చుకోలేమని వివరించారు. ఆయన స్ఫూర్తితోనే తన బిడ్డలు పవిత్రమ్మ, ఆకర్షరెడ్డిలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. తన కుటుంబం ప్రజా సేవకు అంకితమౌతున్నామన్నారు. ఈ నేపథ్యంలో 17వ తేది జాబ్‌మేళ, 18వ తేది ఉచిత మెగా మెడికల్ శిబిరాన్ని చెన్నైకు చెందిన గ్లోబల్ అసుపత్రి ద్వారా 20 రోగాలకు వైద్యపరీక్షలు, అలాగే అవసరమైతే ఆసుపత్రి సేవలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అభిమానుల భాగస్వామ్యంతో నియోజకవర్గంలోని వాడ వాడల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని శాసనసభ్యుడు వివరించారు. గురువారం నాటి కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ సిరాజ్‌బాషా, నంద తదితరులు పాల్గొన్నారు.

# ఎపి దృష్టి అంతా హిందూపురం సీటు పైనే

## వైఎస్సార్సీ సమీక్షలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## ఒకే వేదికపై చేరిన గ్రూపునాయకులు

**హిందూపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు అంటే ప్రధానంగా అందరి దృష్టి హిందూపురం అసెంబ్లీ సీటుపైనే వుంటుందని రాబోయే ఎన్నికల్లో ఈ సీటుతో పాటు అనంతపురం జిల్లాలోని ఉరవకొండను కూడా వైసిపి గెలుచుకోవాలని ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం సమీక్షా సమావేశం గురువారం మధ్యాహ్నం స్థానిక జెవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ అధ్యక్షతన పార్టీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి మంత్రి హాజరయ్యారు. చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం వైసిపి గెలుచుకుందని గుర్తు చేశారు. కుప్పంను గెలిచినందున హిందూపురం గెలవడానికి సమస్య ఏమిటని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా సమన్వయంతో పనిచేసి ఈ స్థానాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ పార్టీలో గ్రూపునాయకులంతా ఒకే వేదికపైకి రావడం సంతోషంగా వుందని రాబోయే రోజుల్లో ఇదే తరహా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ నాపై నమ్మకం వుంచి అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలు అప్పగించారని వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలు వైసిపి గెలుచుకోవాలన్నారు.



చిల్లరచేష్టలు చేస్తే సస్పెండ్ చేస్తానని మంత్రి వార్నింగ్ :

ఎంపి గోరంట్ల మాధవ్ తన ప్రసంగంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే స్థానానికి ప్రస్తుతం ఎంఎల్‌సి ఇక్బాల్ పోటీ చేస్తారనడం వివాదానికి దారితీసింది. దీంతో వేదికపైనే వున్న లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు కోపోద్రిక్తులై ఎంపిని బూతులు తిట్టారు. మంత్రి ప్రసంగం ప్రారంభించడానికి ముందు ఈ సంఘటన జరిగింది. కొంతసేపు గందరగోళం నెలకొంది. దీనిపై మంత్రి స్వయంగా వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. సమస్యలు వుంటే తన వద్దకు స్వయంగా వచ్చి చెప్పాలే కానీ ఇలాంటి మీటింగ్‌ల్లో చిల్లర ఆటలు ఆడితే సస్పెండ్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఐదు నిమిషాల్లో వివాదం ముగిసింది. ఎంఎల్‌సి ఇక్బాల్, ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోమారు జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగం ఆసక్తికరంగా సాగింది. హిందూపురం టిడిపి కంచుకోట కానేకాదని వైసిపిలో వున్న గ్రూపు తగాదాలే మన పార్టీ అభ్యర్థిని ఓడించి అవతలిపార్టీ అభ్యర్థిని గెలిపిస్తున్నాయన్నారు. అందరిని సమన్వయం చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రూపు తగాదాలకు అధిష్టానం కూడా కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రేన్ సాయంతో గజమాలలతో సత్కారం :

మడకశిర నుండి హిందూపురంకు వచ్చిన మంత్రికి పూలకుంట క్రాస్ వద్ద పార్టీ నాయకులు వాల్మీకి లోకేష్, వాల్మీకి శ్రీనివాసులు, ముద్దరంగప్పలు క్రేన్ సాయంతో భారీ గజమాలతో మంత్రిని సత్కరించారు. తదుపరి ఫంక్షన్‌హాల్ వద్దకు మంత్రి చేరుకోగానే మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రహమత్ క్రేన్ సాయంతో భారీ గజమాలను మంత్రికి వేస్తూ సన్మానించారు. ఇదిలా వుండగా మూడున్నర ఏళ్ల తరువాత అసెంబ్లీ స్థాయి సమావేశం ఇంత పెద్దఎత్తున ఏర్పాటు చేయడం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రావడంతో గ్రూపు నాయకులంతా ఒకే వేదికపైచేరుకుని మీటింగ్‌ను సక్సెస్ చేశారని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పరిశీలకులు రెడ్డిఈశ్వర్, చౌళూరు మధుమతిరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రథం నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దైవ సంకల్పం

## బిసి సంక్షేమశాఖామాత్యులు వేణుగోపాలకృష్ణ



గంగలకుర్రు శ్రీ సర్వ మంగళ పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి వారి ఆలయంలో రథనిర్మాణానికి ప్రత్యేక పూజలు చేస్తున్న విజయేంద్ర సరస్వతిస్వామి

**అంబాజీపేట,డిశంబర్ 15,ప్రభాతవార్త:** ప్రముఖ పుణక్షేత్రాల రథంల నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దైవ సంకల్పంగా భావిస్తున్నానని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, బీసీ సంక్షేమశాఖామాత్యులు చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రులో వేంచేసియున్న శ్రీ సర్వ మంగళ పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి వారి ఆలయంలో కంచి కామకోటి 70వ పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా రథ నిర్మాణానికి లాంచనంగా గురువారం ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం స్థానిక విలేకరులతో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పంచారామ క్షేత్రాలు, అష్టాదశ పీఠాలు, త్రిలింగక్షేత్రాలో అత్యంత ప్రాముక్యత కలిగిన క్షేత్రంగా విరిజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణరథం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన రథనిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. గత నెలలో కార్తికపౌర్ణమి రోజున భీమేశ్వరస్వామి ఆలయ సందర్శనకు వచ్చిన విజయేంద్ర సరస్వతి స్వామివారి దృష్టికి రథనిర్మాణ విషయం తీసుకువెళ్ళామని మంత్రి తెలిపారు. నాణ్యమైన బస్తరు టేకు కలపతో రథనిర్మాణం చేపడతామని, దేవాదాయ. ధర్మాదాయశాఖ నిధులతో సంబంధం లేకుండా తన సొంత నిధులతో పాటు, బంధువులు, స్నేహితుల, ఉదారవాదుల సహకారంతో రూ.1.20 కోట్ల అంచనాతో రథనిర్మాణం చేపడుతున్నామన్నారు. వచ్చే ఏడాది జరగనున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవంనకు నూతన రథంను సిద్దం చేస్తామన్నారు. గతంలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో రథం పాడవడంతో ప్రభుత్వ సహకారం, ఎండోమెంట్ అధికారుల ప్రోత్సాహంతో నూతన హంగులతో సర్వాంగ సుందరంగా నిర్మాణం చేపట్టామని తెలిపారు. రథంల నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. భగవంతుని ఉపచారాలలో రథం ఒక భాగమని, ఒడిస్సాలోని పూరి జగన్నాధుడు, అరుణాచలప్రదేశ్‌లలో రథోత్సవాలు చాలా విశేషంగా జరుపుతారన్నారు. అష్టాదశ పీఠాల్లో ప్రముఖంగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ క్షేత్రానికి మంత్రి వేణుగోపాలకృష్ణ రథంను నిర్మించి ఇవ్వడం ముదాహమన్నారు. ఈ కార్యక్రమంలో జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం, భీమేశ్వరస్వామి ఆలయ ఈఓ తారకేశ్వరరావు, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలు పరిశోధనలను ప్రోత్సహించాలి

## టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సి.నాగరాణి

**మంగళగిరి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు నూతన సృజనలకు ప్రాణం పోస్తూ కొత్తకొత్త పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నాగరాణి సూచించారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్ అండ్ ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ముఖ్యఅతిధిగా హాజరైన నాగరాణి సదస్సును ప్రారంభించి విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్. ప్రొఫెసర్లతో ప్రఖ్యాత యూనివర్సిటీల నుంచి విచ్చేసిన పరిశోధనా రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగ పరిశోధనలు దేశప్రగతికి దోహదం చేస్తాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సరికొత్త విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కావడం సంతోషించదగ్గ విషయమని కమీషనర్ పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన పరిశోధనా రంగ నిపుణులు సలహాలను స్వీకరించేందుకు ఈ తరహా సదస్సులు విద్యార్థులకు దోహదపడతాయని వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా అన్నారు. నిష్ణాతులైన ప్రొఫెసర్లతో అత్యుత్తమ బోధనలతో సాగుతున్న ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రగతికి మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని విసి వివరించారు. ఎంతో ఉపయుక్తమైన ఎలక్ట్రానిక్ అండ్ ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల గురించి సదస్సు నిర్వహిస్తున్న ఈసీఈ ప్రొఫెసర్లు అభినందనీయులని వర్సిటీ ప్రెసిడెంట్ సలహాదారు ఆచార్య వజ్జా సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూడురోజుల సదస్సుల ప్రాధాన్యత గురించి ఈసీఈ హెచ్‌వోడి వడ్డి రమేష్ వివరించారు. అనంతరం విసి మనోజ్‌కుమార్ ముఖ్యఅతిథి నాగరాణికి జ్ఞాపికను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, డీన్ డాక్టర్ బివి బాబు, ప్రద్యుథ్ కుమార్, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ స్వాగత పాల్గొన్నారు.





## బట్టలు ఉతికేందుకు చెరువు దగ్గరకు వెళ్లి

# తల్లి, ఇద్దరు పిల్లలు మృతి

**ఓజిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** బట్టలు ఉతికేందుకు, చెరువు దగ్గరకు వెళ్లిన తల్లితో పాటు వెళ్లిన ఇద్దరు పిల్లలు చెరువులో పడి చనిపోయిన సంఘటన తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని కొత్తపేటలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు దొరవారి సత్రం మండలం నేలపట్టు గ్రామానికి చెందిన కోట్లపాటి రమేష్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఇతనికి భార్య కొడుకు, కూతురు ఉన్నారు. రోజులాగా గురువారం కూలీ పనికి వేశాడు. భార్య సునీత (32), కూతురు వైష్ణవి(9), కోడుకు వరుణ్ తేజ్ (16 నెలలు) ముగ్గురు కులసి పున్నేపల్లి చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్లారు. ముందుగా కోర్టుకు వరుణ్ తేజ్ చెరువులోకి దిగి కనిపించకపోవడంతో తల్లి అమాంతం వెతికేందుకు చెరువులో దిగింది. ఇద్దరు కనిపించకపోవడంతో కూతురు చెరువులో దిగడంతో ముగ్గరు మృత్యు వాత పడ్డారు. కూలీ పనులకు వెళ్లిన తండ్రి రమేష్ మధ్యాహ్నం ఇంటికి వచ్చి మా భార్య ఎక్కడికి వెళ్లిందని పక్కన ఇంటి వాళ్లను అడగగా వారు చెరువు వద్దకు బట్టలు ఉతుకునేందుకు వెళ్లిందని చెప్పడంతో వేతుకుంటూ చెరువు వద్దకు వెళ్లే సరికి ఉతకడానికి తీసుకుపోయిన బట్టలు మాత్రం తూము మీద పెట్టి ఉంది. వీరు మాత్రం కనిపించకపోవడంతో తిరిగి గ్రామంలోకి వచ్చి బంధువులను వెంట బెట్టుకుని వెళ్లగా దగ్గర్లో వున్న కుపముళ్ల చాటున కూతురు, కొడుకు మృతదేహాలను గుర్తించారు. మరి కొంత సమయానికి భార్య శవం తేలడంతో మృతదేహాలను బంధువులు సాయంతో బయటకు తీసి గ్రామానికి తీసుకొచ్చారు.

# 2024 ఎన్నికల్లో నూరు శాతం అసెంబ్లీ స్థానాలు సాధిస్తాం : సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు15 ,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ నూరుశాతం అసెంబ్లీ స్థానాలను సాధిస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్ ధీమా వ్యక్తం చేసారు. మీరు, నేను మనమంతా కలసి పనిచేస్తే ఈ విజయాన్ని సునాయాసంగా సాధిస్తామన్నారు. మనం మరో ఏడాదిన్నర కాలంలో ఎన్నికలకు వెళ్తున్నామని కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ రోజు నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని ఏపీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ గురువారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీకి అద్భుతవిజయాన్ని అందించిన మైలవరం నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ గతంలో ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన నేత ఎంత దుర్మార్గంగా, అభివృద్ధి రాహిత్యంతో వ్యవహరించాడో ప్రజలు గుర్తించారన్నారు. నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్యకర్తలను కలుసుకుని వారి ఉద్దేశాలను తెలుసుకునేందుకు తాను స్వయంగా వారితో ఇంట్రాక్ట్ అవుతున్నానన్నారు. గడప, గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో గడప, గడప కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి ఆర్ధికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు. వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు. అర్హత ఉన్నా లబ్ది చేకూరని వారికి సంక్షేమాన్ని అందించడంతో పాటుగా, ప్రజల అవసరతలు తెలుసుకోవడం ముఖ్యమన్నారు. అందుకే ప్రజల ఇంటి ముంగిటికి వెళ్తున్నామన్నారు. వారికి మేలు జరిగిందా. లేదా విచారిస్తున్నామన్నారు. వారి ఆశీస్సులు తీసుకుంటున్నామన్నారు. ప్రతి సచివాలయానికి ప్రాధాన్యతా పనుల కోసం కేటాయిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలోని గ్రామాల్లో వారంలో రెండు రోజుల పాటు కచ్చితంగా ఎంఎల్ఏ గడప, గడపకు కార్యక్రమం చేపడుతున్నారు. కనీసం 8గంటలు పాటు సమయం గడుపుతున్నారన్నారు. సీఎంగా నేను ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండలేక పోవచ్చునన్నారు. అది సాధ్యం కాదు కుడా అన్నారు. కాకపోతే ప్రతి ఎమ్మెల్యే కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో రెండు రోజుల పాటు ఎంఎల్ఏలు రోజుకు 8గంటలు గడిపి వారి సాదక బాధలు తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు. ఆలూరు నియోజకవర్గానికి సంక్షేమ పథకాల ద్వారా మూడు ఏళ్ళ కాలంలో రూ.1000కోట్లుకు పైగా లబ్దిదారుల ఖాతాలో వేసామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల తీరు బాగుందన్నారు. శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ కృషిని అభినందించారు. ప్రజలు మనలను నమ్మారు, వారి కోసం మనం విశ్వసనీయత్తో అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సీఎం జగన్ అన్నారు. వారికి మనం చేసిన పని వివరించి, ఓటు అడుగుదామన్నారు. ఎవ్వరికైనా సంక్షేమ పథకాలు వర్తించకపోతే, గుర్తించి అందజేద్దామన్నారు.

# హావళిగిలో కిరాణా వ్యాపారి ఇంట్లో భారీ చోరి!

## 49 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

## ఇంటిని సందర్శించిన గుంతకల్లు డిఎస్పీ నరసింగప్ప

**ఉరవకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో కిరాణి వ్యాపారి అప్పయ్యశెట్టి ఇంట్లో భారీ చోరి జరిగింది. తాళాలు బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువా తాళాలు తెరిచి అందులోని దాదాపు 24 లక్షల రూపాయలు విలువచేసే 49 తులాల బంగారు ఆభరణాలు, 2 లక్షల నగదును అపహరించుకొని వెళ్లినట్లు సమాచారం. దైవ దర్శనం నిమిత్తం ఇంటి యజమానితోపాటు కుటుంబ సభ్యులందరూ ఈనెల 10 తేదీన తిరుపతికి వెళ్లి గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి రాగా చోరి జరిగినట్లు నిర్ధారించి పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఇంటి పైకప్పు నుండి లోపలికి వచ్చి అక్కడ ఉన్న తాళాలు తీసుకొని బీరువాను తెరిచి అందులోవున్న తాళాలతో పాతకాలపు లాకర్‌కు తెరిచి ఆభరణాలు, నగదును చాకచక్యంగా ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఎపుడూ లాకర్ నగలను భద్రపర్చే కుటుంబం శుభకార్యం నిమిత్తం నగలను ఇంట్లో పెట్టుకున్నట్లు తెలిసింది. గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, ఉరవకొండ రూరల్ సీఐ బి.శేఖర్, పాల్తూరు ఎస్ఐ శ్రీనివాసులు



సిబ్బందితోపాటు హావళిగికు చేరుకొని చోరి జరిగిన ఇంటిని సందర్శించి ఇంటి యజమాని అప్పయ్యశెట్టితో ఆరా తీశారు. డాగ్ స్క్వాడ్ ఇంట్లో ఆధారాలు సేకరించింది. కాగా నగలు, నగదు అపహరణపై ఇంటి యజమాని పిర్యాదు తర్వాతే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# 12వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

## - మంత్రి అంబటి రాంబాబు పర్యటన

సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పట్టణంలోని 12 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను



అందించారు. గృహిణులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చినప్పుడు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. కాలువల నిర్మాణాలు, పూడికతీతలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సి.సి.రోడ్ల నిర్మాణం వంటి సమస్యలకు సచివాలయానికి ప్రభుత్వం మంజూరు చేసే రూ.20 లక్షల నిధులతో పూర్తి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వాలంటీర్లను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల స్పందన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లోక కళ్యాణి మాధవ్, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, కమిషనర్ షమ్మీ, చిట్టా విజయభాస్కరరెడ్డి, ఇతర కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ సేవలు వెలకట్టలేనివి : బిజెపి నాయకులు



సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : వల్లభాయ్‌పటేల్ సేవలు వెలకట్టలేనివని బిజెపి పార్టీ నాయకులు అన్నారు. గురువారం పార్టీ నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, కట్టా శంకరరావు, వెంకట మల్లికార్జునరావు, రమేష్, కుంచనపల్లి శ్రీనివాసరావులు వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వల్లభాయ్‌పటేల్ సేవలను తెలియజేశారు. భారతదేశానికి వల్లభాయ్‌పటేల్ అందించిన సేవలు సహసోపేతమైనవని తెలిపారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన టిడిపి నాయకులు

సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు గాంధేయవాది అని రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం



నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, బత్తుల చంద్రశేఖర్, షేక్.మస్తాన్‌వలి, ఆతుకూరి నాగేశ్వరరావు, పోతుగంటి నరసింహారావు, షేక్.సైదా, బుడే, ఆంజనేయులు, రామమల్లేశ్వరరావు, నాగరాజు, మక్కెన వెంకటరామయ్య, ఎస్.నరసింహారావు, కోటేశ్వరరావులు పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆయన ప్రాణాలు అర్పించారని తెలిపారు. బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణమన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింసా మార్గంలో నడిచారని తెలిపారు.

## కౌలు రైతుభరోసా యాత్రను విజయవంతం చేయండి : 'జనసేన' నేత 'బోనబోయిన'



సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలోని ధూళిపాళ్ళ గ్రామంలో ఈ నెల 18వతేదీ ఆదివారం జరిగే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మృతిచెందిన 300 మంది కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అందజేస్తారన్నారు. సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానానికి సిఐ శోభన్‌బాబు విరాళం

సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మాలధారణ అయ్యప్పలకు సద్ది నిమిత్తం పట్టణ సి.ఐ. శోభన్‌బాబు రూ.12,116లను గురువారం అయ్యప్పస్వామి భక్త సమాజానికి అందజేశారు. ఈ సందర్భంగా భక్త సమాజం స్వామివారి తీర్థ ప్రసాదాలను సి.ఐ.శోభన్‌బాబుకు అందించారు. స్వామివారి ఆశీస్సులు ఉండాలని భగవంతుణ్ణి వేడుకున్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

సత్తెనపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గాంధీచౌక్ నందు గల గాంధీ విగ్రహాల వద్ద



అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తుచేశారు. తరాలు వచ్చినా మరువలేని మహా మనిషి వీరి గురించి ఉపన్యసించి అమర్ రహే పొట్టి శ్రీరాములు అని జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆతుకూరి వెంకట హరేరామ చెంచయ్య, వెలుగూరి శరత్‌బాబు, సింగిరి మధుసూదనరావు, దివ్వెల శ్రీనివాసరావు, మెమోంటో సుబ్బారావు, కొత్త రామకృష్ణ; మద్ది అమర్, పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారాయణ, కొత్త లక్ష్మయ్య, జెమిలి రాధాకృష్ణమూర్తి, మద్ది వెంకటేశ్వర్లు, ధూపగుంట్ల జానకి రామారావు, రెడి శ్రీనివాసరావు, కొత్తూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం: ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గురజాల, డిసెంబరు 15 ప్రభాతవార్తః సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కరిస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో గృహప్రవేశం



తెనాలి, డిసెంబర్ 15, ప్రభాత వార్త : మండల పరిధిలోని పెదరావూరు కాలనీలో జగనన్న కాలనీలో లబ్దిదారుడు యానోక్, పార్వతి ఇంటిని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గురువారం గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఉన్న స్థలాన్ని తమ అవసరాలకు అనుగుణంగా ఉపయోటపెట్టి ఇల్లు నిర్మించుకున్న పార్వతి అభినందనీ యురాలని, భార్యభర్తలు, పిల్లలతో జీవించేందుకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయటం సంతోషంగా ఉందన్నారు. గృహ నిర్మా ణాలను మరింత వేగంగా చేయించి, జగనన్న కాలనీలలో అన్నీ మౌళిక వసతులు కాల్పిస్తామన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు, పాల్గొన్నారు.

## 17న ఛలో విజయవాడ సదస్సుకు తరలి రండి:

### ఎ.ఎ.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీధర్ పిలుపు

తెనాలి, డిసెంబర్ 15, ప్రభాత వార్త: ఈనెల 17న విజయవాడలో ఎ.ఎ.ఎఫ్. ఆధ్వార్యంలో జరిగే యస్.సి., యస్.టి. ఆపరేషన్ సదస్సుకు తరలిరావాలని, అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, న్యానవాది దాసరి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కోర్టు




ప్రాంగణంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీధర్ మాట్లాడుతూ ఎ.పి.లో యస్.సి., యస్.టి.లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్, రూల్ ఆఫ్ లా ఖచ్చితంగా అమలు జరపాలని, షెడ్యూలు కులాలు, తెగలకు రాష్ట్రంలో ఐడెంటి నిర్ణయాధికారం రావాలని కోరుతూ విజయవాడలో తాము జరప తలపెట్టిన సదస్సులో వీరికి జరుగుతున్న అన్యాయాలను కుండబద్దలు కొట్టనున్నామన్నారు. తెనాలి నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది కంచర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలు 7వేల మంది యస్.సి., యస్.టి. న్యాయవాదులు ఉండగా, రాష్ట్ర జనాభాలో 25శాతం యస్.సి., యస్.టి. ప్రజలే ఉన్నారని, ఇదే సామాజకవర్గాలకు, ఐ.ఎ.యస్., ఐ.పి.యస్.,ఎ.ఐ.ఎఫ్.యస్., ఐ.ఆర్.యస్ వంటి గ్రూపు ఎ అధికారులు, జ్యుడీషియల్‌లో న్యాయమూర్తులు అయినవారు, వైద్యరంగంలో నిపుణులైన వారు కేంద్ర, రాష్ట్ర పరిపాలనలో ఉన్న ఉద్యోగులు, ఇలా అన్నీ రంగాలలో నిపుణులైన, నిజాయితీ కలిగిన సమర్థులు ఉన్నారన్నారు. ఈ సామాజిక వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై మార్పు కోసం ఏకం కావాల్సి అవసరం ఉందన్నారు. విజయవాడ సదస్సును విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది కె. విజయభాస్కర్, మధిర సురేష్, గమ్మడి రవిరాజు, యం.యల్. జగదీశ్వరాంబ, రాజ్యలక్ష్మీ,శామల, సుశీల, అనిత, పుణ్యావతి, పిల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసీతారామ పరివార సమేతంగా తెప్పోత్సవం



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : స్థానిక ఆర్ అగ్రహారం శ్రీ శృంగేరీ శారదా పీఠ పాలిత శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం శ్రీ రామ నామ క్షేత్రం ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 90వ బ్రహోత ్సవాల్లో భాగంగా గురువారం ఉదయం భక్త సమాజాలు అఖండ హరినామ సంకీర్తన,ప్రధానార్చకులు కోసూరి మురళీ కృష్ణమాచార్యులు బృందం,ఆలయ అర్చకుల నిర్వహణలో శాంతిహోమం మహా పూర్ణాహుతి వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వసంతోత్సవంలో భక్తులు,కార్యకర్తలు,అర్చకులు పాల్గొని, ఒడ్లు దంచటం,ఉట్టి కొట్టుట, అవబృదోత్సవం,గోపాల్ ఖేల్ చక్రస్నానం అత్యంత ఉత్సాహంగా జరిగింది.వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం 4గంటలకు క్షేత్రపుష్కరిణిలోశ్రీ సీతారామ పరివారసమేతంగా వేడుకగా శ్రీ రామనామ జయజయ ధ్వనులతో తెప్పొత్సవం జరిగింది.భక్తిరంజనీలో కె.వి.సాయిబాబు శర్మ మరియు ఆర్‌పిఎల్ నరసింహారావు భక్తిగీతాలను అలపించారు.రాత్రి ద్వాదశారాధన రామనామ స్మరణతో జరిగింది.సాంస్కృతిక కార్యక్రమాల్లో డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గుంటూరు నాట్యాచార్య బి.సురేష్ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా లీలాసుందరి మాటా ్లడుతూ శుక్రవారం రాత్రి అద్దాల మహాల్‌లో శ్రీ సీతారాముల పవళింపు సేవతో 90వ బ్రహ్మోత్సవాలు సుసంపన్న మవుతాయన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు,పలువురు దాతలు, సభ్యులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## డాక్టర్ నరేన్‌కు జాతీయస్థాయి ద్వితీయ ర్యాంక్



గుంటూరు మెడికల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఎన్ఈఈటి సూపర్ స్పెషాలిటీ న్యూరాలజీ ప్రవేశ పరీక్షలో గుంటూరు నగరానికి చెందిన డాక్టర్ పోలవరపు నరేన్ జాతీయ స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించారు.ఇటీవల జరిగిన నీట్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షల్లో డాక్టర్ నరేన్ ఆద్భుత విజయం సాధించారు.ఎంసీసీ సూపర్ స్పెషాలిటీ కౌన్సిలింగ్ ద్వారా తమిళనాడులోని ప్రతిష్టాత్మకమైన మద్రాస్ మెడికల్ కాలేజీలో డిఎం న్యూరాలజీ సీటుకూడా పొందారు.డాక్టర్ నరేన్ సహదర్మచారిణి డాక్టర్ సిరిచందనకు తమిళనాడులోని ప్రతిష్టాత్మక ఎస్ఆర్ఎంసి మెడికల్ కాలేజీలో నెఫ్రాలజీ విభాగంలో డిఎం సీటు సాధించడం విశేషం.గుంటూరు మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ పూర్తిచేసిన నరేన్ వైద్యవిద్యలో ప్రతిభ కనబరుస్తూ అనేక బంగారు పతకాలను సాధించి అత్యధిక మెడల్స్ గెలుచుకున్న ఉత్తమ వైద్యవిద్యార్థిగా రికార్డు సృష్టించారు డాక్టర్ నరేన్ ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పి.వి.రాఘవశర్మ,సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పమిడిముక్కల విజయ కుమారుడు అలాగే ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ ఎన్.వి.సుందరాచారి ఃశిష్యుడు కూడాను నీట్ పరీక్షల్లో విజయం సాధించిన సందర్భంగా డాక్టర్ నరేన్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు,గురువులను ఆదర్శంగా తీసుకొని పరీక్షల్లో విజయాలు సాధించారన్నారు.

## మండల కేంద్రంలో డిఏఓ ఆకస్మిక తనిఖీ

వట్టిచెరుకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ముందుగా నాట్లు వేసిన రైతులు తాము పండించిన పంటను కోతకోసి కల్లాల్లో ఆరబెడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంట కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంట శాంపిల్స్ అందజేస్తున్నారు.వట్టిచెరుకూరు మండల కేంద్రంలో గురువారం డిఏఓ నున్నా వెంకటేశ్వర్లు పంట కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసి,రైతులు ఆరబెడుతున్న వరి పంట కల్లాలను సందర్శించారు.ఓరైతు అడిగిన ప్రశ్నలకు ఏడిఏ నున్నా వెంకటేశ్వర్లు సమాదానాలిస్తూ,ప్రస్తుత వాతావరణ పరిస్థితుల రీత్యా పంటలో తేమ 17శాతం నుండి 22శాతం వరకు ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు.సాధారణ రకం 75కేజీల లెక ్కలో రూ.1540లు చెల్లిస్తున్నట్లు



తెలిపారు.అధికారులు పంటను కొనుగోలు చేసినప్పుడు గన్నీ బ్యాగులు కానీ,వాహనాల్లోకి పంట లోడింగ్ చేయడానికి గానీ, రైతులు ఎవరికి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు.అధికారులు ఎప్పటికప్పుడు ముందుగానే ప్రభుత్వానికి ఆన్‌లైన్ పద్ధతిలో నివేదికలు ఇస్తున్నారని చెప్పారు.రైతు వద్దనుంచి పంటను లోడింగ్ చేసుకున్న 10రోజుల్లోపే రైతు అకౌంట్లో నగదు జమ అవుతుందని ఎంఏఓ లక్ష్మీ తెలిపారు.మండల సేవాదళ్ అధ్యక్షులు నాదెండ్ల రామచంద్రయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని వైఎస్ జగన్మోహనరెడ్డి రైతు పక్షపాతి అని చెప్పారు.విఏఏ నాగార్జున,రైతులు,ఆశావహులు పాల్గొన్నారు.

## సూర్య మండలంలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు



బెల్లంకొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ విధానంలో సూర్య మండలంలో పలు రకాల ఆహార ఉత్పత్తులు తినటం వలన ఆరోగ్యంగా ఉంటుందని పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సూర్య మండలం మోడల్‌ను మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో కె.జ్యోతి అనే రైతు 28 రకాల దుంప, తీగ, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పూలు వంటి పలు రకాల ఆహార ఉత్పత్తులను సాగు చేస్తున్నారు. సూర్య మండలం మోడల్ ద్వారా ఇంటి అవసరాలకు సరిపడ కూరగాయలు, పండ్లు సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులను తినటం వలన ఆరోగ్యంగా ఉంటుందని, వేసిన రెండు నెలల వ్యవధిలో ఇప్పటికి కూరగాయలు, ఆకుకూరలు అమ్మకం ద్వారా రూ.2650లు నగదు వచ్చిందని తెలిపారు.

## పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయం



పెదకూరపాడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : దేశంలో భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసి ఆంధ్ర రాష్ట్ర సాధనకు కారకుడు అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయమని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మండల కేంద్రం పెదకూరపాడులో తెదేపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక టిడిపి నేతలు బెల్లంకొండ రాంగోపాలరావు, షేక్.ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, మాగులూరి కృష్ణారావు, జాగర్లపూడి రఘు, పొట్టి శ్రీనివాసరావు, మాదిరాజు సీతాప్రసాద్, ఏటుకూరి వెంకటరత్నం, అజిముల్లాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాషా సంయుక్త రాష్ట్రాల కోసం 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీనివాసరావు, ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, రఘు, కృష్ణారావు, కొమ్మాలపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు పసి పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి



రాజుపాలెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లందరూ పసి పిల్లల పట్ల ప్రేమ చూపాలని వారిని శ్రద్ధగా చూసుకుంటూ వారికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పౌష్టికాహారాన్ని అందజేయాలని ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లపై చాలా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. విద్యుత్‌శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సూపర్వైజర్లపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంఈఓ మల్లికార్జునశర్మ, ఏఓ వెంకటనరసయ్య, అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంగుంట్లలో మాజీఎమ్మెల్యే 'కొమ్మాలపాటి' 'మాటామంతి'



పెదకూరపాడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో తెదేపా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్, పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, పార్లమెంట్ మహిళ కార్యదర్శి ఆరుమళ్ళ సుజాత, మాజీ సర్పంచ్ సారె కుక్క నాగరాణి, ఎస్.రమణ, ఎస్.కృష్ణకుమారి, ఎస్.సంతోషం, పి.సువార్త, జి.మేరీ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



పెదకూరపాడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : పెదకూరపాడులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ కనుల పండుగగా కొనసాగింది. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులతో వివిధ రకాలైన సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. అదే విధంగా సెయింట్‌ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు వివిధ రకాలైన ఆకృతులతో సైన్స్‌కు సంబంధించిన అంశాలు, గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలు వచ్చిన ఆహుతులకు విశధికరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు పాల్గొని విద్యార్థులలో సృజనాత్మకత శక్తి వెలికి తీయటమే లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ప్రధానోపాధ్యాయిని సిస్టర్ వేళాంగిణి జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఉన్న అద్భుత ప్రతిభను వెలికి తీయటానికి మా పాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డివైడర్‌ను ఢీకొని డ్రైవర్ మృతి



ప్రత్తిపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ప్రకాశం జిల్లా దొర్నాల మండలం చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన పగిడి నారాయణ(35) టాటా మ్యాజిక్ వాహనం రిపేరు రావడంతో వాహానానికి అవసరమైన స్పేర్ పార్ట్స్ కొనడానికి చిలకలూరిపేట నుండి గుంటూరు వెళుతుండగా ఏపి 13టివి 0469 నంబర్ గల వాహనం బుధవారం 3గంటల సమయంలో ఎన్‌హెచ్-16హైవే మీద పార్వతిపురం గ్రామం పరిధిలోని అమ్మవారి గుడి సమీపంలో వాహనం అదుపుతప్పి తనకు తాను రోడ్డు డివైడర్‌ను ఢీకొనగా వాహనం పల్టీలు కొట్టి గాయపడి వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించినట్లు మృతుని భార్య పగిడి కోటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్సై ప్రతాప్‌కుమార్ తెలిపారు.

## నీట మునిగిన వరి పొలాలను సందర్శించిన ఎఓ

కాకుమాను, డిసెంబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని గరికపాడు తెలగాయపాలెం, బండ్లవారి పాలెం,రావివారిపాలెం గ్రామాలను మండల వ్యవసాయ అధికారిణి కె.కిరణ్మయి వర్షానికి నీట మునిగిన వరి పొలాలను సందర్శించారు.పైరును వర్షానికి ముందుకోసిన వరి ఓదెలను పరిశీలించి రైతులతో మాట్లాడటం జరిగింది.నీటిలో నానిన పైరులను పరిశీలించి పై అదికారులకు తెలియపరుస్తామని తెలిపారు. ఏఈఓ గాయత్రి,తెలగాయపాలెం సెక్రటరీ రూపనాథ్,అవనిగడ్డ వీరరాఘవులు,మొహమాటం శంకరరావు,పెద్ది రమేష్‌బాబు,బాపట్ల బ్రహ్మయ్య,మురళీకృష్ణవిశ్వనాథ్ నాగసాయి పాల్గొన్నారు. అదేవిధంగ బోడిపాలెంలో విత్తనగొర్రులు,తైవాన్ స్ప్రేయర్లు,ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు,వరి కోత యంత్రాలు,పరికరాలు రైతులకు ఇవ్వడం జరిగింది.వీటి విలువ రూ.3,72,000లు విలువైన వాటిని గ్రూపు సభ్యులకు మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, బ్యాంకు మేనేజర్ నాగేంద్రబాబు,కలసి గ్రూప్ సభ్యులకు అందించడం జరిగింది.కార్యక్రమంలో ఏఈవో గాయత్రి వ్యవసాయ అధికారి కె.శామ్యూల్ సిహెచ్ సభ్యులు డి.శ్రీనివాసరావు ఆర్ రాజేంద్ర టి.రాంబాబు,కె.దేవదానం,పి.శ్రీనివాసరావు,రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌బికేలో ధాన్యం కొనుగోలు

కాకుమాను, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కాకుమాను మండలంలోని వల్లూరు, చిన్నలింగాయపాలెం అర్‌బికే కేంద్రాల పరిధిలో జిల్లా వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ అధికారి కిరణ్మయి మాటా ్లడుతూ ధాన్యంలో 17 శాతం కనా ్న ఎక్కువగా తేమ ఉంటే 5శాతం తగ్గించి తీసుకునే అవకాశం ఉందని తెలియజేశారు,ఆగ్రామాల్లో ఈరోజు 129 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయబడం జరిగింది.పంట నష్టం నమోదు చేసుకునే కార్యక్రమం ఈరోజు నుంచి మొదలుపెట్టి శనివారం వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది కాబట్టి ఏఓ కిరణ్మయికి పంట దెబ్బతిన్న రైతులందరూ వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే.మురళీ,టి.రాజీవి,శివప్రసాదు,రైతులు పాల్గొన్నారు.



# ఏషాప్‌కు వెళ్లినా డబ్బులు తీసుకోలేదు!




## భారత్‌పై విజయం తర్వాత పాక్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్

**కరాచి:** పాకిస్థాన్ జట్టులోని కీలక ఆటగాళ్లలో వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ ఒకడు. మూడు ఫార్మాట్లలోను పాక్‌తరపున ఆడుతున్నరిజ్వాన్ టి20ల్లో నంబర్‌టూ బ్యాటర్‌గా ఉన్నాడు. 2021నుంచి మంచి ఫామ్‌లో ఉన్న రిజ్వాన్ బాబర్ ఆజమ్‌తో కలిసి పాక్‌కు మెరుగైన ఆరంభాలిస్తు న్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్‌పై పది వికెట్ల తేడాతో గెలవడం తన జీవితాన్ని మార్చేసిందనిమహ్మద్ రిజ్వాన్ ఇటీవలే ఒక ఇంట ర్వ్యూలో వెల్లడించాడు. స్కైస్పోర్ట్స్ క్రికెట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజ్వాన్ మాట్లాడుతూ భారత్‌పై మేం గెలుపొందాం. ఆ సమయంలో నాదృష్టిలో అది మ్యాచ్‌మాత్రమే. మే తేలిగ్గా విజయం సాధించాం. కానీ పాకిస్థాన్ తిరి గొచ్చాక ఆగెలుపు విలువేంటో నాకు తెలిసింది. నేను ఏ షాప్‌కు వెళ్లినా దుకాణదారులు నానుంచి డబ్బులు తీసుకునేవారుకాదు. నువ్వు వెళ్లులే నీదగ్గర డబ్బులు తీసుకోం అనే వాళ్లని రిజ్వాన్ అన్నాడు. నీకు ఏంకావాలన్నా ఫ్రీగా తీసుకో అనేవారని భారత్‌తో మ్యాచ్ తర్వాత అంతటిప్రేమను నేను పాకిస్థాన్‌నుంచి పొందినట్లు రిజ్వాన్ అన్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్ చేతిలో ఓడిన టీమిండియా ఈ ఏడాది గెలిచి లెక్కసరిచేసింది. విరాట్‌కోహ్లీ వీరోచిత బ్యాటింగ్‌తో చివరి బంతికి భారత్ విజయం సాధించింది. ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడు టెస్టు సిరీస్‌లో పాక్‌టెస్ట్‌జట్టులో రిజ్వాన్ ఉన్నాడు. రావల్పిండి, ముల్తాన్ టెస్టుల్లో గెలిచిన ఇంగ్లీస్ జట్టు కరాచీ టెస్టు మిగిలి ఉండగానే పాక్‌ను 2:1తేడాతో గెలిచింది.



## మొరాకోను ఓడించి ఫైనల్స్‌కు ఫ్రాన్స్

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ ఫైనల్‌కు చేరుకుంది. మొరాకోతో జరిగిన సెమీస్‌లో 2:0తో విజయం సాధించి ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన ఫ్రాన్స్ ఏదశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. మ్యాచ్ ప్రారంభం అయిన ఐదో నిమిషంలోనే ఫ్రాన్స్ ఆటగాడు థియో హెర్నాండెజ్ అద్భుత గోల్‌తో కాతా తెరిచాడు. ఆ తర్వాత తొలి అర్ధభాగంలో మరోగోల్ నమోదుకాలేదు. ఫ్రాన్స్ ఆటగాళ్లు మొరాకో గోల్ పోస్టులపై పలుసార్లు దాడులుచేసినా గోల్స్ సాధించలేకపోయాడు. 79వ నిమిషం వద్ద రాండల్‌కోలో మువాని గోల్‌సాధించడంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2:0కి పెరిగింది. మరోవైపు మ్యాచ్‌లోభాగంగా బంతి మొరాకో నియంత్రణలోనే ఉన్నప్పటికీ ఆజట్టు ఆటగాళ్లు గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. మూడుసార్లు టార్గెట్‌వైపు దూసుకువెళ్లినప్పటికీ గోల్ కొట్టడంలో మాత్రం సఫలం కాలేకపోయారు. గ్రూప్‌స్థాయి నాకౌట్ మ్యాచ్‌ల్లో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్ వంటి బలమైన జట్లను కంగుతినిపించిన మొకారో ఆఫ్రికానుంచి సెమీస్‌చేరిన తొలిజట్టుగా రికార్డులకెక్కింది. కాదా ఆదివారం ఫైనల్స్‌లో అర్జంటీనాతో ఫ్రాన్స్ తలపడుతుంది.

## మళ్లీ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్

**ముంబయి:** బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబుల్‌సెంచరీ బాది చెలరేగిన ఇషాన్‌కిషన్ ఇపుడు రంజీలోను కూడా సెంచరీచేసాడు. ఇషాన్ ద్విశతకం సాధించి వారం కూడా కాలేదు. మళ్లీ రంజీట్రోఫీలో సెంచరీ బాదేశాడు. జార్కండ్ కేరళ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇషాన్ 132 పరుగులుచేసాడు. 195 బంతుల్లో 9 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో సెంచరీచేసాడు. ఈ క్రమంలోనే రంజీట్రో



ఫీలో తన ఆరోశతకం నమోదుచేసాడు. ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన ఇషాన్ మంచి స్కోరును తెచ్చాడు అప్పటికి జార్కండ్ 114/4స్కోఉతో కష్టాల్లో ఉంది. సౌరభ్ తివారి 97 పరుగులతో జట్టుకట్టి స్కోరు బోర్డును ముందుకు కదిలించాడు. వీరిద్దరూ కేరళ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని ఐదో వికెట్‌కు 200 పైచిలుకు భాగస్వామ్యం తెచ్చారు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో జార్కండ్ 340 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగు రోజుల ఈ మ్యాచ్‌లో మూడోరోజు ఆటముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో కేరళ ఒక వికెట్‌నష్టానికి 60 పరుగులుచేసింది.






## అమెరికా క్రికెట్ టీమ్‌లో ఐదుగురు భారతీయ యువతులు!

### కెప్టెన్‌గా గీతిక కొడాలి

**న్యూయార్క్:** అమెరికా క్రికెట్‌లో తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు. వచ్చేనెలలో దక్షిణాఫ్రికాలో అండర్19 టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఈ క్రమంలో 15 మందితో కూడిన అండర్19 జట్టును అమెరికాక్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టులో తెలుగు మూలాలున్న అమ్మాయిలు ఐదుగురు ఉన్నారు. అంతేకాకుండా కెప్టెన్‌గా కూడా తెలుగు యువతే ఎంపికయింది. గీతికా కొడాలి అనే అమ్మాయి జట్టుకు నాయకత్వం వహిస్తోంది. ఇక జట్టుకు ఎంపికైన ఇతర అమ్మాయిల్లో లాస్య ముళ్లపూడి, భూమిక భద్రిరాజు, కస్తూరి వేదాంతం, సాయతన్మయి ఇయ్యుని ఉన్నారు. అమెరికా మహిళాక్రికెట్‌లో తెలుగు అమ్మాయిలు సత్తా చాటడంపై హర్షం వ్యక్తం అవుతోంది. 2023 జనవరి 14నుంచి 29వ రకకూ టి20 ప్రపంచకప్ జరుగుతోంది. నిజానికి 2021 లోనే ఈ టోర్నీ జరగాలి. కరోనా కారణంగా జాప్యం జరిగింది. ఈ టోర్నీలో మొత్తం16దేవాలు ఆడుతున్నాయి టీమిండియా టీమ్‌కు షెఫాలీవర్మ కెప్టెన్‌గా వస్తోంది. టీమిండియా మహిళాక్రికెట్‌లో షెఫాలీ ఉన్నప్పటికీ ఆమెకు 19 ఏళ్లు నిండకపోవడంతో అండర్19జట్టుకు నాయకత్వం వహించే ఛాన్స్ దక్కింది. ఇక ఐసిసి తొలి అండర్19 వుమన్ టి20 ప్రపంచకప్ వచ్చే ఏడాదిజనవరి14నుంచి 29వరకూ జరుగుతుంది. జనవరి 27న జరిగే సెమీఫైనల్స్‌కు జేబీమార్క్స్ ఓవల్‌స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. ఆ తర్వాత జనవరి 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కూడా ఇదే స్టేడియంలో జరుగుతుంది.

## తొలిటెస్ట్‌లో కవ్వించి ఔట్‌చేసిన సిరాజ్



**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తోజరుగుతున్న తొలి టెస్టులో భారత బౌలర్లు సత్తా చాటుతున్నారు. తొలి బంతికే వికెట్‌తీసిన మహ్మద్‌సిరాజ్ భారత్‌శిబిరంలో హర్షం రేకెత్తించాడు. కాసేపటికే యాసిర్ ఆలీని ఉమేస్‌యాదవ్ ఔట్‌చేయడంతో బంగ్లాదేశ్ ఐదుపరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన లిట్టన్‌దాస్ ఉమేశ్ బౌలింగ్‌లో హ్యాట్రిక్‌ఫోర్లు బాదాడు. టీబ్రేక్ సమయానికి బంగ్లా రెండు వికెట్ల నష్టానికి 37 పరుగులుచేసింది.

లిట్టన్‌దాస్, జాకీర్ హసన్‌క్రీజ్‌లో నిలదొక్కుకున్నట్లుగా కనిపించారు. కానీ టీబ్రేక్‌ముగిసాక నాలుగో ఓవర్‌లో లిట్టన్‌దాస్‌ను సిరాజ్ బౌల్డ్‌చేసాడు. కానీ అంతకుముందు లిట్టన్‌ను సిరాజ్ ఏదో అన్నాడు. సిరాజ్ విసిరిన బంతిని లిట్టన్ ఆడలేకపోవడంతో బౌలర్ ఆతడితో ఏదో అన్నాడు. దీనికి సంబంధించి లిట్టన్‌దాస్ నువ్వుచెప్పేది నాకు వినిపించడంలేదంటూ సైగచేసాడు.

తర్వాత బంతికే లిట్టన్‌ను బౌల్డ్‌చేసిన సిరాజ్ పెవియలిన్‌కు చేర్చాడు. వెంటనే సిరాజ్‌తోపాటు ఫస్ట్‌స్లిప్‌లో ఉన్నా విరాట్‌కోహ్లీ సంబరాలుచేసుకున్నారు. లిట్టన్‌దాస్ ఔట్ కావడంతో స్టేడియంలోని ప్రేక్షకులు సైలెంట్ అయిపోవడంతో ఏం వినిపించడంలేదంటూ కోహ్లీ సైగచేసాడు. సిరాజ్‌కూడా మాజీ కెప్టెన్‌ను అనుకరించాడు. లిట్టన్‌దాస్‌ను ఔట్‌చేసిన కాసేపటికే జాకీర్ హసన్‌ను సైతం సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. డ్రింక్స్‌బ్రేక్‌తర్వాత రెండో బంతికే బంగ్లా కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌ను కుల్దీప్ యాదవ్ ఔట్‌చేసాడు. స్లిప్‌లో ఉన్న విరాట్‌కు క్యాచ్ ఇచ్చిన షకీబ్ పెవిలియన్‌చేరాడు. దీంతో బంగ్లాదేశ్ 75 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది.

## మరోసారి టెస్లా షేర్లు విక్రయించిన మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 15:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి భారీ ఎత్తున టెస్లా షేర్లను విక్రయించారు. అమెరికా స్టాక్ మార్కెట్ నియంత్రణా సంస్థ యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ వివరాల ప్రకారం మస్క్ 22 మిలియన్ల షేర్లను విక్రయించారు. ఇప్పటికీ 13.4 శాతం వాటాతో మస్క్ అతిపెద్ద వాటాదారుగా ఉన్నట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ రిఫినిటివ్ వెల్లడించింది. టెస్లా విద్యుత్తు కార్లతో పాటు బ్యాటరీలు, సౌర ఫలకలు తయారీ వ్యాపారంలో ఉంది. ట్విట్టర్‌ను కొనుగోలు చేయబోతున్నానని ఏప్రిల్‌లో మస్క్ ప్రకటించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఈ కంపెనీ స్టాక్ విలువ సగానికి పైగా పడిపోయింది. దీంతో మస్క్ సంపద

వీటి విలువ 3.58 బిలియన్ డాలర్లు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఆయన వీటిని అమ్మకానికి ఉంచారు. తాజా విక్రయానికి కారణం ఏంటనేది మాత్రం మస్క్ వెల్లడించలేదు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఆయన 44 బిలియన్ డాలర్లకు ట్విటర్‌ను సొంతం చేసుకున్న విషయం విదితమే. అప్పటి నుంచి 23 బిలియన్ డాలర్లు విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించారు. ఈ యేడాది మొత్తం చూస్తే 40 బిలియన్ డాలర్లు విలువైన షేర్లను అమ్మారు. అయినప్పటికీ ఆ సంస్థలో

కూడా అదే సాయిలో కలిగిపోతూ వచ్చింది. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ సూచీలో ప్రస్తుతం ఆయన 174 బిలియన్ డాలర్లతో ద్వితీయ స్థానంలో కొనసాగుతున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఇటీవలే మస్క్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరారు. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన విధానం చాలా గందరగోళంగా సాగిన విషయం విదితమే. దానికి కావాల్సిన నిధుల్లో కొంత భాగాన్ని ఆయన సొంతంగా సమకూర్చుకోవడం కూడా టెస్లా షేర్ల విక్రయానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. పైగా ట్విట్టర్‌ను కొనుగోలుచేసినప్పటి నుంచి ఆయన తన సమయంలో ఎక్కువ భాగాన్ని దాని కోసమే వెచ్చిస్తున్నారన్న ఆందోళన వాటా దారుల్లో నెలకొంది.




## 6 రాష్ట్రాల్లో పెట్రోల్ ధరలెక్కువ: కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న ఆరు రాష్ట్రాల్లో పెట్రో ఉత్పత్తులపై వ్యాట్ తగ్గించలేదని కేంద్రం తెలిపింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఝార్ఖండ్‌లో వ్యాట్ తగ్గించలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ గురువారం లోక్‌సభలో వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు హర్దీప్ సింగ్ గుర్తుచేశారు. దీనికి కొనసాగింపుగా కొన్ని రాష్ట్రాలు ప్రజలపై భారం తగ్గించడం కోసం వ్యాట్ కూడా తగ్గించాయని తెలిపారు. లోక్‌సభలో మంత్రి ఈ ప్రకటన చేస్తుండగా ప్రతిపక్ష పార్టీల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చౌకగా పెట్రోల్ లభిస్తున్న దేశాల జాబితాలో భారత్ ఒకటని మంత్రి తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడం వల్ల దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ తమ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను తగ్గించేందుకు ఒప్పించాలని ప్రతిపక్ష పార్టీల లోక్‌సభ సభ్యులను హర్దీప్ సింగ్ కోరారు. భారత చమురు అవసరాల్లో 85శాతానికిపైగా దిగుమతి చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లోని ధరలకు అనుగుణంగానే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఉంటాయని పేర్కొన్నారు.



అలాగే వినియోగదారులకు విక్రయించే ధరలో చమురు కొనుగోలు ఖర్చు, మారకపు రేటు, రవాణా వ్యయం, రిఫైనరీ మార్జిన్, డీలర్ కమిషన్, కేంద్ర ప్రభుత్వ పన్నులు, రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ వంటివన్నీ భాగమై ఉంటాయన్నారు. 2020 నవంబరు నుంచి 2022 నవంబరు మధ్య భారత్ కొనుగోలు చేసిన చమురు ధర సగటున 102 శాతం పెరిగినట్లు హర్దీప్ సింగ్ తెలిపారు. అదే సమయంలో దేశీయంగా పెట్రోల్ రిటైల్ ధర 18.95 శాతం, డీజిల్ ధర 26.5 శాతం మాత్రమే పెరిగిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ యేడాది ఏప్రిల్ 6 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరల్ని సవరించలేదని హర్దీప్ సింగ్ లోక్‌సభకు తెలిపారు. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావం సామాన్యులపై ఉండొద్దనే కేంద్ర ప్రభుత్వం రెండు సార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని అన్నారు.

## వాణిజ్యం

### ఆఫర్ ఫర్ సేల్‌కు ఐఆర్‌సిటిసి

**ముంబై, డిసెంబరు 15:** ఐఆర్‌సిటిసి షేర్లలో గురువారం ఒత్తిడి కనిపించింది. ఈ సంస్థ షేర్లు 4.95 శాతం క్షీణించి రూ.698.55 వద్ద కొనసాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం గురువారంఐఆర్‌సిటిసిలో 5శాతం వాటాలను విక్రయించనుంది. కేంద్ర ప్రభుత్వం ఒఎఫ్ఎస్ విభాగంలో ఐఆర్‌సిటిసి షేర్లను దాని మూల ధర రూ.680కి విక్రయించబోతోంది. దీంతో ఈ స్టాక్ అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. ఒఎఫ్ఎస్ పథకం కింద 2కోట్ల ఐఆర్‌సిటిసి షేర్లను, అంటే 2.5 శాతం వాటాను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మరో 2.5శాతం షేర్లు అంటే మొత్తం 4 కోట్ల




షేర్లను ఓవర్ సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ కింద 2 విడతలుగా విక్రయించనున్నారు. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరియం కార్పొరేషన్‌కి చెందిన దాదాపు 4 కోట్ల షేర్లను ఒక్కో షేరుకు రూ.680 చొప్పున విక్రయించడం వల్ల కేంద్రానికి దాదాపు రూ.2,700 కోట్లు వస్తాయి. కేంద్ర ప్రభుత్వంచే ఈవాటా విక్రయం కోసం ఒఎఫ్ఎస్ గురువారాల్లో సంస్థాగత పెట్టుబడిదారులకు శుక్రవారం రిటైల్ పెట్టుబడిదారులకు తెరవబడుతుంది. ఈ విధంగా చిన్న పెట్టుబడిదారులు ఐఆర్‌సిటిసి షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకునే వారు శుక్రవారం ఒఎఫ్ఎస్ కొనుగోలు చేయవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు ఐపిఒలో పెట్టుబడి పెట్టినట్లే స్టాక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఒఎఫ్ఎస్ ద్వారా అమ్మకానికి అందించే అన్ని షేర్లను కొనుగోలు చేయవచ్చు. ఐఆర్‌సిటిసికి చెందిన 5శాతం షేర్లు అంటే 4 కోట్ల షేర్ల విక్రయం ద్వారా వచ్చే ఆదాయం కేంద్ర ప్రభు త్వంలోని డిజిన్వెస్ట్‌మెంట్ విభాగానికి వెళ్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వఆస్తుల ఉపసంహరణ ద్వారా దాదాపు రూ.65వేల కోట్లు సమీకరించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ.28,383 కోట్లు సమీకరించింది.

## దిగివస్తున్న వంట నూనె ధరలు!

**ముంబై, డిసెంబరు 15:** ఈ మధ్యకాలంలో ఆయిల్ ధరలు కాస్త తగ్గాయి. సోయాబీన్, వేరుశెనగ, ముడి పామాయిల్, శుద్ధి చేసిన నూనె, నూనె గింజల ధరలు ఢిల్లీ మార్కెట్లో పెరిగాయి. దేశీయ నూనెల కంటే దిగుమతి చేసుకున్న నూనెల ధర తక్కువగా ఉంటుంది. క్రషింగ్, ఇతర ఖర్చుల కారణంగా దేశీయంగా చమురు ధర ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ మార్కెట్లయిన మలేషియా ఎక్ఛేంజ్ ఒకటిన్నర శాతం పెరిగింది. చికాగో ఎక్ఛేంజ్ ప్రస్తుతం 0.75శాతం తగ్గింది. అయితే నవంబరు నెలలో దేశీయ నూనెలు, నూనెగింజలు మార్కెట్లోకి వచ్చాయి. ప్రభుత్వం కూడా ఎక్కువగా ఎడిబుల్ ఆయిల్‌ను దిగుమతిచేస్తోందని దీంతో ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. దిగుమతి చేసుకున్న సన్‌ఫ్లవర్, సోయాబీన్ రిఫైన్డ్ ఆయిల్ హోల్‌సేల్ ధర లీటరుకు దాదాపు రూ.110కి లభిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇతర ఖర్చుల తర్వాత, ఈ రెండు నూనెల రిటైల్ విక్రయ ధర లీటరు రూ.130-135 మించదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ధరలు తగ్గే అవకాశం ఉంది. దేశంలో అవసరాలను తీర్చేందుకు 60శాతం వరకు ముడి నూనెను దిగుమతి చేసుకుంటున్నాం.



## పదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు టర్నోవర్!

**ముంబై, డిసెంబర్ 15:** దేశీయ వజ్రాల పరిశ్రమ 2030 నాటికి 17 బిలియర్ డాలర్లకు చేరవచ్చని అంచనాలు ఉన్నాయని డైమండ్ మైనింగ్ దిగ్గజం డీబీర్స్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ తౌరాంజ్ మోహతా తెలిపారు. ప్రస్తుతం ఇది 7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉందని వివరించారు. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ ఇప్పుడిప్పుడే గణనీయంగా వృద్ధి చెందుతోందని ఆమె తెలిపారు. మెచ్యూరిటీని బట్టి చూస్తే జపాన్ పూర్తిస్థాయిని దాటేసింది. అమెరికా ప్రస్తుతం దగ్గర్లో ఉంది. చైనా వృద్ధి దశలోనూ, భారత్ వర్ధమాన స్థాయిలోనూ ఉంది అని మెహతా వివరించారు. మధ్యప్రాచ్యం, యూరప్ మొదలైన ప్రాంతాల మార్కెట్ వాటా సుమారు చెరో 7శాతం స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. సూరత్‌లోని డీబీర్స్ అధునాతన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైమండ్స్ సందర్శన సందర్భంగా ఆమె ఈ విషయాలు తెలిపారు. భారత ఎకానమీ వేగంగా వృద్ధి చెందుతోంది. మధ్యతరగతి జనాభా పెరగనుంది. డైమండ్స్ కొనుగోలుచేసే సంపన్న వర్గాల సంఖ్య మరింత ఎక్కువగా 25 శాతం మేర పెరగవచ్చని అంచనా. అలాగేవయస్సు రీత్యా చూస్తే కూడా వజ్రాలవైపు మొగ్గు చూపే యువత సంఖ్య కూడా పెరుగుతోంది. ఇవన్నీ కూడా రాబోయే దశాబ్దకాలంలో దేశీయంగా పరిశ్రమ వృద్ధికి తోడ్పడనున్నాయి అని మెహతా వివరించారు. ఫరెవర్ మార్క్ అనే తమ బ్రాండ్ విషయానికొస్తే అమ్మకాల పరంగా భారత్‌అతిపెద్ద మార్కెట్‌గా ఉంటోందని ఆమె అన్నారు.




## హ్యుండాయ్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశీయంగా కార్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కీలక కంపెనీలైన మారుతి సుజుకీ, టాటా మోటార్స్ అన్ని మోడళ్లపై పెంపె నిర్ణయం తీసుకున్నాయి. తాజాగా దేశీయంగా దిగ్గజ హుండాయ్ మోటార్ ఇండియా తన అన్ని మోడళ్లపై ధరలను పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కార్ల ధరలు పెంచుతున్నామని, ఈ నిర్ణయం వచ్చే నెల నుంచి అమలవుతుందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. వాహనాల తయారీలో కీలకమైన పరికరాలు ఖరీదుకావడంతో ఉత్పత్తి వ్యయం భారంగా మారిందని కంపెనీ తెలిపింది. అయితే ధరల పెంపు ఎంత మొత్తం అనేదానిపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. వినియోగదారులపై ధరల ప్రభావాన్ని తగ్గించేందుకు అంతరగతంగా కవాల్సిన ప్రయత్నాలు కొనసాగిస్తామని హ్యుండాయ్ పేర్కొంది. కాగా ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఇప్పటికే దిగ్గజ వాహన తయారీ కంపెనీలు జనవరి నుంచి ధరలు పెంచనున్నట్లు ప్రకటించాయి. అందులో మారుతి సుజుకి, టాటా మోటార్స్‌తో పాటు ఆడి, కియా, ఎంజీ మోటార్, రెనాల్ట్ కంపెనీలున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా క్షీణించాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ మార్కెట్లను దిగజార్చాయి. అయితే ఉదయం సెన్సెక్స్ 62,530.07 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 878.88 పాయింట్లు క్షీణించి 61,799.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,614.40 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 245.40 పాయింట్లు నష్టపోయి 18,414.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి మాత్రమే లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, టిసిఎస్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు క్షీణించాయి. వరుసగా నాలుగు సమావేశాల్లో 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లు పెంచిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా మరో అరశాతం మేర పెంచింది. ద్రవ్యోల్బణం 7.1శాతానికి పరిమితం కావడంతో కీలక రేట్లపెంపులో వేగాన్ని తగ్గించింది. అయితే 2023 ఆఖరుకు మరో 0.75శాతం వడ్డీ పెంపు ఉండొచ్చన్న ఫెడ్ సంకేతాలు మార్కెట్లను కలవరపర్చాయి. దీంతో అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లన్నీ క్షీణించాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14